16-11Pg1FB.qxd:16-11Pg1FB.qxd 01/01/01 9:46 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 288 పేజీలు: 12 వెల: 6.50

80 గంటలు పని చేస్తేనే 'డోజ్'లో జాబ్

వచ్చే ఐదేళ్లలో భారత్ ఆర్థిక వృద్ధి 7.7 శాతం

9లో

## మద్రాసు ఐఐటితో ప్రభుత్వం ఒప్పందం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఐటీ మద్రాసుతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ సమక్షంలో 8 విభాగాల ఒప్పందాలు చేసుకున్నారు. అమరావతిలో అంతర్జాతీయ డీప్ టెక్ పరిశోధన, డిజైన్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ పార్క్ ఏర్పాటులో సాంకేతిక సలహా కోసం ఏపీ సీఆర్డీఏ ఒప్పందం చేసుకుంది. సముద్ర పరిశోధన, కమ్యూనికేషన్, కోస్టల్ ఎనర్జీ హార్వెస్టింగ్ టెక్నాలజీల కోసం ఐఐటీ మద్రాసు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుమ ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదిరింది. స్వయం ప్లస్, ఐఐటీఎం ప్రవర్తక్ డిజిటల్ స్కిల్ అకాడమీ వంటి ప్లాట్ ఫారంల ద్వారా స్కిల్ స్కిల్లింగ్ కార్యక్రమాల్లో నాణ్యత పెంచేలా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ఒప్పందం చేసుకుంది. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక శిక్షణ ఇచ్చేలా ఇరు పార్టీల నడుమ ఒప్పందంకుదిరింది. విమానాశ్రయాలను లాజిస్టిక్స్/మెయింటెనెన్స్ హబ్‌లుగా మార్చే లక్ష్యంతో ఇన్వెస్టిమెంట్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది.అంత

>>2



శుక్రవారం బీహార్‌లోని జామొయ్‌లో బిర్సా ముండా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

## గిరిజన యోధుడు బిర్సా ముండా
### తపాలా బిళ్లను ఆవిష్కరించిన ప్రధాని

**పాట్నా, నవంబరు 15:** గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా గౌరవార్థం కేంద్ర తపాలాశాఖ రూపొందించిన తపాలా బిళ్లను ప్రధాని నరేంద్రమోడీ విడుదలచేసారు. గిరిజనుల ఆరాధ్యదైవం అయిన బిర్సా ముండా 150వ జయంతి కార్యక్రమం సందర్భంగా స్వాతంత్ర్యసమరయోధునికి ప్రధాని ఘన నివాళులర్పించారు. పాట్నాలో జరిగిన కార్య

>>2

# రెండేళ్లలో పోలవరం పూర్తి


**విజయవాడ.నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు.. కానీ నూతనమైన ఆలోచనలు మాత్రం ఉన్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ ముంగిపులో అన్నారు. అధికారంలోకి రాగానే ఏడు శ్వేత పత్రాలు విడుదల చేశాం. ప్రజలలో కూటమి ప్రభుత్వంపై అంచనాలు బాగా పెరిగాయి. రాష్ట్రం వెంటిలేటర్పై ఉంది. ఆస్తులు అమ్మాలి అన్నా.. లేకుండా చేశారు. రోజులు, గంటలు, నిమిషాలు లెక్కపెట్టుకొంటున్నాం. ఆరు బెస్ట్ పాలసీలు తీసుకొచ్చాం. ఆదాయం స్పీడ్‌గా వస్తుంది. 1వ తేదీనే 64లక్షల50 వేల మందికి పింఛన్ ఇస్తున్నాం. జీతాలు కూడా ఇస్తున్నాం. ధనిక రాష్ట్రాలు కూడా ఇంత పింఛన్ ఇవ్వడంలేదు. 200 పైన అన్న క్యాంటీన్లు పెట్టాం. పేదవాడికి అన్నం పెట్టేదానికి ఎక్కడ అంతరాయం ఉండదని ఆయన అన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే చూస్తూ ఉరుకోము. ఆస్తులు కాపాడతాం, అమ్మాయిలకు రక్షణ కల్పిస్తాం. రాబోయే రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం చేసి గోదావరి నుండి పెన్నా వరకు నీరు అందిస్తాం. సూపర్ 6లో దీపం 2 ఇచ్చాం. లక్షల కోట్ల రూపాయలకు శ్రీకారం చుడుతున్నాం. మన మీద నమ్మకంతో పెట్టుబడులు వస్తున్నాయి. మరలా వైసీపీ అధికారంలోకి రాదు. చెత్తపై పన్ను తొలగించాం. వైసీపీ గుంతలు చేసిపోతే.. పూడ్చే పని మేము చేస్తున్నాం. 55 వేల కోట్లు నేషనల్ హైవేకి కేటాయిస్తున్నాం. 10 శాతం మద్యం షాపులను గీత కార్మికులకు కేటాయించిన ప్రభుత్వం మాదే అని సీఎం చెప్పుకొచ్చారు . అసమర్థపాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే పలు మద్యం. ఇసుకపాలసీలు వంటి స్కీములు తెచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విమర్శించారు. అమరావతి నిర్మాణం ఆపారన్నారు. బ్రాండ్‌ను దెబ్బతీశారన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదన్నారు. ఏజెన్సీని మార్చి, ఆఫీసర్లను మార్చి రెండు సంవత్సరాలు పట్టించుకోలేదని దీంతో డయాఫ్రాంవాల్ కొట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో ఉపాధి అవకాశాలు పోయాయన్నారు. విద్యుత్ రంగంలో లక్ష 29వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని వెల్లడించారు. 9వేల కోట్లు కరెంటు వాడుకోకుండా వారికి బకాయిలు కట్టారన్నారు. 7.25పైసలు పెట్టి ఓపెన్ మార్కెట్‌లో కొన్నాంన్నారు. ఒక వ్యక్తి తప్పుడు విధానాలు ఎలా వెంటాడుతాయో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఐదేళ్లలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.అన్ని రాష్ట్రాల కంటే పెట్టుబడులు పెట్టేవారికి మిన్నగా ప్రోత్సాహకాలు అందించే విధా నాన్ని తీసుకొచ్చాం. ఐదేళ్ల పాటు ఈ పాలసీలు అమల్లో ఉంటాయి. రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా రూపకల్పన చేశాం. దీని వల్ల 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే ఆలోచన చేస్తున్నాం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 10 బిలియన్ యూస్

>>2

ఐదేళ్లలో రూ.30లక్షల కోట్ల పెట్టుబడులు

రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే ఊరుకోం

ప్రభుత్వం వద్ద డబ్బులేదు.. కొత్త ఆలోచనలున్నాయి



అసెంబ్లీలో సీఎం చంద్రబాబు

# ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే
### గత ప్రభుత్వ విధానాలే శాపాలయ్యాయి: ఆర్థికమంత్రి పయ్యావుల

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఏపీ ఫైనాన్స్ మినిస్టర్ పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.అసెంబ్లీ 2024-25 ఆర్థిక ప్రణాలిక(బడ్జెట్)పై శుక్రవారం ఏపీ శాసనసభలో వరుసగా మూడవ రోజున జరిగిన చర్చను ఆయన ముగించారు. రాష్ట్రానికి గత ప్రభుత్వం దగ్గర, దగ్గక రూ.10కోట్లు అప్పులు మిగిల్చి వెళ్ళిందన్నారు.వీటన్నింటిని సరిదిద్దుకుంటూ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందడుగులు వేస్తోందన్నారు. అప్పులు తెచ్చే సంపద సృష్టించడంలో చంద్రబాబు ప్రజ్ఞావంతులన్నారు.ఆయన గతంలో రూ.1600ల కోట్ల రుణం తీసుకుని వచ్చి పట్టిసీమపై పెట్టుబడి పెడితే, దాని వలన రూ.42వేలకోట్లు లాభం వచ్చిందన్నారు.ఇది సంపద సృష్టించడమన్నారు. గత ప్రభుత్వం అప్పులు తెచ్చి,ఆ నిధులను దారి మళ్ళించిందన్నారు.గత ప్రభుత్వ బకాయిలకు వడ్డీలుగా రూ.రెండు,మూడు వేలు కొట్ల చెల్లించాలంటూ తమ నోటీసులు వస్తున్నాయన్నారు. ఒకదశలో డిప్రెసన్‌కు గురై సీఎం చంద్రబాబు చాంబర్‌లో కూర్చోవడం జరుగుతుం

>>2



## వచ్చే విద్యాసంవత్సరానికి టీచర్ పోస్టుల భర్తీ
### -మంత్రి లోకేష్


**మంగళగిరి,నవంబరు 15,ప్రభాతవార్త :** వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్, ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, లోకం మాధవి,కాకర్ల సురేష్ అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు నాయుడు డిఎస్సీ ఫైలు పైనే తొలి సంతకం చేశారు. ఎలాంటి లీగల్ లిటిగే

>>2

## కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు మహర్దశ
### కేంద్రమంత్రి పెమ్మసాని

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వ హయాంలో గిరిజనులకు మహర్దశ అని.. వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి, జన్ జాతీయ గౌరవ దినోత్సవం, గిరిజన స్వాభిమాన ఉత్సవాలు2024ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నేతలు తదితరులతో కలిసి శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభించారు. గిరిజనుల సంప్రదాయ నృత్యం థింసాతో అతిథులకు గిరిజన మహిళలు స్వాగతం పలికిన అనంతరం.. గిరిజన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండాతోపాటు మన్యం వీరుడు అల్లూరి

>>2


Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.

TOTAL FESTIVE OFFERS UP TO ₹ 82 626**

Know more about The New Age Baleno | Scan to chat on WhatsApp

VIJAYWADA: NEXA RING ROAD (VARUN MOTORS PH: 08062216729), NEXA VIJAYAWADA EAST (SANTOSH AUTOMOTORS PVT LTD PH: 9246559777), NEXA MG ROAD (PARAMSHIVA MOTORS PH: 08062216763), NELLORE: NEXA AYYAPA TEMPLE (BHARGAVI AUTOMOBILES PH: 08062511249), BHIMAVARAM: NEXA BHIMAVARAM WEST (NOVELTY REDDY AND REDDY MOTORS PVT. LTD. NEXA DIVISION PH: 08062511081), GUNTUR: NEXA AUTONAGAR (JAYALAXMI AUTOMOBILES PH: 08062512593), ONGOLE: NEXA ONGOLE NORTH (JAYALAKSHMI AUTOMOTIVES PVT. LTD. PH: 08062512629).

Contact us at 1800-200-[6392], 1800-102-[NEXA] and visit www.nexaexperience.com to book online.

3 years 100 000 km WARRANTY* EXTENDABLE UPTO 6 YEARS

T&C apply. #Regal Edition Kit is available for ₹ 5 000. Offers may vary subject to the model and variant purchased and shall be applicable till stock lasts. **All offers are brought to you by NEXA dealers only. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Maruti Suzuki Smart Finance is now available pan-India. Maruti Suzuki Subscribe available only in selected cities. Creative Visualization. ^For details on functioning of safety features including airbags, kindly refer to the owner's manual. *3 years or 100 000 km whichever is earlier.



ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి, జన్ జాతీయ గౌరవ దినోత్సవం, గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్రమంత్రి సంధ్యారాణి

# కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు మహర్దశ

>> సీతారామరాజు వంటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బీహార్‌లోని జముయ్‌లో ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో దేశ ప్రధాని ఇచ్చిన సందేశాన్ని వర్చువల్‌గా తిలకించిన అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక వీరునిగానే కాకుండా న్యాయం, సమానత్వం కోసం పోరాడిన బిర్సా ముండా వంటివారి జీవితం ఆదర్శప్రాయమని, వారి ఆశయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. అవమానాలను అణగదొక్కుని, ఆత్మాభిమానాన్ని అలంకరించుకొని బిర్సా ముండా స్వేచ్ఛకోసం పోరాడి.. ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరుల కృషిని స్మరించుకునేందుకు, మన సాంస్కృతిక వారసత్వాన్ని, జాతీయ గౌరవ పరిరక్షణకు ప్రధాని 2021లో బిర్సా ముండా జయంతి అయిన నవంబర్ 15ను జనజాతీయ గౌరవ దివస్‌గిరిజన స్వాభిమాన ఉత్సవాలను ప్రకటించడం జరిగిందన్నారు. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద నేడు ప్రధానమంత్రి దాదాపు రూ. 6వేల కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి సంబంధించి 50 మల్టీ పర్పస్ కేంద్రాలను రూ. 30కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. 100 మందికి పైబడిన జనాభా ఉన్న గిరిజన గ్రామాలన్నింటికీ రహదారులతో అనుసంధానం చేయడం జరుగుతుందని, ప్రతి గిరిజన గ్రామానికి పక్కా ఇళ్లు, తాగునీటి కుళాయిలు, అంగన్వాడీ కేంద్రాలు, సౌర విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రి సారథ్యంలో గిరిజనుల సమగ్రాభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందని, అరకు కాఫీకి ముఖ్యమంత్రి కృషివల్లే జాతీయస్థాయి గుర్తింపు లభించిందని, వివిధ గిరిజన ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ వాటికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకొనేలా గిరిజనులను ప్రోత్సహించనున్నట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సమీరా సింగ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, సంచాలకులు సదా భార్గవి, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. నిధి మీనా, గిరిజనసంక్షేమశాఖాధికారులు, సిబ్బంది, గిరిజనసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన యోధుడు బిర్సా ముండా

>> క్రమంలో పాల్గొన్న ప్రధాని అనేక అభివృద్ధి ప్రాజెక్టులనుకూడా ప్రారంభించారు. జార్ఖండ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం బిర్సాముండా జయంతి ఒకేరోజుకావడంతో అనేక కార్యక్రమాలు ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్ర పతి జగదీప్‌ధన్‌ఖడ్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌నారాయణ్,లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు పార్లమెంటు ఆవరణలో ఉన్న ప్రేరణస్థల్‌లోని బిర్సాముండా విగ్రహానికి నివాళులు అర్పించారు. జనజాతీయ గౌరవదివస్‌గా గడచిన 2021వ సంవత్సరం నుంచి బిర్సాముండా జయంతిని నిర్వహిస్తున్నారు. పిన్నవయసులోనే స్వాతంత్ర్య సమరయోధునిగా గిరిపుత్రుల హక్కులను సైతం పరిరక్షించిన బిర్సా ఎంతో ఆదరణీయుడని ప్రధాని, బీహార్‌సిఎం నితీష్‌కుమార్‌లు కొనియాడారు. బీహార్‌లోని జముయ్‌లోని గిరిజన ఈ జయంతి వేడుకల్లో ప్రధాని మాట్లాడుతూ గిరిజనుల హక్కులపరిరక్షణకు ఎంతో అమూల్యమైన సేవలందించారన్నారు. మారుమూల ప్రాంతాల్లో గిరిజన వర్గాల అభ్యున్నతిమౌలిక సదుపాయాల మెరుగుదలకు రూ.6640 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఇదిలా ఉంటే ఢిల్లీలోని సరాయ్‌కాలేఖాన్ ఐఎస్‌బీటీ చౌక్‌పేరును ఇకపై బిర్సాముండా చౌక్‌గా మారుస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. పట్టణాభివృద్ధిశాఖమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఈ చౌక్‌పేరును మారుస్తున్నట్లు ప్రకటించారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమితేషా లార్డ్ బిర్సాముండా 150వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని సరాయ్ కాలేఖాన్ సమీపంలోని బన్సెరా పార్కులో బిర్సా ముండా భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>>డాలర్ల రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మ్యానుఫ్యాక్చరింగ్‌లో 5లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నాం.175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తాం. ఇండస్ట్రియల్ పార్కు ద్వారా పారిశ్రామిక వేత్త కావాలనే ఆకాంక్షను తీసుకొస్తాం. గ్లోబల్ ఆర్టిఫిషల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌లు ఏర్పాటు చేస్తాం. ఏ రాష్ట్రానికి లేనివిధంగా మనకు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 500ఫ్యార్చ్యూన్ కంపెనీలు ఆకర్షించేలా పాలసీ రూపొందించాం. లాజి స్టిక్, ఫ్యూయల్ కాస్ట్ తగ్గిస్తే వ్యాపారాల్లో స్పీడ్ వేగం పెరుగుతుంది. 4 ఇన్వెస్ట్‌మెంట్ కేటగిరీలు తీసుకొచ్చాం. సబ్ క్లాస్ అనేది రూ.50 కోట్ల నుండి రూ.100 కోట్ల దాకా, లార్జ్ అనేది రూ.501 నుండి రూ.1000 కోట్ల దాకా, మెగా అనేది రూ.1001 నుండి రూ.5000 కోట్ల దాకా, అల్ట్రా మెగా అనేది రూ.5001 కోట్లకు పైబడి ఉంటాయి. ఆయా పరిశ్రమలను మనం ఇచ్చే పెట్టుబడి సబ్సిడీ 12 నుండి 15 శాతం వరకు ఉంటుంది. ఇప్పుడు ఎంప్లాయిమెంట్ సబ్సిడీ కూడా తెచ్చాం. లేబర్ ఇంటెన్సివ్ పరిశ్రమలు కల్పించేవారికి 10 శాతం మేర ప్రోత్సాహకాలు ఎక్కువ ఇస్తాం. గ్రీన్ ఎనర్జీలో వెళ్లేవారికి 6శాతం ప్రోత్సాహకాలు అదనంగా ఇస్తాం. ఎంఓయూ కుదుర్చుకున్న వెంటనే పెట్టుబడులు పెట్టేవారికి 30 శాతం పెట్టుబడి సబ్సిడీ ఇచ్చి వాల్యూ అడిషన్ 40 శాతం ఇస్తాం. రూ.250 కోట్ల వరకూ ఎవరైనా పెట్టుబడి పెడితే 12 నుండి 40 శాతం దాకా ప్రోత్సాహకాలు వస్తాయి. 18 నెలల్లోనే పరిశ్రమ కార్యరూపం దాల్చితే 18 శాతం అదనంగా ప్రోత్సాహకాలు ఇస్తాం. ప్రత్యేకంగా వాల్యూ యాడెడ్ మ్యానుఫ్యాక్చరింగ్ కు వస్తే 20 శాతం ప్రోత్సాహకాలు అదనంగా ఇస్తాం. దేశంలోనే ఇది ఒక బెస్ట్ పాలసీ. ఎంఎస్ఎంఇ(మైక్రోస్మాల్) డెవలప్మెంట్ పాలసీలో భూముగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తాం. కనీసం రూ.50 వేల కోట్లు మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో తేవాలని పని చేస్తున్నాం. కనీసం ఎంఎస్ఎంఇలు 22 లక్షల ఉండేలా చూస్తున్నాం. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పాలసీ ద్వారా 10 ఎకరాల వరకూ నానో పార్కులు 10 నుండి 100 ఎకరాల వరకు, పెద్ద పార్కులు 100 నుండి 1000 ఎకరాలు, మెగా పార్కులు 1000 ఎకరాల పైన ఏర్పాటుకు కృషి చేస్తాం. ప్రభుత్వ భూముల్లో ప్రైవేట్ వ్యక్తులు పార్కులు ఏర్పాటు చేసేలాగా భూములు అందిస్తాం. రైతులు ముందుకొచ్చినా పాలసీ రూపొందించేందుకు ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రచారం చేస్తాం. పెట్టుబడులు, ప్రాజెక్టులు, రోడ్లు, ఇలా అన్నింటిలోనూ రానున్న రోజుల్లో రైతులను భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉంది. సొంత భూమిలో పార్కు ఏర్పాటు చేసుకునే రైతులకు వెంటనే అనుమతితో పాటు ప్రోత్సాహకాలు అందిస్తాం. ఎవరు ఏ మోడల్‌లో వచ్చినా 100శాతం మేర నాలా, సీ.ఎల్.యు ఛార్జెస్, లే అవుట్‌అప్రువల్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలనుండి మినహాయింపునిస్తాం. నానో, ఎంఎస్ఎంఈ పార్కులకు రూ.5 లక్షల కేపిటల్ సబ్సిడీ, ల్యాండ్ అండ్ మెగా పార్కులకు ఎకరాకు రూ.3 లక్షల చొప్పున ప్రోత్సాహకాలు ఇస్తాం. మనం తెచ్చిన నూతన పాలసీలు బాగున్నాయని పారిశ్రామిక వేత్తలు కితాబు ఇస్తున్నారు. క్లీన్ ఎనర్జీ పాలసీ గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నాం. సోలార్ ప్రాజెక్టుల్లో 78 గిగా వాట్లు, విండ్ లో 35 గిగావాట్లు, స్టోరేజ్ ఎనర్జీలో25 గిగా వాట్లు, బ్యాటరీ 25గిగా వాట్లు, గ్రీన్ హైడ్రోజన్ అనుబంధ ఉత్పత్తులు 1.5గిగా వాట్ల ఉత్పత్తిని సాధిస్తాం. కంప్రెస్ట్ బయో గ్యాస్ 10 వేల టన్నుల టీపీడీ, ఈవీ స్టేషన్లు 5 వేలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నాం. ఎనర్జీ కాస్ట్ తగ్గించే వ్యూహంగా పెట్టుకున్నాం...దాని కోసం పై ప్రోత్సాహకాలు అందిస్తాం. క్యాష్ తో సోలార్ ప్యానెల్ తయారు చేయిస్తూ...ఏపీలో సోలార్ ప్యానెల్ పరిశ్రమ రావాల్సి ఉంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ మన రాష్ట్రానికి వచ్చాయి. ఈ నెల 25న విశాఖలో ప్రధాని మోదీ వచ్చి ఫౌండేషన్ వేస్తారు. మూడు ఫేజ్ లో రూ.84,700 కోట్ల పెట్టుబడులు వస్తాయి. ఏపీజెన్కో, ఎన్టీపీసీ కలిసి ఈ పెట్టుబడులు పెడతాయి. గ్రీన్ ఎనర్జీలో 25 వేల ఉద్యోగాలు సాధిస్తాం. రిలయన్స్ కూడా రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి మూడేళ్లలో 2.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఎంఓయూ కుదుర్చుకున్నారు. 500 సీబీజీ ప్లాంట్లు పెడతామని రిలయన్స్ సంస్థ పేర్కొంది. ఒక్కో ప్లాంట్ కు రూ.130 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయం వస్తుంది. ఐదేళ్ల వైఫల్యంతో రాష్ట్రం అన్నివిధాలా నష్టపోయింది. పరిశ్రమలు పెట్టాలనుకునేవారికి కొంత అనుమానం కూడా వచ్చింది. వారికి ఆదుకొనే ప్రభుత్వం వచ్చిందని... 1994 ఆర్థికమంత్రిగా తాను చేసిన బడ్జెట్ ప్రసంగంలోని ప్రకటన 30ఏళ్ల తర్వాత పరిస్థితులకు తగినట్లుగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. 1995లో ఒక ఆదర్శవంతమైన పాలన అందించి సంస్కరణలు చేపట్టామన్నారు. ఇప్పుడు తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. 2019-24 మధ్య కాలంలో చేసిన అప్పు లో కేవలం 22శాతం మాత్రమే మూలధన వ్యయం కింద ఖర్చు పెట్టారని విమర్శించారు. అంటే వంద రూపాయల్లో రూ.80లు తిని మిగిలింది ఖర్చు చేసినట్లు తెలిపారు. అప్పుడే ఇరిగేషన్ ప్రాజెక్టు కడితే ప్రజలకు, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని అన్నారు. రూ.1600 కోట్లు ఖర్చుపెట్టి పట్టిసీమ ప్రాజెక్టుతెస్తే రూ.44వేల కోట్ల సంపదను రైతులకు అందించామన్నారు. ఇలా సంపదను పెంచితే ఎన్ని పథకాలైనా పేదలకు ఇవ్వొచ్చని అభిప్రాయపడ్డారు.



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు

# కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇస్తున్న రూ.15వేలకోట్ల రుణం తదితర అంశాలపై ఆర్థిక మంత్రితో చంద్రబాబు చర్చించినట్టు సమాచారం. అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తదిరంశాలపై చంద్రబాబంఉ మాట్లా డినట్లు సమాచారం. నిర్మలా సీతారామన్‌తో భేటీ ముగిసిన తర్వాత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్‌తో సీఎం సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ పథకాలు, ఇతరం శాలు, విదేశాల్లో ఉన్న తెలుగువారి సంక్షేమం తదితరంశాలపై సీఎం చంద్రబాబు జైశంకర్‌తో మాట్లాడారు. ఈ రాత్రికి అమిత్‌షాతో చంద్రబాబు మాట్లాడే అవకాశం శనివారం ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ నిర్వహిస్తున్న లీడర్‌షిప్ సమ్మిట్‌లో సీఎం పాల్గొననున్నారు. కార్యక్రమం అనంతరం దిల్లీ పర్యటన ముగించుకుని మధ్యాహ్నం మహారాష్ట్రకు వెళ్లనున్నారు. మహారాష్ట్రలో రెండు రోజులపాటు ఎన్‌డీఏ తరపున ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.

# వచ్చే విద్యాసంవత్సరానికి టీచర్ పోస్టుల భర్తీ



>> షన్లు లేకుండా టీచర్ పోస్టుల భర్తీ చేయాలన్నదే తమ లక్ష్యం.1994నుంచి కేసుల వివరాలు తెప్పించాం,పకడ్బందీగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించాం.టీచర్ పోస్టుల భర్తీకి చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నాం. డిఎస్సీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపుకు సంబంధించిన ఫైలు సీఎం వద్ద ఉంది,అక్కడ నుంచి ఫైలు వచ్చాక ఎంత సడలింపు ఇవ్వాలో నిర్ణయిస్తాం.1994కి ముందు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో టీచర్స్ రిక్రూట్ మెంట్ జరిగింది.ఆ తర్వాత టిడిపి ప్రభుత్వాల హాయాంలోనే 15డిఎస్సీలునిర్వహించాం. 2.20లక్షల పోస్టులు నోటిఫై చేసి,1.80లక్షల పోస్టులు భర్తీ చేసింది మా ప్రభుత్వాలే.ఇదొక చరిత్ర,గత వైసీపీ ప్రభుత్వ హాయంలో డిఎస్సీ ద్వారా భర్తీచేసిన పోస్టులు సున్నా.ఎన్నికలకు రెండు నెలల ముందు 12-2-2024న నిరుద్యోగులను మభ్యపెట్టడానికి హాడావిడిగా 6,100పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చారు.ఆ తర్వాత ప్రక్రియ ముందుకు సాగలేదు.నిరుద్యోగులను మభ్యపెట్టడానికి మభ్యపెట్టడానికి అరకొరగా ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ ఇచ్చారు.జీవో 117తెచ్చి స్కూళ్ళ విలీనం పేరుతో గత ప్రభుత్వం పేద విద్యార్థులు,టీచర్లను ఇబ్బందులకు గురిచేసింది. సమాజంలో మార్పునకు కారణమైన టీచర్లను గత ప్రభుత్వం పనిగట్టుకొని వేధించింది.ఏపి మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చే క్రమంలో టీచర్లు భాగస్వాములను చేయాలి.గత ప్రభుత హాయాంలో ప్రభుత్వ స్కూళ్ళలో 6లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు.ప్రభుత్వ విద్యలో నాణ్యత పెంచాల్సి ఉంది.జీవో 117పై ఉపాధ్యా సంఘాలతో కమీషనర్ మాట్లాడుతున్నారు, వాస్తవాలను తెలుసుకుంటున్నాం.జీవో 117కి ప్రత్యామ్నాయం తెస్తాం. ఉపాధ్యాయులపై వేధింపులు ఉండకూడదు. గతంలో తమ సమస్యలపై ఉపాధ్యాయులు ధర్నాలు చేసినప్పుడు దొంగకేసులు పెట్టారు.ఆ కేసులన్నీ డిజిపితో మాట్లాడి తొలగిస్తాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ తెస్తాం.రాబోయే అయిదేళ్ళలో ఏపి మోడల్ ఎడ్యుకేషన్ తెస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ప్రభుత్వం ఒప్పందం

>> ర్జాతీయంగా అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతను ఉపయోగించి విశాఖ మహానగరాన్ని ఇంటర్నెట్ గేట్‌వేగా అభివృద్ధి చేసేలా ఐటీ శాఖతో ఒప్పందం చేసుకున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ రంగాల్లో సాఫ్ట్వేర్ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి ఆర్‌టీజీఎస్‌తో ఒప్పందం కుదిరింది. అమరావతి రాజధానిలో అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో స్మార్ట్ టెక్ ఎనేబుల్డ్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఐబీఎం ద్వారా సాంకేతిక సలహాలు పొందేందుకు క్రీడల శాఖ ఒప్పందం చేసుకుంది.

# ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే

>> దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభించిన విధానాలను చూసి కేంద్ర ఆర్థిక శాఖ విస్తుపోయిందన్నారు. మద్యం మీద వచ్చే ఆదాయం రాష్ట్ర ఖజానాకు రావాలన్నది ఉదాహరణ అని అన్నారు. ప్రభుత్వ పరిమితికి లోబడి నీళితీలీ లిమిట్సులో అప్పులు చేయాలి, కానీ ఆ లిమిట్స్ దాటి అప్పులు చేయడంతో అప్పులు పుట్టని పరిస్థితి వచ్చిందని విమర్శించారు. దీన్ని అధిగమించడానికి మద్య ఆదాయాన్ని రెండు కార్పోరేషన్లకు మళ్లించారన్నారు. మెగా కార్పొరేషన్ మీద మద్యం ఆదాయాన్ని 25ఏళ్లకు తాకట్టు పెట్టి రూ.14,275 కోట్లు అప్పు తెచ్చారని, బాండ్లు రెయిజ్ చేసి అప్పులు తెచ్చి దారి మళ్లించారని మంత్రి పయ్యావుల ధ్వజమెత్తారు. అప్పుల కోసమే రాష్ట్ర ఆర్థిక సంస్థ పేరిట కార్పోరేషన్ పెట్టారని ఆరోపించారు. ఎన్టీఆర్ హెల్త్, స్త్రీ నిధి కార్పోరేషన్, బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ ఇలా రూ.4738 కోట్ల రూపయలను ఆయా సంస్థల నుంచి డిపాజిట్ల రూపంలో సేకరించి, ఆ డబ్బును దారి మళ్లించి ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. ఇప్పుడు ఆ డిపాజిట్లకు వడ్డీ చెల్లించడానికి ఆ కార్పోరేషన్‌లో ఒక్క రూపాయి కూడా లేదని అన్నారు. బోర్డు తిప్పేసే ఫైనాన్స్ సంస్థలకు ఈ కార్పోరేషనుకు ఉన్న తేడా ఏంటో స్టేట్మెంట్లు ఇస్తున్న పెద్ద మనుషులే చెప్పాలని మండిపడ్డారు. ఈ అప్పులన్నీ ప్రభుత్వ ఆస్తులు. అంటే ఎమ్మార్వో ఆఫీసులు, రైతు బజార్లు, సర్క్యూట్ హౌసులు ఇలా తాకట్టు పెట్టి మరీ తెచ్చారని విమర్శించారు.

స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించిందని మంత్రి పయ్యావుల ఆరోపించారు. రూ.5,308 కోట్లను అభయహస్తం పేరుతో రోజుకు ఒక్క రూపాయి చొప్పున డ్వాక్రా మహిళలు ఎల్ఐసీ వద్ద దాచుకున్న నిధిని వాడేశారన్నారు. 31032019 నాటికి అప్పు రూ.3,75,295 కోట్లు కాగా 12062024 నాటికి అప్పు రూ.9,74,556 కోట్లు ఉందని అన్నారు. పబ్లిక్ అకౌంట్స్ లయబెలిటిస్ కింద రూ.80,914 కోట్ల రూపాయలు ఉన్నాయని తెలిపారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు కూడబెట్టుకున్న ప్రావిడెంట్ ఫండ్ నిధులు రూ.16,771 కోట్లు ఉన్నాయని పేర్కొన్నారు. సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కింద రూ.1307 కోట్లు, డిపాడజిట్ ఆఫ్ లోకల్ ఫండ్స్ కింద రూ.11,708 కోట్ల రూపాయల నిధులను కూడా మళ్లించారని మండిపడ్డారు. పుస్తకాల ప్రకారం ఈనిధులు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. కానీ వాస్తవంగా లేవు. అంటే వాడబడ్డాయని అన్నారు.

**గత ఐదేళ్లలో 227 ఎంవోయూలు పైసా పెట్టుబడి రాలేదు: సీఎం చంద్రబాబు:** విద్యుత్ ఉద్యోగుల సేవింగ్స్ దాదాపు రూ.5,243 కోట్ల రూపాయలు దారి మళ్లాయని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. సీసీఎస్ స్కీంలు కేంద్ర పథకాల నిధులనూ మళ్లించేసిందని మండిపడ్డారు. ఈ ఏడాది జూన్ 12వ తేదీ నాటికి 93 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి దాదాపు రూ.6078.16 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఈ రోజుకు దాదాపు రూ.6306.28 కోట్ల రూపాయల నిధులను చెల్లించి 73 కేంద్ర పథకాలను పునరుద్ధరించామని వివరించారు. 60:40 భాగస్వామ్యం లో వచ్చిన 60 శాతం నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు రూ.12,367 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించామని మంత్రి పయ్యావుల కేశవ్ వివరిచారు.

**అడవి పందుల తరహాలోనే:** రాష్ట్రంలో రహదారులన్నీ పూర్తిగా గుంతలు పడిన పరిస్థితి అని ధ్వజమెత్తారు. అడవి పందులు 10 శాతం పంటను తిని మిగతా 90 శాతం పంటను నాశనం చేస్తామని, అదే తరహాలో ఏపీలోనూ అన్ని వ్యవస్థలనూ ధ్వంసం చేశారని విమర్శించారు. ప్రజలు నమ్మి ఓటేసినందుకు దుర్మార్గంగా పాలన చేశారన్నారు. సంపద సృష్టించేందుకు ఒక్క పనిని, ప్రాజెక్టును కూడా చేపట్టలేదని విమర్శించారు. పెట్టుబడుల కోసం వస్తే పారిశ్రామిక వేత్తలను కూడా తరిమేశారన్నారు. ఈసారి ఎన్డీఏ అధికారంలోకి రాకపోతే రాష్ట్రంలో ఉన్న ఆస్తులు అమ్ముకుని వెళ్లిపోవాలని చాలా మంది చెప్పారన్నారు. తెచ్చిన అప్పులను రెవెన్యూ ఖర్చుల కోసం వినియోగిస్తే రాష్ట్రం అప్పుల విష వలయంలో చిక్కుకుంటుందని మంత్రి పయ్యావుల అన్నారు. అప్పులకు వడ్డీలు తీర్చడానికి, ప్రభుత్వాన్ని నడపడానికి కూడా కొత్త అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. అప్పుల విష వలయంలో చిక్కుకుని తిరిగి కట్టడానికి అప్పులు పుట్టని పరిస్థితి అన్న మంత్రి, దీన్ని అధిగమించడానికి అప్పులు కోసం తప్పులు చేశారని ఆరోపించారు.

**ప్రభుత్వ అప్పు రూ.4,38,728 కోట్లు**

**పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్ (ఉద్యోగస్తుల డబ్బు) రూ.80,914 కోట్లు, కార్పొరేషన్ల అప్పులు రూ.2,48,677 కోట్లు., పౌర సరఫరాల కార్పొరేషన్ అప్పు రూ.36,000 కోట్లు, విద్యుత్ రంగం రూ.34,267 కోట్లు, అవుట్ స్టాండింగ్ డ్యూస్ టు వెండార్స్ స్కీమ్ లు (కాంట్రాక్టర్లకు బకాయిలు) రూ.1,13,244 కోట్లు, ఇప్పటికిప్పుడు ఉద్యోగులకు ఇవ్వాల్సింది రూ.21,980 కోట్లు, నాన్ కంట్రిబ్యూషన్ టు సింకింగ్ ఫండ్ రూ.1,191 కోట్లు. ఇవన్నీ కలిపితే రూ.9,74,556 కోట్లు ఇప్పటివరకు తేలిన అప్పులు... అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.**

ఇంకా తవ్వితే ఎంత వస్తుందో నాకు తెలియదు అని వ్యాఖ్యానించారు. దివాలా తీశాం అని ప్రకటిస్తే మా అప్పు కూడా ఉందని అందరూ వస్తుంటారని తాము అలా చెప్పడంలేదని, గుంభనంగా ఏం చేయాలో అదే చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఇప్పుడు తాను చెప్పిన అప్పులు తప్పు అని ఎవరైనా అంటే. రండి లెక్కలు చూపిస్తా అని చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ లెక్కలు చూపించిన తర్వాత గుంజీళ్లు తీయిస్తా అని హెచ్చరించారు. ప్రజా జీవితాన్ని దుర్వినియోగం చేయొద్దు పిల్ల చేష్టలు వద్దు లెక్కలు లెక్కలే... ఈ లెక్కలను ఎవరూ మార్చలేరు అని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 16-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పాడ్యమి రా.11.51
కృత్తిక రా.7.27
వర్జ్యం : ఉ.8.41-10.07
దు.ఉ.6.21-7.54
శుభసమయం:ఉ.7.50-8.15, సా.5.20-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులుపెడతాయి.

**వృషభం :** చేపట్టిన పనులలో, పిల్లల చదువులలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి.

**మిథునం:** స్థలాలు, భూములు కొనుగోలుచేస్తారు. బంధువులనుండి శుభవార్తలు అందుకొంటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. అనుకోని అతిథులనుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** కీలక వ్యవహారాలు అనుకున్న రీతిలో పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**కన్య:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురైనా అధికమిస్తారు. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు. కుటుంబ సభ్యుల నుండి సాయం అందుకొంటారు.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** సోదరులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** మిత్రుల ద్వారా కొన్ని సమస్యలు ఎదురై చికాకుకలిగిస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** వృత్తి-వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగుతారు. వాహన సౌఖ్యం.

**మీనం:** మెలకువ అవసరం. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 15/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 881974
2nd Prize Rs.7000/- 00446
3rd Prize Rs.3500/-
00574 02571 25144 39865 53329
61453 62714 78605 95496 97303
4th Prize Rs.200/-
1300 1619 3036 4010 5469
6122 7441 8040 8445 8600
5th Prize Rs.100/-
0408 1359 2190 3354 3539
4916 5038 5295 5941 9472
6th Prize Rs.50/-
0021 2561 3960 5799 7294 8309
0126 2619 3965 5821 7340 8340
0394 2763 4016 5946 7354 8648
0611 2773 4238 6408 7426 9010
1008 2819 4298 6640 7525 9132
1212 2856 4328 6688 7569 9168
1239 2942 4526 6750 7676 9209
1317 3023 4664 6791 7686 9218
1596 3052 4790 6838 7953 9313
1657 3167 4799 6914 7995 9624
1670 3209 4852 7097 8007 9655
1723 3226 5323 7104 8033 9743
1923 3307 5332 7115 8060 9798
1925 3493 5491 7174 8133 9890
2098 3526 5630 7202 8154 9950
2415 3527 5663 7203 8195
2529 3726 5746 7284 8245

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 711038
2nd Prize Rs.7000/- 17606
3rd Prize Rs.3500/-
14440 18808 28197 35025 38130
49005 51439 57799 59529 92102
4th Prize Rs.200/-
0568 0743 1279 1372 3828
5882 6189 7842 8783 9179
5th Prize Rs.100/-
2481 2707 2709 4105 4348
6254 6725 6825 9422 9642
6th Prize Rs.50/-
0178 1572 3112 4922 6127 8053
0259 1583 3232 4947 6199 8122
0313 1588 3320 4970 6267 8139
0550 1646 3342 5332 6375 8160
0703 1859 3376 5400 6412 8383
0737 2042 3518 5401 6494 8423
0972 2192 3728 5413 6572 8568
0979 2196 3815 5552 6597 8818
0988 2398 3887 5588 6646 8890
1046 2551 3896 5626 6661 8924
1047 2640 3901 5632 6717 8974
1070 2671 4092 5708 6720 9001
1156 2722 4260 5756 6767 9389
1221 2818 4446 5848 6891 9600
1409 2943 4485 5863 6927 9743
1457 2997 4764 5877 7486
1534 3007 4882 6082 8001

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 292124
2nd Prize Rs.7000/- 40310
3rd Prize Rs.3500/-
10611 15583 34483 50216 62318
64610 66534 72970 75635 98857
4th Prize Rs.200/-
1154 1537 2974 3369 4851
5311 6951 7609 7963 9773
5th Prize Rs.100/-
0131 0241 0304 0400 0465
0694 3730 8131 8587 9551
6th Prize Rs.50/-
0042 2385 3811 5564 7064 8826
0208 2413 3843 5597 7107 8969
0276 2431 3859 5710 7287 8972
0308 2616 3868 5730 7436 9015
0337 2632 3956 5757 7489 9025
0433 2673 4013 5955 7629 9102
0518 2689 4283 5960 7653 9253
0777 2753 4327 6043 7671 9377
0869 2940 4353 6117 7746 9524
1150 3045 4369 6324 7756 9557
1212 3121 4400 6418 8038 9719
1495 3146 4689 6640 8051 9737
1811 3181 4770 6669 8128 9867
1954 3236 4964 6755 8284 9902
1975 3400 4986 6933 8544 9918
2015 3650 5170 6964 8718
2120 3789 5476 7021 8794

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 127739
2nd Prize Rs.7000/- 62812
3rd Prize Rs.3500/-
04764 16974 28975 29955 31556
34781 45468 71185 75992 97746
4th Prize Rs.200/-
0062 0800 2076 2351 6207
7994 8746 9282 9542 9905
5th Prize Rs.100/-
0199 2331 2611 2893 3444
4429 4912 6108 9110 9494
6th Prize Rs.50/-
0000 1116 3819 5726 7057 8459
0037 1349 3934 5793 7071 8524
0100 1548 4144 5804 7147 8625
0130 1583 4288 5886 7247 8683
0198 1721 4585 5930 7322 8717
0212 1837 4917 5956 7510 9028
0274 1885 5021 6212 7587 9217
0285 1906 5108 6230 7771 9331
0347 1921 5128 6307 7774 9478
0467 2340 5175 6455 7791 9501
0498 2346 5244 6497 7937 9660
0550 2486 5278 6512 8058 9672
0597 2544 5327 6566 8082 9790
0684 2696 5397 6885 8347 9840
0711 2793 5479 6979 8349 9901
0973 2965 5497 6989 8368
1081 3198 5639 7045 8390

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 685455
2nd Prize Rs.7000/- 80323
3rd Prize Rs.3500/-
00682 12846 15762 16465 39189
49642 74788 75273 82167 93794
4th Prize Rs.200/-
1274 1742 1744 1929 1942
4205 6615 7942 8118 9563
5th Prize Rs.100/-
0069 3775 4267 4828 5920
6265 6917 8579 9477 9537
6th Prize Rs.50/-
0063 1967 3492 5192 6842 8765
0226 2035 3565 5233 7042 8792
0295 2377 3846 5245 7162 8859
0345 2380 3908 5413 7294 8977
0486 2404 3989 5460 7394 9026
0705 2462 4375 5567 7523 9113
1141 2598 4851 6133 7889 9255
1221 2608 4875 6238 7944 9331
1331 2624 4888 6406 8023 9490
1343 2913 4935 6412 8126 9517
1461 2928 4992 6468 8333 9614
1588 2975 4999 6520 8500 9663
1665 3016 5031 6567 8512 9699
1696 3154 5046 6599 8514 9842
1726 3165 5129 6667 8603 9929
1848 3453 5168 6782 8631
1866 3459 5170 6789 8705

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 499461
2nd Prize Rs.7000/- 61293
3rd Prize Rs.3500/-
09651 22655 32228 44370 46480
46779 67806 67922 78182 98783
4th Prize Rs.200/-
0035 0157 0452 2546 3106
6350 6953 7077 8263 8416
5th Prize Rs.100/-
0775 1393 2328 4496 5417
6487 6778 7317 7319 7373
6th Prize Rs.50/-
0037 2539 4343 6125 7238 8598
0047 2602 4366 6152 7277 8630
0233 2680 4490 6172 7316 8721
0448 2806 4600 6234 7350 8736
0520 2987 4623 6255 7426 9068
0585 3002 4728 6370 7530 9168
0611 3199 4781 6432 7537 9245
0679 3236 4790 6486 7562 9628
0920 3241 4996 6556 7711 9631
1234 3314 5003 6622 7895 9783
1235 3406 5141 6720 7924 9809
1420 3630 5360 6724 7987 9890
1524 3767 5537 6867 8055 9923
1876 3949 5598 6983 8125 9947
2013 4139 5735 7023 8383 9969
2189 4169 5787 7105 8423
2239 4245 6113 7106 8514

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 829422
2nd Prize Rs.7000/- 42876
3rd Prize Rs.3500/-
08339 09445 13115 31307 35565
44730 57373 64122 67698 84372
4th Prize Rs.200/-
1861 2525 3242 3249 4966
6630 7267 7846 8002 8398
5th Prize Rs.100/-
0867 1290 1625 2066 2940
4992 6895 8661 9314 9742
6th Prize Rs.50/-
0028 1847 3290 5061 6642 8721
0231 1938 3347 5142 6652 8732
0298 2229 3560 5411 6969 8804
0341 2276 3643 5509 7337 8812
0660 2330 4027 5561 7650 8917
0672 2367 4031 5600 7661 9122
0778 2394 4106 5608 7803 9202
0919 2514 4248 5621 7828 9235
1071 2566 4255 5866 7894 9252
1154 2673 4276 5956 7996 9300
1156 2683 4363 5972 8009 9400
1296 2697 4468 6065 8104 9626
1394 2895 4545 6226 8224 9647
1459 3138 4546 6323 8230 9919
1718 3155 4634 6419 8355 9966
1733 3200 4717 6495 8396
1747 3243 4924 6546 8445

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 153603
2nd Prize Rs.7000/- 12494
3rd Prize Rs.3500/-
06939 20678 23962 25897 39768
41038 44139 65854 73102 93642
4th Prize Rs.200/-
0761 2400 3374 4552 4849
5612 6374 6736 8487 9916
5th Prize Rs.100/-
0004 0346 1422 2972 3622
4355 5361 6099 6908 8477
6th Prize Rs.50/-
0032 1532 2978 4795 6801 8269
0074 1555 3004 5347 6840 8307
0152 1802 3013 5375 7106 8804
0250 1858 3333 5474 7129 8914
0323 1885 3366 5542 7131 8949
0399 1916 3426 5631 7137 8961
0484 2021 3471 5647 7147 8990
0575 2120 3618 5710 7233 9032
0591 2164 3759 6138 7242 9094
0646 2199 4015 6265 7384 9348
0689 2200 4051 6451 7487 9453
0696 2373 4068 6464 7589 9571
0849 2499 4155 6578 7804 9661
1097 2719 4159 6611 7887 9797
1120 2727 4207 6702 8084 9812
1123 2847 4291 6717 8105
1339 2969 4417 6743 8210

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 742220
2nd Prize Rs.7000/- 29582
3rd Prize Rs.3500/-
06528 23811 26095 28809 49736
60652 66003 66331 81198 92344
4th Prize Rs.200/-
0480 0733 1369 2010 2736
2983 4016 4547 5258 5563
5th Prize Rs.100/-
0318 1470 2451 3799 4442
4973 6553 6650 7475 9139
6th Prize Rs.50/-
0314 1882 3776 5270 6857 8311
0516 2057 3825 5313 7055 8327
0680 2155 3992 5326 7176 8413
0737 2172 4001 5426 7220 8695
0759 2422 4010 5672 7342 8935
0883 2470 4083 5709 7344 8963
0895 2598 4110 5752 7367 8999
0913 2637 4166 5787 7442 9095
1104 2685 4497 5887 7516 9298
1372 2740 4588 5984 7517 9330
1643 2746 4604 6243 7576 9531
1658 2816 4605 6508 7970 9587
1735 3115 4606 6613 7971 9700
1752 3336 4752 6679 8061 9751
1797 3389 4794 6690 8142 9960
1803 3675 4984 6704 8180
1827 3719 5182 6764 8192

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 247234
2nd Prize Rs.7000/- 34303
3rd Prize Rs.3500/-
17947 35344 35557 56088 62607
67320 73178 83445 93747 98888
4th Prize Rs.200/-
0627 4350 4435 4900 5266
6436 7778 8015 8963 9962
5th Prize Rs.100/-
0316 0479 1949 2465 4328
5991 6588 7839 8366 8855
6th Prize Rs.50/-
0055 2152 3809 6110 7166 8480
0302 2206 4745 6129 7389 8564
0310 2351 4897 6249 7501 8727
0499 2544 4910 6284 7622 9022
0596 2782 5083 6290 7645 9026
0661 2863 5085 6365 7761 9082
0757 2900 5112 6372 7912 9101
0936 2909 5200 6385 7932 9246
0967 2912 5209 6654 7937 9317
1072 2963 5390 6679 7982 9387
1239 3060 5439 6699 7987 9606
1285 3340 5461 6826 8033 9758
1376 3342 5617 6890 8093 9793
1437 3398 5627 6926 8167 9801
1664 3402 5758 6938 8345 9806
1668 3486 6053 7002 8389
2033 3801 6084 7117 8473

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 965271
2nd Prize Rs.7000/- 87266
3rd Prize Rs.3500/-
19942 21342 21617 32625 43634
54593 65772 76409 76809 98133
4th Prize Rs.200/-
1102 1822 1894 2146 3758
4954 5526 8192 8462 9131
5th Prize Rs.100/-
0037 2218 2358 3723 3875
6808 8646 8924 9256 9914
6th Prize Rs.50/-
0109 1953 3603 5626 6774 8598
0111 2378 3689 5699 7033 8599
0163 2489 3692 5719 7090 8685
0482 2554 3791 5897 7130 8744
0535 2729 3978 5951 7255 8842
0583 2733 4759 5987 7295 9235
0604 2773 4942 6002 7563 9332
0756 2803 4956 6019 7696 9415
0787 3115 5090 6102 7783 9495
0800 3124 5175 6163 7786 9558
0893 3176 5178 6234 7936 9595
1105 3247 5207 6345 8178 9607
1260 3379 5318 6371 8282 9781
1305 3459 5332 6401 8358 9912
1392 3470 5418 6509 8371 9943
1586 3513 5421 6515 8404
1811 3519 5458 6709 8476

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 742498
2nd Prize Rs.7000/- 64898
3rd Prize Rs.3500/-
18205 18633 18980 29499 31518
42750 53491 75355 86385 97593
4th Prize Rs.200/-
0420 0994 1669 5623 6377
7030 7556 7595 8421 8596
5th Prize Rs.100/-
2605 3524 3821 4725 6427
6757 7332 8403 8575 9780
6th Prize Rs.50/-
0042 2120 4026 5491 6751 8134
0062 2330 4094 5759 6830 8150
0082 2556 4105 5773 6908 8160
0203 2663 4181 5810 7003 8179
0476 2802 4228 5822 7009 8218
0525 3012 4248 5917 7117 8505
0543 3115 4457 6009 7127 8659
0599 3272 4587 6043 7251 8728
0613 3283 4638 6051 7308 8761
0825 3288 4643 6117 7322 8790
0922 3303 4698 6143 7408 8866
0969 3447 4989 6193 7470 8869
0974 3448 5070 6286 7522 9024
1355 3511 5081 6386 7529 9256
1576 3585 5099 6397 7583 9793
1764 3936 5316 6622 7614
2093 3938 5489 6748 7892

## విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై నేడు తీర్పు

### నటి కాదంబరి జెత్వానీ కేసు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీ కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో గురువారం విచారణ జరిగింది. తనను తప్పుడు కేసులో ఇరికించి అరెస్టు చేసి వేధింపులకు గురి చేశారని కొద్ది రోజుల క్రితం కాదంబరి జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌పై కేసు నమోదు అయిం ఈ కేసులో పరారీలో ఉన్న కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు ఇటీవల డెహ్రాడూన్‌లో పట్టుకుని ఆరెస్టు చేశారు. ఆయనను పోలీసులు కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి రిమాండ్ ఉత్తర్వులు ఇవ్వడంతో జైలుకు తరలించారు. ఈ క్రమంలో విద్యాసాగర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గురువారం న్యాయస్థానం విచారణ జరపగా, జెత్వానీ తరపున న్యాయవాది శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. విద్యాసాగర్‌కు బెయిల్ మంజూరు చేస్తే ఆయన కేసును ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలిపారు. నిందితుడికి ఐపీఎస్ అధికారులు సైతం సహకరించారని తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించి జెత్వానీని 42 రోజుల పాటు జైలులో ఉంచారని చెప్పారు. విద్యాసాగర్‌కు బెయిల్ మంజూరు చేస్తే వాస్తవాలు బయటకు రాకుండా చేస్తారని అన్నారు. నిందితుడు పారిపోయే అవకాశం ఉందని జెత్వానీ తరపున న్యాయవాది శ్రీనివాసరావు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బెయిల్ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగియడంతో న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేశారు. ఈ నెల 16న బెయిల్ పిటిషన్‌పై తీర్పు వెల్లడించనుంది.

## వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి డిఎస్సీ ప్రక్రియ పూర్తి

### - విద్యామంత్రి నారా లోకేష్



**విజయవాడ.నవంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. న్యాయపరంగా చిక్కులు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో ఆయన ప్రసంగించారు. గత ఐదు సంవత్సరాల్లో ఉద్యోగ నియామకాలు సున్నా అని విమర్శించారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ (దీఛీది) ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి తర్వాత వదిలేశారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తొలి సంతకమే మెగా డీఎస్సీ పైనే చేశామని గుర్తు చేశారు. మొత్తం 16,345 పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నట్టు శాసనసభకు వెల్లడించారు. టీడీపీ హయాంలో మొత్తంగా 15 సార్లు డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. ప్రస్తుతం కూటమి సర్కార్ మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. ఇందుకు సంబంధించి అభ్యర్థులకు వయో పరిమితిని పెంచేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గారని లోకేశ్ ఆరోపించారు. ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకునేందుకు తమ ప్రభుత్వ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని వెల్లడించారు. ఉపాధ్యాయ సంఘాలతో గత ఐదు నెలలుగా చర్చిస్తూనే ఉన్నామన్నారు. జీవో 117 కు ప్రత్యామ్నాయం చేస్తామన్నారు. ఎక్కడా వేధింపులు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యం అన్నారు. అలాగే పాఠశాలల్లో మరుగుదొడ్ల ఫొటోలు తీయటం ఉపాధ్యాయుల బాధ్యత కాదని ఇప్పటికే తేల్చి చెప్పామన్నారు. ఉపాధ్యాయులపై వైఎస్సార్సీపీ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రంపై చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ ఎడ్యుకేషన్‌లో ఉపాధ్యాయుల్ని భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. గత ప్రభు త్వం ఎలాంటి అధ్యయనం నిర్వహిం చకుండా హై స్కూల్ ప్లస్ అంటూ జూనియర్ కళాశా లలను మార్చిందని మంత్రి లోకేశ్ వ్యాఖ్యా నించారు. ఇంటర్‌కు, పాఠశాల విద్యకూ తేడా ఉందని మంత్రి శాసనసభలో అన్నారు. దీనిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల బరిలో ఉన్న రైల్వే కార్మిక సంఘాలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 15,ప్రభాతవార్త** రానున్న డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ అనంతరం ఎన్నికలలో పోటీ చేస్తున్న కార్మిక సంఘాల వివరాలను,ఆయా కార్మిక సంఘాలకు కేటాయించిన ఎన్నికల గుర్తులను/చిహ్నాలను దక్షిణ మద్య రైల్వే ఎన్నికల అధికారి ఆర్ మోహన్‌రాజా శుక్రవారం వెల్లడించారు. ఈ ఎన్నికల నామినేషన్ల గడువు అక్టోబరు 25తో ముగిసిన విషయం విధితమే. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న కార్మిక సంఘాల వివరాలు వాటికి కేటాయించిన ఎన్నికల గుర్తుల వివరాలు ఇలా వున్నాయి. ఆల్ ఇండియా రైల్వే ట్రాక్ మెయిన్టైనర్ యూనియన్(ఏఐఆర్‌టియు) ఎన్నికల గుర్తు-రైలు మార్గం, దక్షిణ మద్య రైల్వే కార్మిక సంఘ్(డిఎంఆర్‌కెఎస్)ఎన్నికల గుర్తు-కార్మికుని పిడికిలి, ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్(ఐఆర్‌ఎంయు) ఎన్నికల గుర్తు-స్టార్, రైల్ మజ్దూర్ యూనియన్ (ఆర్‌ఎంయు) ఎన్నికల గుర్తు-టైగర్/పులి, దక్షిణ మద్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్(ఎస్‌సిఆర్‌ఇఎస్) ఎన్నికల గుర్తు-రైలింజన్, దక్షిణ మద్య రైల్వే మజ్దూర్ యూనియన్(ఎన్‌సిఆర్‌ఎంయు)ఎన్నికల గుర్తు-జెండాలను పోటీ చేస్తున్న కార్మిక సంఘాలకు కేటాయించినట్లు తెలిపారు.

## ప్రశ్నోత్తరాల సమయానికి ఆలస్యంగా వచ్చిన మంత్రిపై స్పీకరు అసహనం



స్పీకరు అయ్యన్న పాత్రుడు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీకి ఆలస్యంగా వచ్చిన ఒక మంత్రిపై స్పీకర్ అయ్యన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ప్రారంభం అవ్వగానే ప్రశ్నోత్తరాల సమయం ఉంటుంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయా మంత్రులు సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.ఇందు కోసం మంత్రులు విస్తృతమైన కసరత్తే చేస్తుంటారు. వీలైనంతవరకు ముందుగానే అసెంబ్లీకి కూడా వచ్చి తమ ప్రశ్నల కోసం ఎదురు చూస్తుంటారు. ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా బదులిస్తారు.ఒక వేళ మంత్రి రాలేకపోతే,స్పీకరుకు సమాచారం అందించి.,మరో మంత్రితో సమాధానం చెప్పిస్తారు.ఈరోజు ఒక మంత్రి తాను సమాధానం చెప్పాల్సిన సమయానికి అసెంబ్లీకి రాలేదు. దీంతో స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇంతకీ ఎవరా మంత్రి అంటే? సాధారణంగా అసెంబ్లీ ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుంది. ప్రారంభమవగానే ప్రశ్నోత్తరాల సమయాన్ని తీసుకుంటారు. ఆ సమయానికి మంత్రులందరు చేరుకుంటారు. ఈరోజు కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ నాలుగో ప్రశ్నకి సమాధానం చెప్పాల్సి ఉంది. మొదటి మూడు ప్రశ్నలు వాయిదా పడడంతో.. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయానికి మొదటి మూడు ప్రశ్నలు వాయిదా పడ్డాయి. దీంతో నేరుగా నాలుగో ప్రశ్నకే మొదటి సమాధానం చెప్పాల్సిన పరిస్థితి అసెంబ్లీలో ఏర్పడింది. మొదటి మూడు ప్రశ్నలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వేసిన ప్రశ్నలు. వాళ్ళు ఎవరు అసెంబ్లీకి రాకపోవడంతో ఆ ప్రశ్నల్ని స్పీకర్ వాయిదా వేసే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ప్రశ్న వేసిన సభ్యులే రాకపోతే ఇక సమాధానం ఎవరికి చెప్పాలి? దానికి సంబంధించిన క్లారిఫికేషన్ ఎవరికి ఇవ్వాలి? అంటూ స్పీకర్ వాయిదా వేశారు. దీంతో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆరుమిల్లి కార్మిక శాఖ మంత్రికి ఒక ప్రశ్న వేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రశ్న ఆది. అయితే ఆ సమయానికి కార్మిక శాఖ మంత్రి అసెంబ్లీకి చేరుకోలేదు. దీంతో స్పీకర్ చేసేదేం లేక తర్వాత ప్రశ్నకు వెళ్లారు. మంత్రి రాగానే చురకలు మొదటి మూడు ప్రశ్నలు వాయిదా పడ్డ విషయాన్ని తెలుసుకున్న కార్మిక శాఖ మంత్రి హడావిడిగా అసెంబ్లీకి చేరుకున్నారు. అప్పటికే ఆయన ప్రశ్న వాయిదా పడిపోయింది. దీంతో కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు స్పీకర్ అయ్యన్న చురకలు అంటించారు. ప్రశ్నోత్తరాల సమయానికి అసెంబ్లీలో మంత్రి లేకపోవడంతో ప్రశ్నను వాయిదా వేసిన స్పీకర్ అనంతరం వచ్చిన మంత్రిని ప్రశ్నోత్తరాల సమయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. మంత్రులే లేట్‌గా వస్తే ఎలా అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. సకాలంలో వచ్చేందుకు మంత్రులు ప్రయత్నించాలని కోరారు. దీంతో ఆలస్యానికి క్షమాపణ చెప్పిన మంత్రి సుభాష్ తర్వాత తన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

మరో వైపు ఏపీ అసెంబ్లీలో పలువురు మంత్రులు సభా సంప్రదాయం పాటించడం లేదు.సభలో అడుగుపెట్టినప్పుడు., బయటకు వెళ్ళేటప్పుడు ప్రతి సభ్యుడు స్పీకరు నమస్కరించడం సంస్కారంగా ఉంది.సీఎం. డీసీఎం,సీనియర్ మంత్రులే ఈ విధానం పాటిస్తుంటే కొందరు ఎంఎల్ఏ ఈ పద్దతిని పాటించడం లేదు.

## ఆర్టీసి బస్సుల్లో వృద్ధులకు రాయితీ

### మార్గదర్శకాలు జారీ

**విజయవాడ నవంబర్ 15 ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సుల్లో వృద్దుల ప్రయాణానికి రాయితీ టికెట్లు జారీకి పాటించాల్సిన నిబంధనలకు సంబంధించి సిబ్బందికిఏపీఎస్ఆర్టీసీ మార్గదర్శకాలు జారీ చేసింది. అన్నీ జిల్లాల డీపీటీవో, ఈడీలకు ఆర్టీసీ ఆపరేషన్స్ ఈడీ అప్పలరాజు ఆదేశాలు జారీ చేశారు. 60 ఏళ్లు నిండిని వృద్దులకు బస్సుల్లో ప్రయాణానికి టికెట్ ధరలో 25 శాతం రాయితీని ఆర్టీసీ ఎప్పటినుంచో కల్పిస్తోంది. టికెట్లు జారీ చేసే సమయంలో వయసు నిర్దరణ కోసం గుర్తింపు కార్డులు చూపించే విషయమై సిబ్బందికి వృద్దులకు మధ్య బస్సుల్లో వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆధార్‌కార్డు ఒరిజినల్ ఉంటేనే సిబ్బందికి టికెట్లు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఇతర కార్డులను అంగీకరించడం లేదు. ఒరిజినల్ లేనప్పుడు డిజిటల్ కార్డులు చూపించవచ్చని తెలిపినా అవగాహన లేమితో టికెట్లు జారీకి నిరాకరిస్తున్నారు. దీనిపై పలు ప్రాంతాల నుంచి వృద్దులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో రాయితీ టికెట్లు జారీ కోసం పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేస్తూ సిబ్బందికి తాజాగా మరోసారి ఆదేశాలిచ్చింది. వృద్దులు తమ ఆధార్ కార్డు లేదా సీనియర్ సిటిజన్ ఐడీ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడి, పాస్‌పోర్టు , రేషన్ కార్డులో ఏదో ఒకటి చూపించి రాయితీ పొందవచ్చునిస్పష్టం చేసింది. ఒరిజినల్ గుర్తింపు కార్డు లేకపోతే ఫోన్‌లో డిజిటల్ గుర్తింపు కార్డులు చూపించినా రాయితీ టికెట్ జారీ చేయాలని సిబ్బందిని ఆర్టీసీ ఆదేశించింది. ప్రాంతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా అందరికీ, అన్ని బస్సుల్లో వృద్దులకు రాయితీ టికెట్లు ఇవ్వాలని సిబ్బందికి యాజమాన్యం స్పష్టం చేసింది.

## సిబిఐ వలలో మరో రైల్వే చేప

**గుంతకల్లు రైల్వే,నవంబరు 15,ప్రభాతవార్త** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సిబిఐ వలలో రైల్వేకి చెందిన మరో అవినీతి చేప పడింది. వివరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌లోని ఈశాన్య రైల్వే,లక్నో డివిజన్ గోండా రైల్వే స్టేషన్‌లో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రైలు మార్గాల నిర్వహణ విభాగం(పిడబ్ల్యుఐ) సీనియర్ సెక్షన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సీనియర్ సబార్డినేట్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన మెటీరియల్ డిపో నుంచి మెటీరియల్‌ను తరలించేందుకు టన్నుకు రూ.100లు చొప్పున రెండు మాసాల నుండి తరలించిన ఐదువందల టన్నుల రైల్వే మెటీరియల్‌కు గాను రూ.50వేలు లంచం డిమాండ్ చేశారు. రూ.50వేలను ఇవ్వని పక్షంలో ఆపివేయడంతో పాటు,కొనసాగుతున్న టెండర్‌ను రద్దు చేస్తామని బాధిత గుత్తేదారును బెదిరించడంతో సదరు గుత్తేదారు సిబిఐని ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన సిబిఐ అవినీతి నిరోధక బృందం బాధిత గుత్తేదారును లంచం డిమాండ్ చేసిన పట్టుకుని రిమాండ్‌కు పంపారు.

## కల్తీనెయ్యి విచారణకు వచ్చే వారంలో తిరుమలకు సిబిఐ సిట్ టీమ్

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి గతంలో కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో నియామకమైన సిబిఐ సిట్ బృందం రానున్న వారంలోతిరుమలకు వస్తున్నట్లు సమాచారం. దేవదేవుడి దర్శనం తరువాత అంతటి పవిత్రత, ప్రాధాన్యత ఉన్న లడ్డూలను కల్తీనెయ్యితో తయారుచేసి విక్రయించారనేది ప్రస్తుత ప్రభుత్వం ఆరోపణ. ఈ ఆరోపణలతో విచారణకు సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రత్యేక టీమ్ నియామకమైంది. ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేనకుమార్ ఉన్నారు. ఈ బృందం ఈనెల 18వతేదీ టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం తరువాత తిరుపతి,తిరుమలకు చేరుకుంటుంది. దాదాపు వారం.పదిరోజులు ఇక్కడే ఉండి సమగ్ర విచారణ చేయనుంది. విచారణ క్షేత్రస్థాయి నుండి లడ్డూల తయారీ, విక్రయాల వరకు చేపడతారనేది తెలుస్తోంది. రాష్ట్రంలోని గత వైసిపి ప్రభుత్వం, హయాంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు మొత్తం కలసి దేవుని లడ్డూప్రసాదాల తయారీకి నాణ్యతలేని పలురకాల కల్తీనెయ్యి వినియోగించారనే ప్రధాన ఆరోపణలు నెలన్నరరోజుల క్రిందట సంచలనం రేకెత్తించిన విషయం తెలిసిందే. సిబిఐ టీమ్‌లోని అధికారులు ఇక్కడకు చేరుకున్న తరువాత చేపట్టే దర్యాప్తుపై ఇప్పటికే టిటిడి అధికారులు, మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళు విభాగంలో కీలకమైన పూర్వ అధికారులు, ఉన్నతాధికారులను విచారణకు పిలుస్తారనే వాదనలు లేకపోలేదు. మరీ సిబిఐ సిట్ బృందం రాకకుముందే తిరుపతిలో,తిరుమలలో టిటిడి ఉద్యోగుల్లో మళ్ళీ ఆందోళన మొదలైంది. ఈ వ్యవహారం కొలిక్కివస్తే తప్పులు చేసిన వారికి, పాపం పండినట్లేనని ఉద్యోగులు,భక్తులు చర్చించుకుంటున్నారు.

## దక్షిణ భారత న్యాయవాదుల సదస్సుకు హాజరుకండి : సుంకర

### నూతన క్రిమినల్ చట్టాల అమలు నిలిపివేయాలని కోరుతూ ఉద్యమం

### పలు రాష్ట్రాల నుండి విచ్చేస్తున్న న్యాయవాదులు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్త** జులై 1 నుండి కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలిపివేయమని కోరుతూ ఈ నెల 17 ఆదివారం మద్రాసులో జరుగనున్న న్యాయవాదుల సదస్సుకు న్యాయవాదులు హాజరుకావాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియర్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మద్రాసు నగరం లోని తెనియంపేట్ లోని కామరాజర్ హాల్ నందు తమిళనాడు,పుదుచ్చేరి న్యాయవాదుల జెఏసి అధ్వర్యంలో నిర్వహించనున్న దక్షిణ భారత న్యాయవాదుల సదస్సుకు దేశంలోని తమిళనాడు,పుదుచ్చేరి,కేరళ,కర్నాటక రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొంటారని,మన రాష్ట్రం నుండి కూడ న్యాయవాదులు విరివిగా హాజరుకావాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకు వచ్చిన భారతీయ న్యాయ సంహిత,నాగరిక్ సురక్షా సంహి,సాక్షా అధినియం చట్టాలు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే విధంగా ఉన్నాయని, న్యాయ వ్యవస్థలో పోలీస్ యంత్రాంగానికి యథేచ్ఛగా అధికారాలను కల్పిస్తూ,న్యాయ వ్యవస్థకున్న అధికారాలను కుదిస్తూ,న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఈ చట్టాల అమలుకు ప్రజలకు నష్టదాయకం అని దేశ వ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఉద్యమ కార్యాచరణను రూపొందించు కోడానికి, వెంటనే నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలుపుదల చేయాలని డిమాండ్ చశారు.

## తిరుమల సమాచారం

## రాష్ట్ర ప్రజలకు తాతయ్యగుంట గంగమ్మ ఆశీస్సులు ఉండాలి

### - ఆలయంలో వేడుకగా చండీహోమం



**తిరుపతి,నవంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాలకే తలమానికంగా ఉన్న గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ కరుణాకటాక్షాలతో రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆలయ మాజీ ఛైర్మన్ ఆర్‌సి మునికృష్ణ తెలిపారు. కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా గంగమ్మ ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు శాస్త్రోక్తంగా ఛండీహోమం నిర్వహించారు. ఇందుకు తొలుత ఆలయం ఆవరణలో గణపతిపూజ, విశ్వక్సేనారధన, హోమం చేపట్టి మహాపూర్ణాహుతితో ముగించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సంతోషంగా గడపాలని వేడుకున్నారు. అనంతరం గృహస్థభక్తులకుఅమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ ఇఒ జయకుమార్ ,అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో హిమాచల్‌ప్రదేశ్ డిప్యూటీ సిఎం ముఖేశ్‌అగ్నిహోత్రి



**తిరుమల,నవంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** తమ హిమాచల్‌రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు హిమాచల్‌ప్రదేశ్ డిప్యూటీ సిఎం ముఖేశ్‌అగ్నిహోత్రి తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనం తనకెంతోసంతోషం కలిగించిందని అబిప్రాయం వ్యక్తం చేశారు.

## అంతా మంచి జరగాలని వేడుకున్నా

### - శ్రీవారి సేవలో సినీనటుడు విశ్వక్‌సేన్



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు అంతా మంచి జరగాలని, తాను నటిస్తున్న "మెకానిక్‌రాక్స్"చిత్రం విజయవంతంగా పూర్తికావాలని స్వామివారిని వేడుకున్నట్లు సినీనటుడు విశ్వక్‌సేన్ తెలిపారు. తెరకెక్కుతున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కార్తికపున్నమి వెలుగుల్లో గరుడునిపై మలయప్ప



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం పౌర్ణమిఘడియల వేళ పౌర్ణమి వెలుగుల్లో శుక్రవారం రాత్రి మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేషఅలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒలు నెట్టంతులసీవెంకటరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

## టిటిడికి 15 ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు విరాళం

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి దాతలు ,భక్తులు పలు రకాలుగా విరాళాలు అందజేస్తున్నారు. కార్తీకపౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఉదయం తెలంగాణా హైదరాబాద్‌కు చెందిన ఫెరల్ మినరల్స్ మైన్స్‌ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి సి.వెంకటనాగరాజ 15 టివిఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలను విరాళమిచ్చారు. ఈ వాహనాలకు ఉదయం ఆలయం ముందు ప్రత్యేక పూజలు చేసి అనంతరం వాహనాల తాళాలను,రికార్డులను దాత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ వాహనాల విలువ సుమారు 22లక్షలు రూపాయలు ఉంటుందని తెలిపారు. టిటిడి అధికారులు, ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా అవసరమైన సేవలకు ఈ వాహనాలను వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రవాణావిభాగం డిఐ సుబ్రమణ్యం, దాత కుటుంబం పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా మరికొంత మంది ఎపిపిల నియామకాల రద్దు

**విజయవాడ క్రైం,నవంబరు 15,ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ఎపిపిలుగా కొనసాగుతున్న కొంతమంది నియామకాలను రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సిఫార్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మచిలీపట్నం లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు ఎపిపిగా నియామకమైన మురాల లక్ష్మీ వెంకటేష్ బాబు,విజయవాడ,5వ అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న చామర్తి శ్రీరామచంద్రమూర్తి,విజయవాడ 4వ అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు ఎపిపిగా పనిచేస్తున్న సంకా పరమేశ్వరరావు,రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న జి.మాలతి,గుడివాడ లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా వ్యవహరిస్తున్న నీలం బెంజిమన్,అవనిగడ్డ లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న చిట్టిప్రోలు వెంకట కృష్ణ ప్రసాద్,నూజివీడు లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న జంగం దేవదాస్ గాంధి,తిరుపతిలో గంధపు చెక్కల స్మగ్లింగ్ కేసులను విచారించే అదనపు జిల్లా కోర్టుకు ఎపిపిగా నియామకం కాబడ్డ స్పెషల్ పిపి కె.నగేష్ నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**స్కూటర్స్ ఇండియా లిమిటెడ్**
యొక్క రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం ఎగ్జిట్ ఆఫర్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ)
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : L25111UP1972GOI003599
నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్పఖండ్
గోమ్తీ నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్, ఇండియా-226010: టెలిఫోన్ నం: 0522-3119593
వెబ్‌సైట్ : www.scootersindialimited.com, ఇ-మెయిల్ ID : csscooterindia@gmail.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన ("ఎగ్జిట్ ఆఫర్ PA") జారీ చేయబడుతూ తెలియచేయునది ఏమనగా, స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ ("కంపెనీ") BSE లిమిటెడ్ ("BSE") నుండి తనంతటానుగా డిలిస్టింగ్‌కు సంబంధించిన 2024, ఆగస్టు 17న మొదట్లో జారీచేసిన ప్రకటనకు కొనసాగింపుగా డిలిస్టింగ్ ఆఫర్ అనంతరం కూడా ఈక్విటీ షేర్‌లు కలిగి వుండి కొనసాగించే మరియు SEBI చే ("ఎగ్జిట్ విండో") చే జూన్ 20,2024 నుండి జూన్ 19, 2026కు లేదా అటువంటి మొదట్లోని తేదీ అనుమతి పొందిన, ఈక్విటీ షేర్ (ఎగ్జిట్ ధర) ఒక్కంటికి రూ.31.78/- యొక్క ఎగ్జిట్‌ధర వద్ద ఎక్వైరర్‌కు, వారి ఈక్విటీ షేర్‌లు ఇచ్చే కోర్కెగల మిగిలివున్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు ("రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లు")కు ఇవ్వబడుతున్న ఎగ్జిట్ ఆఫర్ గురించి తెలియచేయడానికి ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, 16-11-2024న రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లకు పంపబడుతున్నది. ఎక్వైరర్ నుండి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం స్వీకరించిన సంబంధిత కేలండర్ నెల ముగింపు రోజు నుండి 10 పని రోజులలో ("నెలవారీ చెల్లింపు సైకిల్") నెలవారీ ప్రాతిపదికపై, వారు చెల్లింపు చేయవలసి వుంది.
కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.scootersindialimited.com వద్ద, రిజిస్ట్రార్ యొక్క వెబ్‌సైట్ www.skylinerta.com వద్ద మరియు మేనేజర్ యొక్క వెబ్‌సైట్ www.corporateprofessionals.com కు లేదా క్రింద ఇవ్వబడిన లింక్ స్కాన్ వలన దయచేసి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, అందుబాటులో పొందవలసినదిగా ఇందుమూలముగా ప్రకటించడమైనది.

(ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

ప్రదేశం : లక్నో
తేదీ : 16.11.2024

ఎక్వైరర్ తరపున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత సంతకందారులు)

వార్త

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు క్షమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.

-షేక్స్పియర్


# ఈ సంపదకు అర్థం 'వ్యర్థా'లేనా!

చెత్త నుంచి సంపద సృష్టిస్తానని ఎవరేనా అంటే అదోలా చూస్తాం. అది సాధ్యమో అసాధ్యమో తెలుసుకోకుండా ఎద్దేవా చేసేస్తాం. ఇదేదో ఎవరికీ తెలియని రసాయనిక ప్రక్రియ ఏమీ కాదు. ఇందులో మాయామర్మం ఏమీలేదు.కానీ అందులో దాగి ఉన్న తత్వమేమిటో తెలియాలి. స్వచ్ఛభారత్ నేపథ్యంలో వ్యర్థాల నిర్వహణలో ఇప్పటికే కొత్త కొత్త అలవాట్లు ఆలోచనలతో మంచి ఆదాయం సమకూరుతోందంటే ఆశ్చర్యమే మరి. దేశంలో విసర్జన వ్యర్థాలపై ఈయేడాది కేంద్రప్రభుత్వం రూ.650 కోట్లు ఆర్జించింది. నిజానికి మన దేశమే ప్రపంచంలో అతిపెద్ద ఇ-వేస్ట్ ఉత్పత్తిదారు.సాధారణంగా చెత్తనుంచి విద్యుత్ తీయగలుగుతామన్న మూడు దశాబ్దాలనాడు ఏలికలు చెప్పిన మాటలు ఇప్పుడు నిజమయ్యాయి. సంపద సృష్టించడమంటే ఇలాగే. ఫలానా విధంగానే అని లేదు. ఏదో విధంగా రోడ్లపై, కార్యాలయాల్లో, ఫ్యాక్టరీలో ఉన్న 'చెత్త'ను అక్కడలేకుండా చేయాలి. గత పదేళ్లుగా స్వచ్ఛభారత్ మిషన్ బాగా పనిచేస్తూ వ్యర్థాల నిర్వహణలో సమగ్ర యాజమాన్య విధానాలు పాటించే విధంగా చేయడం వల్ల అటు శుభ్రత, ఇటు రాబడి ఉభయతార కంగా ప్రభుత్వ ఖజానాకు చేరుతోంది.శుభ్రత వలన కలిగే ఆరోగ్యంఎంతో గొప్పది, అలాగే ఆదాయమూను. పరిశుభ్రత పాటించే కార్యక్రమంలో భాగంగా నిన్న మొన్నటివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'చెత్త' మీద 'పన్ను' వేసి ప్రజల శాపనార్థాలకు లోనైంది. 'చెత్త'నుంచి సంపాదనే ధ్యేయంగా ఉన్న మధ్య కొత్తగా గద్దెనెక్కిన పాలకులు ఈ కార్యక్రమాన్ని 'పన్ను' రద్దు చేయడం ద్వారా చెత్త సేకరణ, పేరుకుపోయిన చెత్తపట్ల చిరాకుపడే పరిస్థితి నుంచి జనాన్ని కాపాడారు. కేంద్రప్రభుత్వమే కాదు కొన్ని ప్రైవేట్ సంస్థలు కూడా 'చెత్త'ను అమ్ముకోవడం ద్వారా ఆదాయం సాధించాయి. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి కేంద్రప్రభుత్వం వద్ద ఎక్స్టెండెడ్ ప్రొడ్యూసర్ లయబిలిటీ విధానాన్ని అమలు చేస్తోంది. ప్లాస్టిక్‌తోపాటు శహరీ వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాలు, వాణిజ్య వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలు, ఔషధ వ్యర్థాలు కూడా వినియోగదారునికి ఆదాయాన్నిస్తాయి. ఈ వ్యర్థాలలో ప్లాస్టిక్ లోహాలు, కాథోడ్ రేట్యూబ్స్ ప్రింటెడ్ కేబుల్స్, సర్క్యూట్ బోర్డులు ఉంటాయి. 'చెత్త' అనగానే అదేదో ఉపయోగం లేని మాటలా అనిపిస్తుంది. కానీ దేశ జనాభాకు అదెంత మేలు చేస్తుందన్నదీ అర్థం చేసుకోకపోతే ఇక తిప్పలే. భారతదేశంలో 2020 నుంచి 2023 వరకు ప్రతిరోజూ 3.5 మిలియన్ టన్నుల ఘన వ్యర్థాలు పేరుకుపోతున్నట్లు నమోదైంది. ప్లాస్టిక్ ఉత్పత్తి చేసే కంపెనీలు, వాటి సేకరణ, రీసైక్లింగ్ బాధ్యతను చేపడ్తాయి. ఈ ప్రక్రియ జరిపే సంస్థలనుంచి ప్రభుత్వానికి ఫీజుల రూపంలో ఆదాయం, పునర్వినియోగ వ్యర్థాల నుంచి శక్తిఉత్పత్తి కేంద్రాలు కూడా తయారవుతాయి. శహరీ వ్యర్థాల నిర్వహణలో కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటా సొమ్మునువారే వినియోగించుకుంటారు. యేటా 2.5 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తిఅయితే అంటే దానిపైనే పదివేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా.కానీఇప్పుడు ఘనవ్యర్థాలు బాగా పెరిగినందున వాటిపై రాబడి కూడా పెరిగింది. పునర్వినియోగ వ్యర్థాలు కూడా చెప్పుకోదగిన రాబడినం దిస్తున్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో నాలుగు వేల కోట్ల రూపాయలు ఆర్జించారు. ఆ యేటికాయేడు ఈ రాబడి పెరుగుతూనే ఉంది.ఇక శహరీ వ్యర్థాల నిర్వహణలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఏటా 50 మిలియన్ టన్నుల వ్యర్థాలు పేరుకుపోతాయి.నగరాల నుండి సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త చాలా చోట్ల ప్రజలు విడిగా తీయడంతో శ్రద్ధవహించకపోవడం వలన కొంతభాగంకుళ్లిపోయి మట్టిలో కలిసిపోతుంది. అయినా ఇలాంటి మునిసిపల్ వ్యర్థాలు కూడా ఆయాసంస్థలకు ఆదాయాన్నితెచ్చిపెడుతున్నాయి. ఉపయోగం లేక బయటపడేసిన ఎలక్ట్రానిక్ పరికరాలు 'ఇ' వ్యర్థాలవలన సమకూరే రాబడికూడా చెప్పుకోదగినదే. అయితే సూక్ష్మరూపంలో ఉండే విషపూరిత పదార్థాలు పర్యావరణ ముప్పును కలిగిస్తాయి. వాటి విషయంలో అప్రమత్తం అవసరం. గ్లోబల్ ఈ-వేస్ట్ 2024 మానిటర్ ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా 6.2 కోట్ల టన్నుల ఇ-వ్యర్థాలు ఉత్పత్తయ్యాయి. 2030 నాటికి 32శాతంమేరకు పెరిగి 8.2కోట్ల టన్నులకు చేరుతుంది. కాగా సగటున ప్రతి యేటా 25 లక్షల టన్నులు పెరుగుతున్నట్లు గుర్తించాలి.ఇలా వ్యర్థాలు ఎంత పెరిగితే అంత ఆదాయం సమకూరినట్లే. 2030 నాటికి దేశంలో ఇ-వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్ రేట్లను 60శాతానికి తీసుకురాగలిగితేనే మానవ ఆరోగ్యసూచీ ప్రయోజనాలుకలుగుతాయి. నిజంగా ఈ వ్యర్థాలన్నీ మానవాళి ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరం, పర్యావరణానికీ ముప్పే. చెత్త మీద పన్నుతొలగింపు 'చెత్త నిర్వహణలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తే 'చెత్త' మీద వచ్చే ఆదాయం మరింత పెరుగుతుంది. స్క్రాప్‌ల విక్రయం ద్వారా కేంద్ర ప్రభుత్వం భారీగా రాబడి పొందగలుగుతోందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌మాటల్లో తెలుస్తోంది.గత మూడేళ్లలో శహరీ స్క్రాప్‌వలన కేంద్రం 2,364 కోట్లు ఆర్జించింది. ఆదాయం పెరుగుతోందని ఈ-వ్యర్థాలను పెరిగే స్థాయిని అదుపుచేయాల్సిన అవసరముంది. ఈ-వ్యర్థాల విషయంలో మహారాష్ట్ర,తమిళనాడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. వ్యర్థాల సేకరణలో ఇప్పుడున్న పద్ధతుల్లో మంచి చెడులను విశ్లేషించుకొని సాధారణ చెత్త శుద్ధికి జాతీయ కాలుష్యమండలి సూచించే పద్ధతులను పాటిస్తే 'స్వచ్ఛభారత్' లక్ష్యం నెరవేరుతుంది.



మననం చేయకుండా చదవడం, జీర్ణశక్తికి మించి తినడం లాంటిది.

ఆల్బన్ బెర్గ్



శారీరకంగా కానీ, మానసికంగా కానీ, నైతికంగా కానీ ఆధ్యాత్మికంగా కానీ ఏవిధంగా కూడా బలహీనత పనికిరాదు.

సోక్రటీస్

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన

**భిక్షాటన ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటివ్వకుండా అవి త్యాగం చేయగలిగితే అంతకుమించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. విధివంచనకు గురై, అంగవికలురై మరో పనిచేయలేక పొట్టగడవక, నా అనేవారు లేక మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గుచూపుతున్న వారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వారికి అంతో ఇంతో చేయూతనిచ్చి సాయం చేయవచ్చు. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవునిగా చేతనైనంత సాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దాన్ని ఆసరాగా తీసుకుని కాళ్లూ చేతులూ అన్నీ సక్రమంగా ఉన్నా పనిచేసేశక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంత, వరకూ సమంజసం?**

దామెర్ల సాయిబాబ

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపు ఆజ్ఞలుండవు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతున్నదేమోననిపిస్తున్నది. యజమానులు లేని సమయంలో వారి పిల్లలను తీసుకుపోయి వారిని చూపి భిక్షాటన చేస్తున్న సందర్భం పలువురిని కలిచివేస్తున్నది.ఈ సమాజం ఎటు వైపు పయనిస్తున్నది. చివరకు ఎటు దారితీస్తున్నది? తదితర అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం భిక్షాటన చేయించేందుకే కిడ్నాప్‌లు కూడా జరుగుతున్నాయి. ఇలా చిన్న పిల్లలను కిడ్నాప్ చేస్తూ పట్టుబడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పరాయి పిల్లలను తీసుకువెళ్లి వారిని చూపి భిక్షాటన చేసే సంఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి.భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులు కావడంతో వారి ఏడాది వయసున్న బాబును ఇంటివద్ద పనిమనిషికి అప్పగించి కార్యాలయానికి వెళితే ఆ పనిమనిషి ఆ బాబును తీసుకువెళ్లి రైల్వేస్టేషన్ వద్ద చాపవేసి పడుకోబెట్టి భిక్షాటన చేసిన సంఘటన చర్చనీయాంశం అయింది. ఆ పనిమనిషిని గుర్తించిన పసికందు తండ్రి స్నేహితుడు ఫోన్ చేయడంతో మొత్తం సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇలాంటి నేరాలెన్నో పోలీసుల దృష్టికి వెళ్లడంలేదు. వెళ్లినా ఏదో నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారు.మరొక పక్క దేశంలో ఏటా వేలాది మంది చిన్న పిల్లలు అదృశ్యమౌతున్నారు. అన్నెంపున్నెం ఎరుగని పసిబాలలతో భిక్షాటన చేయించే కార్యక్రమం తెలుగురాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా పెరిగిపోతున్నది. భిక్షాటనే వృత్తిగా జీవించేవారి సంఖ్య పెరుగుతున్నది. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు విషయంలోనే పట్టించుకోవడంలేదు. భిక్షాటనకు మించి లాభసాటిగా ఉండే వృత్తి వ్యాపారం మరొకటి లేదనే చెప్పవచ్చు. ఎందుకంటే పెట్టుబడి ఉండదు. నష్టాలు వచ్చే అవకాశం లేదు. సర్వకాల సర్వావస్థలయందు వృత్తి ఆగే పరిస్థితి రాదు. అందుకే ఈ వృత్తిలోనికి దిగిన వారెవరయినా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం ఇష్టపడరు. కాకపోతే భిక్షాటన ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటివ్వకుండా అవి త్యాగం చేయగలిగితే అంతకు మించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. విధివంచనకు గురై, అంగవికలురై మరో పనిచేయలేక పొట్టగడవక, నా అనేవారు లేక మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గుచూపుతున్న వారి పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. వారికి అంతో ఇంతో చేయూతనిచ్చి సాయం చేయవచ్చు. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవునిగా చేతనైనంత సాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దాన్ని ఆసరాగా తీసుకుని కాళ్లూ చేతులూ అన్నీ సక్రమంగా ఉన్నా పనిచేసేశక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంత వరకూ సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేసారు. చిన్నపిల్లలను సైతం ఈ వృత్తిలోనికిదించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే ఎంతవరకూ వెళ్లిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా అడ్డుక్కుతినే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రదేశాల్లో తాము తప్ప మరొకరు అడుక్కోకూడదని నిషేధం విధిస్తున్నారు. దీనితో భిక్షగాళ్ల గ్రూపుల మధ్య తగాదాలు, ఈ వివాదాలు పోలీసు స్టేషన్ల వరకు వెళ్లిన సందర్భాలున్నాయి. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ప్రార్థనా మందిర ప్రాంగణాలు ఒక్కచోట అనేమిటి అడుక్కోడానికి వీలైన ప్రతిచోటా వీరితో నిండిపోతున్నాయి. చౌరస్తాల్లో ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. ముందు వెనకా చూడకుండా ఒక్కసారిగా వాహనాలకు అడ్డుపడుతున్నారు.

## ఒక్క మాట

కదులుతున్న వాహనాల్లో చేతులు చాస్తున్నారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కొన్ని చోట్లపోలీసులు బలవంతంగా పారదోలినా మరుసటిరోజు మళ్లీ అక్కడే ప్రత్యక్షం అవుతున్నారు.వీటివెనుక పెద్ద ముఠాలున్నాయనే వార్తఆందోళన కలిగిస్తున్నది. తీవ్ర కరవుతో అన్నానికి జరక్క అల్లాడుతున్న రాష్ట్రాలలోని దుర్భిక్ష ప్రాంతాలకు ఆ ముఠాలు వెళ్లి తల్లిదండ్రులకు అంతో ఇంతో ముట్టచెప్పి పదేళ్లలోపు పిల్లల్ని తీసుకువస్తున్నారు.వారికి చింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వ్యాన్‌లో అడుక్కుతినే కూడళ్ల వద్దకు తీసుకెళ్లి దింపుతున్నారు. మళ్లీ సాయంత్రం వారిని బసకు తీసుకువెళ్లడం ఆ ముఠాలకు నిత్యకృత్యంగా మారింది. ఇందులో కొందరు దొంగతనాలకు, దోపిడీలకు అలవాటుపడి నేరస్తులుగా మారిపోతున్నారు. దేశంలో మొత్తం దాదాపు 817 జువెనైల్ హోంలు ఉన్నాయి. జాతీయ నేరగణాంకాల సంస్థల లెక్కల ప్రకారం 2021లో దేశవ్యాప్తంగా 31 వేల మందికిపైగా బాల నేరస్తులతో ఆ హోంలు కిక్కిరిసిపోయాయి. పెరుగుతున్న బాలనేరస్తులకు జువెనైల్ హోంలు ఏమాత్రం సరిపోవడంలేదు. బాలనేరస్తుల సంఖ్య ఏటా ఐదారుశాతం పెరిగిపోతున్నట్లు అధికార లెక్కలే చెబుతున్నాయి. మొత్తం మీద నగరాల్లో భిక్షాటన చేసేవారి సంఖ్య విస్తరిస్తున్నదనే చెప్పవచ్చు.అయితే విదేశీ ప్రముఖులు నగరాలకు వచ్చినప్పుడు వీరివల్ల ఇబ్బందులు ఎదురవుతాయని తాత్కాలికంగా దూరప్రాంతాలకు తరలిస్తున్నారు.గతంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ హైదరాబాద్ నగరానికి వచ్చినప్పుడు ముందుజాగ్రత్త చర్యలుగా చిన్నపిల్లలతోసహా యాచకులందరినీ నగరానికి దూరంగా తరలించారు. ఆ తర్వాత జార్జిబుష్ మనదేశంలో పర్యటించినప్పుడు అధికారికంగా ప్రకటించకపోయినా అదే విధానం అవలంభించారు. ఎప్పుడు విదేశాల నుంచి ప్రముఖులు వచ్చినా ఈ తంతు తప్పడం లేదు. అయితే ఇది ఎక్కువశాతం నగరాలకే పరిమితం అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ఈసమస్య అంతగాలేదు. కాళ్లు చేతులు సక్రమంగా ఉండి అడుక్కుతినేందుకు సంసిద్ధులైతే గ్రామస్తులు అంగీకరించరు. పైగా అటువంటి ప్రయత్నాలు ఎవరైనా చేస్తే నిరుత్సాహపరచడమే కాదు మందలిస్తారు. ఒకరకంగా చెప్పాలంటే సంఘబహిష్కరణ లాంటివి చేయడానికి కూడా వెనుకాడరు. అందుకే ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదు రైనా ప్రాణత్యాగానికైనా సిద్ధపడతారు కానీ గ్రామాల్లో యాచనకు వెళ్లేందుకు ఇష్టపడరు. ఇక నగరాల్లో మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఈ వృత్తిద్వారా లక్ష లాదిరూపాయలు సంపాదించేవారుకూడా ఉన్నారు.మంచి కుటుంబాల్లోని వారుసైతం కుటుంబ సభ్యుల మీద ఆగ్రహంతో ఇల్లువదిలి వచ్చి బతుకు దుర్భరమై ఆకలి బాధలు భరించలేక తిరిగి ఇంటికివెళ్లలేక, బల వంతంగా యాచనకు అలవాటుపడి ఆ తర్వాత దాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు ఇతర రాష్ట్రాల నుంచి యాచకులు చేరుకుంటున్నారు. ఆ మధ్య హైదరాబాద్‌లో సర్వే జరిపితే జార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలనుంచి కేవలం ఆరునెలల కాలంలో ఆరేడు వేల మంది తరలివచ్చినట్లు బయటపడింది. అంతపెద్ద ఎత్తున ఎందుకు తరలివస్తున్నారంటే ఆ రాష్ట్రాల్లో భిక్షాటన అంత లాభదాయకంగా లేదని, తెలుగు రాష్ట్రాల్లో ప్రజల ఔదార్యం దానగుణం ఎన్నదగినవని యాచకులే మన పోలీసుల అధికారు లకు ఎన్నోసార్లు చెప్పారు. దీనితో కర్ణాటక ,మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలులోఉంది. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈచట్టం లేదని కాదు. ఏనాటి నుంచో అమలు చేస్తున్నట్లు చెపుతున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి.1970నుంచి ఆ కోణం లో అడుగులు వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేసింది. 1977లో జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. (ఏపియాక్ట్ నెంబరు 12ఆఫ్1977).చట్టం అయితే చేసారు కాని అమలు చేసే విషయాన్ని విస్మరించారు. రాష్ట్రహైకోర్టు కూడా ఈ విషయంలో జోక్యంచేసుకుని ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. రాష్ట్రప్రభుత్వప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి ఆరుమాసాలకు ఒకసారి చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమైయ్యాయి.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.పొరుగురాష్ట్రాలు చట్టాలను అమలు చేస్తుండటంతో పెద్దఎత్తున యాచకులు తరలివస్తున్నారు. పిల్లల్ని బలవంతంగా అంగవికలురుగా మార్చి యాచకవృత్తిలోకి దించుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నేరాలు పెరిగేఅవకాశాలు కనిపిస్తున్నాయి.అవసరమనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టంచేసి అమలుచేసేందుకు శ్రీకారం చుట్టారు. అలాగే మరోదారి లేక యాచకులైన వారి సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవాల్సిన అవసరముంది. ●

# నదుల కాలుష్యం భవిష్యత్తు తరాలకు ప్రమాదం

రాగిఫాని బ్రహ్మచారి

భారతదేశం సహజ వారసత్వంలో చాలా గొప్పది. ఇది అందమైన ప్రకృతి దృశ్యాలు, పర్వతాలు, కొండలు నీటి వనరులను కలిగిఉంది. నదులు మన దేశంలో అత్యంత ముఖ్యమైన నీటి వనరులలో ఒకటి. కొన్ని ప్రధాన నదులలో బ్రహ్మపుత్ర, గంగ, నర్మద, కావేరి, గోదావరి, కృష్ణ, సబర్మతి మొదలైనవి ఉన్నాయి. నదులు భారతీయుల జీవితంలో చాలా ముఖ్యమైన పాత్రపోషిస్తాయి.భారతదేశంలోని అనేక నగరాలు నదిఒడ్డున ఉన్నాయి. నీటిపారుదల, రవాణా, తాగునీరు మొదలైన వాటికి ఇవి సహాయపడతాయి. మనకు తెలిసినట్లుగా, మానవ నివాసం ఉన్నచోట, గందరగోళం ఉండాలి. మనుషులు సృష్టించే వ్యర్థాలు అన్నీ ఈ నదుల్లోకి పోవడం వల్ల నదుల కాలుష్యం ఏర్పడుతుంది. సాంకేతికత రావడంతో పాటు పారిశ్రామిక పరిణామంతో అనేక పరిశ్రమలు వచ్చాయి. ఈ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలన్నింటినీ నదుల్లోకి వదులుతున్నారు. క్రమంగా ఈ వ్యర్థాల తీవ్రత పెరగడం మొదలైంది. కాలుష్య కారకాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నదుల్లోకి చేరాయి. ఇది భారతదేశంలో నదుల కాలుష్యం దృశ్యాన్ని తీవ్రతరం చేసింది. రసాయన వ్యర్థాలలో భారీలోహాలు, రేడియోధార్మిక వ్యర్థాలు, ప్లాస్టిక్‌లు, ఆయిల్ ట్యాంకర్ చిందులు మొదలైనవి ఉన్నాయి. రసాయన వ్యర్థాల ప్రభావాలు చాలా ప్రమాదకరమైనవి. నది కాలుష్య కారకాలను ప్రధానంగా సహజ సూక్ష్మక్రిములు,మానవ నిర్మిత రసాయనాలుగా వర్గీకరించవచ్చు. ప్రాథమికంగా వివిధ వ్యాధులకు కారణమయ్యే జీవులు, మృత దేహాలు మొదలైనవాటిని కలిగి ఉంటాయి. మృతదేహాలను ఎటువంటి ఆలోచన లేకుండా నదుల్లోకి విసిరివేస్తారు. ఇది నదీకాలుష్యానికి దారితీస్తుంది.మురుగు, మలమూత్రాలను బహిరంగంగానే నీటిలోకి వదులుతున్నారు. మురుగు నుండి వచ్చే సూక్ష్మజీవుల కాలుష్యాలు తరచుగా అంటువ్యాధులకు దారితీస్తాయి,ఇవి త్రాగునీటి ద్వారా జల జీవులకు భూసంబంధమైన జీవులకుసోకుతాయి. రసాయనాలు వివిధ కర్మాగారాలు, పరిశ్రమలు మొదలైన వాటి నుండి విడుదలయ్యే కాలుష్య కారకాలను కలిగి ఉంటాయి. ఈ వ్యర్థాలను నదుల్లోకి విడుదల చేయడానికి ముందు వాటిని సరిగ్గా శుద్ధిచేయకపోవడం వలన వాటిని కలుషితం చేస్తుంది. ఒక సర్వేప్రకారం, భారతదేశంలో అత్యంత కలుషితమైన నదులలో గంగా, యమునా సబర్మతి ఉన్నాయి. ఈ నదీతీరాలు దేశంలోని అత్యంత అభివృద్ధి చెందిన కొన్ని నగరాలకు నిలయంగా ఉన్నాయి. గంగానదిలో కాలుష్యం ఎక్కువగా గృహవ్యర్థాల కారణంగా ఉంది. ఈపవిత్ర నదిలో అనేక మతపరమైన ఆచారాలు నిర్వహించబడుతున్నాయి. సామూహిక స్నానం ఆచారాలు కాలుష్యానికి చాలాదోహదం చేస్తాయి. అంతేకాకుండా, గృహవ్యవసాయ వ్యర్థాలు కూడా చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. మరోవైపు యమునా నదిలో పారిశ్రామికవ్యర్థాలు ఎక్కువగా పారుతున్నాయి. హర్యానాలో, ఇది పురుగుమందులు వ్యవసాయ వ్యర్థాలతో కలుషితమవుతుంది. కానీ అది ఢిల్లీలోకి ప్రవేశించినప్పుడు, ఇది పారిశ్రామిక చెత్త పారవేసే కాలువగా మారుతుంది.

నదుల కాలుష్య నివారణకు వివిధ చర్యలు తీసుకోవచ్చు. ముందుగా, ఈ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. నీటి కాలుష్యంప్రమాదకర ప్రభావాలను అర్థం చేసుకోకపోతే, వారు దానిని నిరోధించడానికి శ్రద్ధ చూపరు. సరైన మురుగునీటి వ్యవస్థను నిర్మించాలి. నేటి సమాజంలో సరైనవ్యర్థాల నిర్వహణ అత్యంత ముఖ్యమైనది. పారిశ్రామిక వ్యర్థాలను నదుల్లోకి వదిలే ముందు వాటిని శుద్ధి చేయాలి. నదుల కాలుష్యానికి సంబంధించి కఠినమైన నిబంధనలు రూపొందించాలి. అంతేకాకుండా నిబంధనలను కూడా అమలు చేయాలి. మానవ జాతి మనుగడకు అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైనది. మరెవరి కోసం కాకపోయినా కనీసం మన స్వార్థం కోసం అయినా నదులను కలుషితం కాకుండా కాపాడుకోవాలి. బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండి మన నదులను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరంఉంది. కృష్ణానది ఉపనది మూసీ నది, అనంతగిరి కొండల్లో జన్మించి పారుకుంటూ మహానగరం హైదరాబాద్ చేరుకోగానే పూర్తికాలుష్యమయం అవుతుంది.ఈ మూసీనే ఒకప్పుడు పట్నంకు త్రాగునీరు,నేడు విషంగా మారిపోయింది, పట్టణానికి మొత్తం పరిశ్రమలకుసంబంధించి వ్యర్థాలు, గృహాలలోని వ్యర్థాలు, అని మూసీలోనే వదులుతున్నారు. రసాయనాలు కలిసిన నీరు పూర్తిగా కాలుష్యం గామారి ఒక్క హైదరాబాద్ మాత్రమే కాకుండా మూసీ పారుతున్న ప్రతీప్రాంతానికి శాపంగా మారుతోంది. ఇట్టి తరుణంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపడు తున్న మూసీనది ప్రక్షాళన అభినందించదగిన విషయం. ●

# ప్రజావాక్కు



### వ్యర్థ ప్రేలాపనలు సిగ్గుచేటు!

అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడానికి మొహంచాటేసిన పులివెందుల శాసనసభ్యులు వైఎస్ జగన్, నన్ను డిస్క్వాలిఫై చేస్తారా,రండి చూసుకుందాం అంటూ సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉంది.ప్రజలుఆయనను తమ ప్రతినిధిగా ఎందుకు ఎన్నుకున్నారో కూడా స్పృహ లేకుండా ఈ విధంగా మాట్లాడటం సదరు శాసనసభ్యునికి సిగ్గనిపించడం లేదా?ఒక ప్రతినిధిగా వారికి న్యాయం చేయనప్పుడు ఇంకా ప్రతినిధిగా కొనసాగడం ఎందుకు? వారిలో ప్రజాస్వామ్యస్ఫూర్తి కొరవడింది అని చెప్పడానికి ఇంతకంటే ఏమికావాలి? అయిదు సంవత్సరాలు పరదాల చాటున పాలన సాగించారు. ఇప్పుడు కాలు గడప దాటడం లేదు! అంతమాత్రానికే సవాళ్లు ఎందుకు?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### జైలు భయం లేని రాజకీయులు

ఏ తప్పు చేసినా చేయక పోయినా పోలీసులు స్టేషనుకు రమ్మంటేగుండె దడదడలాడుతుంది.అరెస్టు చేస్తే యింటిల్లపాది భయభ్రాంతులకు గురి అవుతారు. ప్రభుత్వోద్యోగులు ఏప్రబల కారణం లేకుండా అరెస్టయితే వారి ఉద్యోగాలు ఊడతాయి.అవమానం భరించలేక సమాజంలో బ్రతకలేక ఆత్మహత్యలు చేసుకున్నవారున్నారు.కానీరాజకీయ నాయకులు దమ్ముంటే తమను అరెస్టు చేయమంటున్నారు. అరెస్టయితే వారి పరపతి పెరుగుతుంది. ఎన్నికల్లో గెలుస్తారు. మంత్రి పదవులను చేపట్టగలరు. వీరికి జైలు జీవితం మరింత గౌరవాన్ని తెచ్చిపెడుతుంది. ఇదే సామాన్యులకు రాజకీయులకు ఉన్న తేడా.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### రిటైర్మెంట్ పై ప్రభుత్వం నిర్ణయం ప్రకటించాలి

ఏ.పి. మోడల్‌స్కూల్స్ రెగ్యులర్ టీచర్స్ , ప్రిన్సిపల్స్ కు రిటైర్మెంట్‌వయస్సు ను60ఏళ్లనుంచి 62ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసు కుని010హెడ్ ఆఫ్‌ఎకౌంటు పద్ధతిలో జీతాలు అందిస్తు న్నందున,మోడల్ స్కూల్ రెగ్యులర్‌టీచింగ్ స్టాఫ్‌కు జిల్లా పరిషత్ సిబ్బందికి అందించే అన్ని రకాల సర్వీస్ ప్రయోజనాలు కూడా కల్పించబడాలని ప్రభుత్వ ఉత్తర్వులు జీవోఎంఎస్ 23లో స్పష్టం చేసింది.

-పి.రాజు, శ్రీకాకుళం

### గుట్ట బోర్డుపై పునరాలోచించాలి

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డియాదాద్రిని తిరిగి యాదగిరి గుట్టగా పేర్కొంటూ హుకుంజారీచేశారు. ఇది మంచి నిర్ణయం. కానీ అయన గుట్టలో కూడా టీటీడీ తరహాలో బోర్డును నెల కొల్పుతామని తెలిపారు.ఇది కొంతవరకు ఆలోచించాల్సిన విషయం. ఇక్కడ బోర్డు పెడితే అందులో రాజకీయాలకు పార్టీలకు చోటీవ్వాలి. బోర్డు పాలన అందులో అవకతవకలు ఎన్నో ఉంటాయి. మళ్ళీ ఇక్కడ వీఐపీ దర్శనం మొదలు అవుతుంది. రేకమండేషన్లు పుట్టుకొస్తాయి. బోర్డు దాని నిర్వహణ ఎన్నికలు ఇవన్నీ వ్యయంతో కూడిన పనులు. కావునా ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచించాలి. భక్తుల నిర్ణయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### భారత్‌పై అమెరికా ప్రభావం

డెమొక్రటిక్ పార్టీ స్వయంకృతాపరధాన్ని సొమ్ము చేసుకొని డోనాల్డ్ ట్రంప్ గెలిచాడని అనిపిస్తుంది. డెమొక్రటిక్ పార్టీ శ్రామిక వర్గజనాన్నిపట్టించుకోవడం మానేసిందేమోఅనే భావన కలుగుతోంది.ఈ సారి అమెరికన్ ఓటింగ్ విధానం చూస్తే ప్రొటెక్టివ్ వే ఆఫ్ ఓటింగ్ అనేది జరిగిందనేది సుస్పష్టం అవుతే ఈ ఓటింగ్ సరళిలో వారు తమ ఉద్యోగాల గురించి తమ పేదరికంగురించి మాట్లాడినారు.భారత్‌లో మొన్న జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బీహార్ మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో విపక్ష కూటమి వాళ్లు ఎక్కువ సీట్లు గెలుచుకోవడానికి కారణం ప్రజలు నిత్యావసరాల ధరల పెరుగుదల గురించి పిల్లలకు ఉద్యోగాలు గురించే అడిగారు కాబట్టే విపక్ష కూటమి ఎక్కువ సీట్లు గెలుచుకోవడానికి కారణమయింది.

-భారత అవినాష్, జనగామ

### ప్రజారవాణాని ఉపయోగించుకోవాలి

బెంగళూరు ట్రాఫిక్‌రద్దీ గురించి అందరికి తెలిసిందే. ఒక్కోసారి గంటల తరబడి ట్రాఫిక్‌లో ఉండిపోవలసి వస్తుంది. సమయం వృధాతోపాటు, కాలుష్యం కూడా పెరిగిపోతుంది. ఈ మధ్య ట్రాఫిక్‌లో ఇరుక్కున్న కొందరు తమవాహనాలను అక్కడే వదిలేసి ఆఫీసులకి వెళ్లిన సంఘటనలని మనం చూసాం. ఎన్నో ప్రయోగాల పిమ్మట అధికారులుట్రాఫిక్ విభాగం వారు కనీసం వారానికి ఒకసారి అయినా సొంతవాహనాలకి బదులు ప్రజారవాణాని ఉపయోగించాలని బెంగళూరువాసులకి సూచిస్తున్నారు. దీనివల్లకొంతవరకైనా కాలుష్యాన్ని,రద్దీని నివారించవచ్చు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మన విఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మృత్యుఘంటికలు మోగిస్తున్న రహదారులు

బి.మధుసూదన్ రెడ్డి

రోడ్డు ప్రయాణాలు ప్రమాదకరంగా, ప్రాణాంతకంగా మారుతూ మృత్యుఘంటికలు మోగిస్తున్నాయి. బయటకు వెళితే ఇంటికి సురక్షితంగా చేరతామనే గ్యారంటీ ఉండడం లేదు. మనం ఏ తప్పు చేయకపోయినా ఎదుటి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తున్నది. రోడ్డు ప్రమాదాల గూర్చి వార్తల్లో వినని లేదా పత్రికల్లో చదవని రోజులేదంటే అతిశయోక్తి లేదు. రోడ్డు ప్రయాణాలు నరకానికి నకళ్లుగా మారుతున్నాయి. వాహన/రోడ్డు యూజర్స్ రద్దీ, ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కడం, అతి వేగంగా నడపడం, రోడ్లపై సైన్ బోర్డులు/స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం, ట్రాఫిక్ పోలీసుల కొరత, గుంతలతో కూడిన వంకరటింకర రోడ్లు, వాహన చోదకుల నిర్లక్ష్యపు పోకడలు, వాహనాల అధ్వాన్న దుస్థితులు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం, తీవ్రంగా గాయపడడం, శాశ్వతంగా అంగవైకల్యం రావడం అత్యంత బాధాకరం, ఆక్షేపణీయం.రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థం 'రోడ్‌పీస్' అనే స్వచ్ఛందసంస్థ 1993లో నవంబరు 17న ప్రారంభించిన ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థ దినం లేదా వరల్డ్ రోడ్ ట్రాఫిక్ విక్టిమ్స్ రిమెంబరెన్స్ డే" వేదిక ను 2005లో ఐరాస కూడా తీర్మానించడంతో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చర్చించడం,బాధితులు వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేయడం, ప్రాణాలు కోల్పోయిన అభాగ్యులకు నివాళులు అర్పించడం, ప్రభుత్వాలు/స్వచ్ఛంద సంస్థలకు చేయూత/సూచనలు ఇవ్వడం లాంటి కారణాలను చర్చించడానికి, అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. ఐరాస అంచనాల ప్రకారం 2018లో ప్రపంచవ్యాప్తంగా 1.35 మిలియన్ల ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, వీరిలో 5-29 ఏండ్ల పిల్లలు/యువత అధికంగా ఉన్నారని తేలింది. పాదచారులు, సైకిల్/బైక్/ ఆటోల్లో ప్రయాణించే వారు అధిక శాతం రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2020వరకు రోడ్డు ప్రమాదాలను 50 శాతం వరకు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆ లక్ష్యాలను నాటికి చేరడంలో విఫలం కావడం శోచనీయం. 2021-30 దశాబ్దాన్ని గ్లోబల్ ప్లాన్ ఫర్ జిడికేడ్ ఆఫ్ యాక్షన్ ఫర్ రోడ్ యూజర్స్"గా కూడా ప్రకటించడం గమనార్హం.రోడ్డు ప్రమా




దాలు అభివృద్ధి చెందుతున్న భారత్‌లాంటి దేశాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి. దేశవ్యాప్తంగా 2022లో రోడ్డు ప్రమాదాల్లో 74వేల మంది స్త్రీలు, 355వేల మంది పురుషులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మన దేశంలో సగటున రోజుకు 1,264రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులో 462మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది. ప్రతి గంటకు 53ప్రమాదాలు, 19మరణాలునమోదు అవుతున్నాయి. ప్రపంచ వాహనాల్లో ఒక శాతం వాహనాలను వినియోగిస్తున్న భారత్‌లో రోడ్డు ప్రమాదాల్లో మాత్రం 6 శాతం నమోదు అవుతున్నాయి. దాదాపు 70 శాతం రోడ్డు ప్రమాద బాధితులు యువకులే కావడం బాధాకరం. గత దశాబ్దంలో 15.3లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు విడిచారు. 2023లో 1.7 లక్షల మంది చనిపోగా, 4.63 లక్షలు గాయపడ్డారు.ఒక్క ఏపీలోని సగటున నెలకు 1,600 ప్రమాదాలు నమోదు కాగా 680 మంది ప్రాణాలు కోల్పోతున్నారని అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సురక్షితంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవర్లు మద్యానికి/డ్రగ్స్ కు దూరంగా ఉండడం, వేగాన్ని అందులో ఉంచడం, ప్రమాదకర మలుపుల వద్ద జాగ్రత్తగా ప్రవర్తించడం,ప్రతికూల వాతావరణంలో నెమ్మదిగా నడపడం, వాహనాలను కండీషన్‌లోఉంచడం, మౌలిక వసతులను కల్పించడం, ఆధునిక టెక్నాలజీని వినియోగించడం, రోడ్డు సెఫ్టీని ప్రచారం చేయడం, నిబంధనలు ఉల్లంఘించిన వారితో కఠినంగా వ్యవహరించడం,రోడ్డు నిబంధనలను తెలుసుకోవడం, ప్రజారవాణాలను బలోపేతం చేయడం, అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, సీటు బెల్టులు/హెల్మెట్లు విధిగా వాడడం, రాత్రి డ్రైవింగ్‌ను తగ్గించడం, ప్యాసింజర్లను పరిమితులకు లోబడి తీసుకోవడం, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం లాంటి చర్యలు రోడ్డుప్రమాదాలను తగ్గిస్తాయి. వేగం కన్న ప్రాణం మిన్న, స్పీడ్ థ్రిల్స్ బట్ కిల్స్ అనే నినాదాలకు కట్టుబడి సురక్షితప్రయాణంతో విలువైన ప్రాణాలను కాపాడుకుందాం. ప్రయాణం ప్రమాదదాయకం కావాలే కాని ప్రాణాంతకం కారాదు. ప్రయాణం గంటలు, నిమిషాలే, కాని జీవితం నిండు నూరేళ్లు. క్షణకాలపు మన నిర్లక్ష్యం నూరేళ్ల జీవితాన్ని బుగ్గిపాలు చేస్తుంది. రోడ్డుపై నడిచినా, వాహనం నడిపినా మన జాగ్రత్తల్లో మనం ఉంటూ అందరం సురక్షితంగా ఇంటికి చేరుదాం, విలువైన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. ●

## హరిహరక్షేత్రంలో భక్తిశ్రద్ధలతో శివజ్వాల తోరణవేడుకలు

- పూజల్లో పాల్గొన్న శిద్దా దంపతులు



**చీమకుర్తి,ప్రభాతవార్త**

కార్తీకపౌర్ణమి సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీపద్మావతి దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్ శిద్దా శృతి దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహరక్షేత్రంలో జరిగిన జ్వాలతోరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీకపౌర్ణమి శుక్రవారం రాత్రి హరిహర క్షేత్రంలో జ్వాల తోరణ మహోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా రాఘవరావు దంపతులు, సుధీర్‌కుమార్ దంపతులు, పెద్దబాబు, సాయిబాబు, శిద్దా కుటుంబసభ్యులు సకలదీక్షా స్వాములు, మహిళలు జ్వాల తోరణ మహోత్సవ కార్యక్రమంలో



పాల్గొని శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారి దర్శనాలు చేసుకుని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా మహిళలు క్షేత్రంలో దీపాలు వెలిగించారు. దీపకాంతులతో శ్రీహరిహరక్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శివనామస్మరణతో భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుటుంబసభ్యులతో కలిసి మహాపూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### శివజ్వాల తోరణవేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలులోని సంతపేటసాయిబాబా మందిరంలో జరిగిన జ్వాల తోరణ మహోత్సవ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొని శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి వారి దర్శనాలు చేసుకుని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

## రైజ్‌లో జెయన్‌టియుకె మహిళా కబడ్డి సెలెక్షన్స్

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



స్థానిక రైజ్ కళాశాలలో 16,17 తేదిల్లో జెయన్‌టియుకె కాకినాడ సెంట్రల్ జోన్ మహిళా కబడ్డి టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు జెయన్‌టియుకె పరిధిలోని పలు కళాశాల నుండి సుమారు 21 జట్లు పాల్గొనేందుకు రిజిష్టర్ చేయించుకున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు అన్ని వసతులు కళాశాల కల్పించనున్నట్లు కళాశాల ఛైర్మన్ యిస్కాల రంగమన్నార్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలను ఈనెల కొట్టాయంలో 26,30 తేదీల్లో జరిగే సౌత్‌జోన్ అంతర్‌కళాశాలల పోటీలకు ఎంపికచేయనున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. ఈ పోటీలకు యూనివర్శిటి నుండి పర్యవేక్షకులుగా డాక్టర్ జిపి రాజు, డాక్టర్ జి శ్యామ్‌లు వ్యవహరించనున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్ హిమచంద్రబాబు తెలిపారు.

## క్విస్‌సెట్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరిశీలన శిబిరం

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో భాగంగా, క్విస్ కళాశాల ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్‌ఎస్‌ఎస్‌యూనిట్, స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ సంయుక్తంగా 14,15 తేదిల్లో కంటి పరిశీలన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు కోసం ఉచిత కంటి సేవలు అందించే లక్ష్యంగా ఏర్పాటుచేశారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎన్ఎస్ కళ్యాణ్‌చక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎస్ గాయత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి హనుమంతరావులు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, కళాశాల సమాజానికి ముఖ్యమైన సేవలు అందించడం కోసం శిబిరం చేపట్టిన కృషిని ప్రశంసించారు. కంటి వైద్యులు డాక్టర్ బి నాగమాధురి మాట్లాడుతూ ఈ శిబిరంలో సుమారు 350 మందికి కంటి పరీక్షలుచేసి సలహాలు ఇచ్చామన్నారు. లేజర్ చికిత్సల పర్యవసానాలు, లాసిక్ శస్త్రచికిత్స ప్రాముఖ్యతపై వివరణ ఇచ్చారు.

## ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్

**పొన్నలూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**



పొన్నలూరు మండలం సంగమేశ్వరం వద్ద నూతనంగా ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించేందుకు నిర్దేశించిన ప్రతిపాదిత ప్రదేశాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఇరిగేషన్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన మ్యాప్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్స్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ డీఈ కరిముల్లా, తహశీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలి

- ఎంపీడీఓ సురేష్‌బాబు

**సంతనూతలపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



విద్యార్థినీ, విద్యార్థులు ఆట పాటలతో కూడిన విద్య తదితర అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని సంతనూతల పాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు కోరారు .బంగారు బాలోత్సవంలో భాగంగా శుక్రవారం నాడు సంతనూతలపాడులో షైనింగ్ స్టార్ ఎలైట్ స్కూల్లో జరిగిన కార్యక్రమానికి ఎంపీడీఓ సురేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరై అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ అనిత అధ్యక్షత వహించారు. విద్యార్థులు భాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు. విద్యాహక్కు చట్టం, బాలికల సంరక్షణ, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, తగు పౌష్టికాహారం తదితర వాటిపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.నాగలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, రెవెన్యూ కార్యాలయం ప్రతినిధి ఎంవీ రమణ, సంతనూతలపాడు పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ తమ ప్రసంగాల్లో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలు

**చీరాల, నవంబర్ 15, ప్రభాతవార్త**



బండ్ల బాపయ్య హిందూ కాలేజీ వేటపాలెం నందు ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి సంబంధించినటువంటి ఇంటర్ కాలేజీయేట్ ఛాంపియన్ షిప్, సెలక్షన్స్‌లో భాగంగా బ్యాడ్మింటన్ విమెన్ విభాగం నందు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు యూనివర్సిటీ పరిధిలోని వివిధ కాలేజీల నుండి 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈసెలక్షన్స్ నందు పాల్గొన్న వారిలో 7 గురు విద్యార్థులను సెలెక్ట్ చేయడం జరిగింది. వారిన బంగారు పతకాలతో సత్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్‌న జి.ఆదిలక్ష్మి తెలిపారు.కార్యక్రమంలో యూనివర్సిటీఓట్సెర్వర్‌గా డిప్యూటీ డైరెక్టర్ ఐ.దేవివరప్రసాద్,సెలక్షన్ మెంబర్స్‌గా జి.రమేష్ పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

## బంగారు బాల్యం వారోత్సవాల్లో అవగాహన సదస్సు

**ఒంగోలు, ప్రభాతవార్త**



బంగారు బాల్యం వారోత్సవాల్లో భాగంగారెండో రోజు కార్యక్రమంగా రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన అవగాహన సదస్సు, విద్యా హక్కు చట్టం బాలల ఆరోగ్య , పోషణకు సంబంధించిన అంశాలు, బాలికల రక్షణ చట్టాలు, బాల్య వివాహాల చట్టం, బాల కార్మికుల చట్టం, పిల్లల అక్రమ రవాణా చట్టం, పిల్లలపై లైంగిక వేదింపుల చట్టాలు, బాలల హక్కులు చట్టాలు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. తహాశీల్దార్‌ర్లు, మండల విద్యాశాఖాదికారుల, మండల డవలప్‌మెంట్ అధికారులు, ఏవో, ఐసీడీఎస్ సీడీపీఓ రాజకుమారి పాల్గొన్నారు. బాలల సంరక్షణ విభాగానికి సంబంధించిన లీగల్ కం ప్రొబేషన్ ఆఫీసర్ బి.రత్న ప్రసాద్ అవగాహన కల్పించారు.

# ఆరనీకుమా.. ఈ దీపం..కార్తీకదీపం



- భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు
- భక్తులతో కితకితలాడిన దైవక్షేత్రాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

కార్తీకమాసంలోవచ్చే పవిత్రమైన రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు వేకువ జామునుండే శివలింగాలకు రుద్రాభిషేకంతో విశేషపూజలు నిర్వహించారు. పుణ్యస్నానాల కోసంభక్తులు తీరప్రాంతాలు కొత్తపట్నం, మడనూరు, పాకల, ఓడరేవు తదితర తీరప్రాంత సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరించి మహిళలు దీపాలు వెలిగించి, పూజలు చేశారు. ఒంగోలులో శివాలయం, చెన్నకేశవస్వామి దేవాలయం, సంతపేట సాయిబాబా గుడి తదితర దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. మహిళలు భక్తిశ్రద్ధలతోపూజలు నిర్వహించి 365 ఒత్తులను ఆలయ ప్రాంగణంలో గెలిగించారు. ఆలయాల ప్రాంగణాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.













# ఉచితం మాటున ఇసుక దోపిడి

- గ్రూపులుగా ఏర్పడి దర్జాగా తరలింపు
- అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘన

**ఒంగోలు, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెచ్చింది. నది పరివాహక ప్రాంతాల్లో ట్రాక్టర్లలో ఇసుకను తీసుకెళ్లవచ్చని ప్రకటించింది. ఇదే అదునుగా భావించిన కొందరు నాయకులు రాత్రింబవళ్లు ఇసుక తవ్వుకుని దర్జాగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ, మైనింగ్, ఎక్సైజ్ పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు. మన్నేరు, పాలేరు, గుండ్లకమ్మ, సముద్ర తీర ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం చుట్టు పక్కల గ్రామాల వారికే ఇసుక ఉచితం. అయితే కొందరు గ్రూపులుగా ఏర్పడి మనుషులను ఏర్పాటు చేసుకుని ఇసుక లోడ్ చేస్తూ విక్రయిస్తున్నారు. ట్రాక్టర్లలో ఇసుకను నింపేందుకు వెయ్యి, అక్కడి నుంచి తరలించేందుకు దూరాన్ని బట్టి ధరలు నిర్ణయిస్తున్నారు. పాలేరు, మన్నేరు, గుండ్లకమ్మ పరివాహక ప్రాంతాల నుంచి విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. జరుగుమల్లి మండలంలో అనేక ప్రాంతాల నుంచి ఇసుక యధేచ్ఛగా పోతుంది. నది పరివాహక ప్రాంతాల్లో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. వరద విపత్తు సంభవించినప్పుడు ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద నీటి ప్రవాహానికి ఆ నదులు పొంగి పొర్లుతుంటాయి. అలాంటి సందర్భంలో నదిని ఆనుకుని ఉన్న గ్రామాల ముంపునకు గురి కాకుండా ఉండటం కోసం అలాంటి వాటికి అధికారులు అనుమతి ఇవ్వడంలేదు. కాని కొందరు రాజకీయ ముసుగులో ఇసుక అక్రమ రవాణా మార్గాలు ఎంచుకున్నారు. ప్రస్తుతం ఇసుకను వ్యాపారంగా మార్చుకుని దనదాంతో భరితెగింపు చర్యలకు పాల్పడుతున్నా పలువురు తెలుగు తమ్ముళ్ల లక్షలాదిరూపాయలు వెనకేసుకుంటున్నారు. ఇసుక తరలింపు కోసం ఎక్కడబడితే అక్కడ పొర్లుకట్టలను ధ్వంసం చేసి ఇసుకను తరలిస్తున్నారు. మరో వైపు ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగాఅమలు చేసి తద్వారాప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాల్సిన భూగర్భ గనుల శాఖ అధికారులు ఆయా శాఖల అధికారులు ఇసుక దోపిడికి పరోక్షంగా సహకారం అందిస్తూ వారిచ్చే కాసులతో కళ్లకు గంతలు కట్టుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జమిలి ఎన్నికలు వస్తాయోమో ఉన్న కాలాన్ని జారవిడుచుకుంటే వచ్చిన అవకాశాన్ని మరో సారి దక్కుతుందో లేదో అన్న దనదాహంతో వ్యవహారించే కూటమి పార్టీలోని కొందరు ఇసుకాసురులు ఇలాంటి పనులు చేస్తున్నారు. ప్రకాశం జిల్లా నుంచి ఇసుకను హైదరాబాద్, వైజాగ్, చెన్నై, బెంగుళూరుకూడా వెళ్తున్నట్లు సమాచారం. నది పరివాహక ప్రాంతాల్లో ట్రాక్టర్లలో ఇసుకను తీసుకెళ్లవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. ఇదే అదునుగా భావించిన కొందరు నాయకులు రాత్రింబవళ్లు ఇసుకను తవ్వుకుని దర్జాగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాత్ర వేళ ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్న అడ్డుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇక్కడ ప్రొక్లైన్‌లతో టిప్పర్లకు ఇసుకనింపి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదు. ట్రాక్టర్లలో ఇసుక తరలించే వారి నుంచి కొందరు మైనింగ్ అధికారులు వసూళ్లు చేస్తున్నట్లు తెలిసింది. వీటిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరు, చీరాల నియోజకవర్గాల్లోని ఇసుకకు మంచి డిమాండ్ ఉంది. చీరాల ఇసుక అయితే వైజాగ్, హైదరాబాద్, ఇతర జిల్లాలతో పాటు చెన్నై, బెంగుళూరుకు కూడా భారీగా వెళ్తున్నట్లు సమాచారం.



## ఢిల్లీలో సియం చంద్రబాబుకు స్వాగతం పలికిన మాగుంట



**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**

ఢిల్లీపర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి స్వాగతం పలికారు. అనంతరం సియంతో జరిగిన భేటీలో పాల్గొన్నారు. ఈ భేటీలో కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు, ఎంపిలు వేమిరెడ్డి, లావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఒంగోలు సమన్వయకర్తగా చుండూరి

**ఒంగోలు, ప్రభాతవార్త**



వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా చుండూరు రవి నియమితులయ్యారు. వైకాపా ఆవిర్భావం నుండి ఒంగోలుకు సమన్వయకర్తగా బాలినేని శ్రీనివాసరెడ్డి ఉన్నారు. అయితే ఇటీవల బాలినేని జనసేన తీర్థం పుచ్చుకోవడంతో చుండూరి రవిని వైకాపా అధినేత జగన్ఒంగోలు సమన్వయకర్తగా నియమించారు.

# గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**పొన్నలూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**

పేదలకు నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మండలంలోని పర్చూరివారిపాలెం గ్రామం వద్ద పేదలకు నిర్మిస్తున్న కాలనీను సందర్శించి గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ గ్రామంలో మొత్తం 40 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో 12 మంది లబ్దిదారులు తమ సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకున్నారని, 28 మందికి ప్రభుత్వ స్థలంలో ఇల్లు మంజూరు చేయడం జరిగిందని హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మొత్తం 40 గృహాల్లో 20 ఇల్లు పూర్తి కాగా బిల్ బేస్మెంట్ స్థాయిలో 3, బేస్మెంట్ స్థాయిలో 13, రూఫ్ స్థాయిలో 3, రూఫ్ కాస్ట్ స్థాయిలో 1 ఇల్లు ఉన్నాయని గృహ నిర్మాణ సంస్థ పీడీ జిల్లాకలెక్టర్‌కు వివరించారు. ఇళ్ల నిర్మాణాలు పురోగతిపై హౌసింగ్ ప్రతి రోజు పర్యవేక్షణ చేయడంతో పాటు ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు స్టేజీ అప్డేషన్‌అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి లబ్దిదారునికి 35 వేల రూపాయల ద్వారా రుణం మంజూరయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హౌసింగ్ లబ్దిదారులు డ్వాక్రా గ్రూపులో లేకపోతే కొత్త గ్రూపు ఫామ్ చేసి ప్రతి ఒక్కరూ గ్రూపులో ఉండేటట్లు చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలతో పాటు కాలనీల్లో విద్యుత్, సైడు కాలువలు, తాగునీరు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, కొంత మంది గృహాల లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. తాము గృహ నిర్మాణ సామాగ్రి తెచ్చుకునేందుకు సరైనరహదారి లేక కొంతమంది ఇబ్బంది పడుతున్నామని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ రహదారి ఏర్పాటు చేసి వారికి సామగ్రి తెచ్చుకునేందుకు వీలు కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ సుజాత, తహశీల్దార్ పుల్లారావు, హౌసింగ్ డీఈ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.







## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**పుల్లలచెరువు, నవంబర్ 15 ,ప్రభాతవార్త**



సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ అన్నారు. మండలంలోని పిపిపల్లి, కొత్తూరు గ్రామాలలోని ప్రజలకు శుక్రవారం సైబర్ నేరాలు, డయల్ 100, సిసి కెమెరాలు, తదితర అంశాలపై ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ప్రతిఒక్కరు సైబర్ నేరగాళ్ళ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్‌లో ఎవరైనా బ్యాంకు ఖాతాల వివరాలు లేదా ఓటిపిలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో తెలియజేయరాదని తెలిపారు. దీంతో సైబర్ నేరగాళ్ళు మన ఫోన్లు, కంప్యూటర్లు హ్యాక్ చేసి డేటా మొత్తం సేకరించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఏదైనా ప్రమాద పరిస్థితులు, దొంగలు, అనుమానితులు ఆకస్మికంగా దాడి చేసినప్పుడు డయల్ 100కు సమాచారమందించాలని వెంటనే 10నిమిషాల్లో అక్కడికి పోలీసులు చేరుకుని సహాయం అందిస్తారని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సిసి కెమెరా 10మంది పోలీసులతో సమానమన్నారు. గ్రామాలలో ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి అందిరిలో చైతన్యం రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదకర స్థితిలో ఉన్న కొబ్బరిచెట్టును తొలగించిన అధికారులు

**గిద్దలూరు రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త**

**వార్త ప్రభావం**



గిద్దలూరు పట్టణంలోని కోటగడ్డ వీధిలో గల బిసి బాలికల వసతిగృహం వద్ద ప్రమాదకర స్థితిలో ఉన్న కొబ్బరి చెట్టును శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు. ఈనెల 11వ తేదీన వార్త పత్రికలో (ప్రమాదకరంగా మారిన కొబ్బరి చెట్టు) వార్త కథనం ప్రచురితం కాగా దీనిపై విద్యుత్ శాఖ ఏఈ నారాయణ రెడ్డి స్పందించారు. ఆయన కోటగడ్డ వీధిలోని ఆ ప్రదేశాన్ని సందర్శించి ప్రమాదకరంగా ఉన్న చెట్టును తమ సిబ్బందితో తొలగించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలపై మోపుతున్న విద్యుత్ ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలి

**గిద్దలూరు రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త**




ప్రజలపై మోపుతున్న విద్యుత్ ట్రూ అప్ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం నాయకులు టి ఆవులయ్య అన్నారు. గిద్దలూరు పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సిపిఎం ప్రజాపోరు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ ట్రూ వాప్ చార్జీలను ప్రభుత్వమే భరాయించాలని స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సర్దుబాటు చార్జీలు దాదాపు రూ.20వేలకోట్లు ప్రజలపై మోపుతుందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని, వెలుగొండ ప్రాజెక్టుకు సరిపడే నిధులు కేటాయించాలని, ప్రాజెక్టు పూర్తి చేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని మహిళలు, విద్యార్థులు, దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు డి థామస్, డి శ్రీనివాసులు, ఓబులేస్, ఎన్ వీరయ్య, పి శ్రీను, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒకేచోట రెండు రోడ్డు ప్రమాదాలు

### ఒకరు మృతి.. 5 మందికి తీవ్ర గాయాలు ..

**త్రిపురాంతకం, నవంబర్ 15, ప్రభాతవార్త**





మండలంలోని రాజుపాలెం గ్రామ సమీపంలో గల జాతీయ రహదారిపై శుక్రవారం ఒకేచోట రెండు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ రోడ్డు ప్రమాదాలలో ఒకరు మృతి చెందగా 5మందికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు నరసరావుపేటకు చెందిన శంకరరావు, అమర్‌నాథ్, సుధ, రాజేశ్వరీ తమ స్వంత కారులో మస్తాన్ వలి డ్రైవర్‌ను మాట్లాడుకొని శ్రీశైలం బయల్దేరారు. సత్యసాయి జిల్లాకు చెందిన జయసింహ్ కారులో వినుకొండ వైపు బయళ్దేరాడు. వీరు ఇరువురు రాజుపాలెం చేరుకునే సమయానికి అదుపుతప్పి రెండు కార్లు ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ఈ ఘటనలో అమర్‌నాథ్, సుధ, రాజేశ్వరి, మస్తాన్ వలి, శంకరరావులకు తీవ్ర గాయాలయ్యి కారులో ఇరుక్కుపోయారు. దీంతో అటుగా గిద్దలూరు వైపు నుండి సిమెంట్ లోడ్‌తో వస్తున్న లారీ డ్రైవర్ తన లారీని పక్కన నిలిపి క్రిందకు దిగి కారులో ఇరుక్కున్న క్షతగాత్రులను బయటకు లాగుతున్నాడు. ఆ సమయంలో విజయవాడ నుండి అనంతపురం వెళ్తున్న లారీ ఆగివున్న లారీని ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న యజమాని తలారి శ్రీను (32) అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు 108కు సమాచారమందించగా 108, హైవే అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం వినుకొండ తరలించారు. ఎస్సై శివ బసవరాజు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను నియంత్రించి వివరాలు సేకరించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### - రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ విఆర్ కృష్ణతేజ

**సింగరాయకొండ,నవంబర్ 15,ప్రభాతవార్త**



గ్రామాలలో మంజూరైన వలు అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ డైరెక్టర్ విఆర్ కృష్ణతేజ అధికారులకు సూచించారు. శుక్రవారం ఉపాధిహామీ నిధులు అనుసంధానంతో మండలంలోని సోమరాజుపల్లి గ్రామం నర్రవానిపాలెంలో పది లక్షలు,టీపి నగంరలో పది లక్షల రూపాయలు ,పాకల గ్రామంలో 30 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న సిమెంట్‌రోడ్డును స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని అన్నారు. మంజూరైన అభివృద్ధి పనులను డిసెంబర్ నెల ఆఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్‌కుమార్ ,జడ్పీ సిఈఓ చిరంజీవి,డిఆర్డిఏ పిడి వసుంధర,డిపిఓ వెంకట్‌నాయుడు ,ఎంపీడీఓ డి.జయమణి,ఏపిఓ సుధాకర్ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్‌ను కలిసిన అటవీశాఖ సిబ్బంది

**గిద్దలూరు టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త**



గిద్దలూరు అటవీశాఖ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐఎఫ్ఎస్ నిషాకుమారిని శుక్రవారం గిద్దలూరు అటవీశాఖ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ నిషాకుమారిని కలిసిన వారిలో అటవీశాఖ సిబ్బంది సబ్‌డిఎఫ్ఓ శ్రీకాంత్ రెడ్డి, సూపరింటెండెంట్ నరసయ్య, ఏపి జెఎఫ్ఓఏ యూనియన్ అధ్యక్షులు రంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాషా, చేజర్ల తదితరులు ఉన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**సింగరాయకొండ,నవంబర్ 15,ప్రభాతవార్త**



మండలంలోని బింగినపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో శుక్రవారం ఎక్సైజ్ సిఐ శివకుమారి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. కూల్ డ్రింక్స్ షాపులో అ క్రమంగా మద్యం అమ్ముతున్న పేరా బత్తిన శ్యాంప్రసాద్‌ని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నున్న 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయనున్నట్లు సీఐ తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ తెలిపారు.

## రెండవ రోజున కొనసాగిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**అద్దంకి , నవంబరు 15 ,ప్రభాతవార్త**



అద్దంకి శాఖాగ్రంధాలయంలో శుక్రవారం రెండవ రోజున 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు కొనసాగాయి. ఈసందర్భంగా రెండవ రోజున గ్రంధాలయం నందు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం మాదకద్రవ్యాలపై అవగాహన, పుస్తక ప్రాముఖ్యతను గురించి సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజు పాఠకులకు తెలియజేశారు. గ్రంథపాలకుడు సుగుణరావు వివిధ రకములైన కొత్త పుస్తకములను ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పుస్తక పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి గ్రామంలో విగ్రహ ప్రతిష్టకు ముస్తాబవుతున్న

### మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర ఆలయం

**అద్దంకి రూరల్ ,నవంబర్ 15, ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలం కామేపల్లి గ్రామంలో గ్రామప్రజలు కుల మతాలకతీతంగా తీర్మానించిన ప్రదేశంలో ఆలయ నిర్మాణ కమిటి ఆధ్వర్యంలో భవిష్యత్ కాలజ్ఞాని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం శర వేగంగా నిర్మాణం పూర్తి చేసుకుని ఆలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి ముస్తాబవుతుంది. రమామారి 12 సెంట్ల విస్తీర్ణంలో రమారమి రె.20 లక్షలకు పైగా గ్రామస్తులు, దాతల సహకారంతో ఆలయ నిర్మాణం తుది దశకు దేరుకుంది. వేద పండితులు ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ఆలయంలో విగ్రహ ప్రతిష్ట ఈనెల 20 వ తేదీ బుధవారం ఉదయం 11.05 గంటలకు పునర్వసు నక్షత్రయుక్త, మకర లగ్నం శుభ పుష్కరాంశంలో విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతన్నాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ భావి తరాలకు కూడా కాలజ్ఞానం ప్రోదించిన మహనీయుడు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం ఆలయం ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంగ రంగ వైభవంగా జరుగ నున్న ఆలయ ప్రతిష్టామహోత్సవంలో సంతమాగులూరు, పల్నాడు జిల్లా శావల్యాపురం, రొంపిచర్ల మండలాలకు చెందిన భక్తులందరూ పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించాలని ఆలయ నిర్మాణ కమిటి కోరింది.

## జీపీడీపీ శిక్షణ కార్యక్రమం

**బల్లికురవ, నవంబర్ 15, ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జీపీడీపీ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎంపీడీఓ కుసుమకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామా పంచాయతీలు మండల పరిషత్ పరిధిలో అభివృద్ధి ప్రణాళిక అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరక్టర్ జే.రామనాథం, ఈటీసీ వెంకటేశ్వర్లు, డీటీఎం అమర్‌బాబు, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన

**హనుమంతునిపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



హనుమంతునిపాడు శాఖా గ్రంధాలయం నందు 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా రెండో రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవీ సుబ్బారావు హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాల యొక్క ప్రాముఖ్యత చాలా విలువైందని, మంచి జ్ఞానం లభిస్తుందని మహనీయుల పుస్తకాలు చరిత్రలను ప్రతి ఒక్కరూ చదవాలని గ్రంధాలయం యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. గ్రంధాలయాలను వినియోగించుకొని మీ యొక్క మేథాశక్తి పెంచుకోవాలని అన్నారు. గ్రంధపాలకుడు అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

### సానికొమ్ము తిరుపతిరెడ్డి దంపతులు

**హనుమంతునిపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమి సందర్భంగా వీరరామాపురం శివాలయంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,రజని దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరరాంపురం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సీపీడబ్ల్యూస్కీంను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ కమీషనర్ కృష్ణతేజ

**మద్దిపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని గుండ్లకమ్మ జలాశయం వద్ద ఏడు మండలాలకు తాగునీరు అందిస్తున్న సీపీడబ్ల్యూ స్కీంను రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ ఎం.కృష్ణ తేజ శుక్రవారం పరిశీలించారు. ఈ క్రమంలో ఆయనతో ఎస్ఈ బాల శంకర్ మాట్లాడుతూ స్కీంలో ఉన్న ఇబ్బందుల గురించి వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 27 స్కీంలలో ఉన్న ఇబ్బందులను కమీషనర్‌కు తెలియజేశారు. దీని పై స్పందించిన కమీషనర్ ఇరిగేషన్ శాఖకు ఫండింగ్ ఎంత ఉందని ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖకు జడ్పీ నుంచి ఫండింగ్ వస్తుందని అది కూడా స్కీం నిర్వహణకు సరిపోయే పరిస్థితి లేదని అందువలన మీరే చొరువ చూపి స్కీముల నిర్వహణకు సహకరించాలని ఆయనకి విజ్ఞప్తి చేశారు. అనంతరం స్కీమ్ ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన మేరకు తగు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పీ సీఈఓ చిరంజీవి, డీపీఓ జి.వెంకట నాయుడు, డ్వామా పీడీ జోసఫ్, ఇరిగేషన్ డీఈఈ రామ్‌మోహన్‌రావు, ఎంపీడీఓ జ్యోతి, ఏఈ బాబు, స్కీం కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి, పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని వ్యక్తికి గాయాలు

**రాచర్ల, నవంబర్ 15 ప్రభాతవార్త**



ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని అనుములపల్లి - ఆకవీడు ప్రధాన రహదారి అక్కపల్లి గ్రామ సమీపంలోగల విద్యుత్ సబ్‌స్టేషన్ మూలమలుపు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఆకవీడు గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి మరో వ్యక్తితో కలిసి గిద్దలూరు వెళ్ళి పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా జెపి చెరువు నుండి నక్క రఘు అను వ్యక్తి తన ఫ్యామిలీతో గిద్దలూరుకు వెళ్తూ ప్రమాదవశాత్తు అక్కపల్లి గ్రామ సమీపంలోగల సబ్ స్టేషన్ మూలమలుపు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో సురేష్‌కు తీవ్రగాయాలుకాగా రఘు, అతని ఫ్యామిలీకి స్వల్పగాయ్యాయి. స్థానికులు 108వాహనానికి సమాచారమందిచడంతో వారు గాయపడిన సురేష్‌ను గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## కెజిబివిలో బంగారు బాల్యం వారోత్సవాలు

**బేస్తవారిపేట, నవంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బంగారు బాల్యం వారోత్సవాల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మానవ హక్కులు తెలుసుకుందాం అనే విషయంపై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకార్మికుల నిర్మూళన, 14సంవత్సరములోపు బాలబాలికలను పాఠశాలల్లో చేర్పించడం, బాల్య వివాహములను అరికట్టడం, లైంగిక వేధింపుల నిర్మూళన, బాల బాలికల అరోగ్య సంరక్షణకు వంటి విషయాల గురించి విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రంగనాయకులు, ఎంఈఓ రమణారెడ్డి, సిడిపిఓ నీలోఫర్ భేగం, బేస్తవారిపేట పంచాయితీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, కెజిబివి ఉపాధ్యాయినీ ఉపాద్యాయులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

**సింగరాయకొండ,నవంబర్ 15,ప్రభాతవార్త**



కార్తీక మాసంలో వచ్చే పవిత్రమైన రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా పలు ప్రాముఖ్యత కలిగిన శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. వేకువ జామున శివలింగానికి రుద్రాభిషేకంతో విశేష పూజలు నిర్వహించారు. ముందుగా శుక్రవారం వేకువజామున పాకల గ్రామంలోని సముద్రములో పుణ్యసా న్నాలు ఆచరించిన మహిళలు భక్తులు దీపాలు వెలిగించారు. అక్కడ ఏర్పాటు చేసిన శివలింగం ఆకర్షణగా నలిచి పూజలు నిర్వహించారు. ప్రధానంగా మండలంలోని పాకల గ్రామం గంగా సమేత అమరలింగేశ్వరస్వామి ఆలయంలో అమరలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకంతో విశేష పూజలు చేశారు. పాత సింగరాయకొండ కాశీ విశ్వనాథ స్వామికి అభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాలలో కార్తీక దీపాలను వెలిగించేందుకు మహిళలు అధిక సంఖ్యలో పోటెత్తారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి 365 వత్తులను ఆలయ ప్రాంగణంలో వెలిగించారు. ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మార్మోగింది. అనంతరం శివ పార్వతులను దర్శించుకున్నారు. పంచామృత అభిషేకం ,తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. అనంతరం ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పాకల సముద్ర తీరంలో సముద్ర స్నానమాచరించే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బి.మహేంద్ర ,మెరైన్ పోలీసులు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### - జ్వాలాతోరణం విశేష ఆకర్షణ

**బల్లికురవ, నవంబర్ 15, ప్రభాతవార్త**





కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో పల్లెసీమలు పులకరించిపోయాయి. శివాలయాల వద్ద ఏర్పాటు చేసిన జ్వాలతోరణం కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జ్వాలా తోరణం ప్రత్యేకతను వేద పండితులు ఈ విధంగా వివరించారు. మండలంలోని బ్రహ్మగుండం వద్ద భక్తులు ప్రత్యేక స్నానాలు ఆచరించారు. జ్వాలాతోరణం అనే ప్రత్యేక ఉత్సవం కార్తీక పౌర్ణమి రోజు జరుపుతారు. శివ కేశవ బేదం లేని పరమపవిత్రమైన మాసంలో కార్తీక పౌర్ణమి రోజున జరిగే జ్వాలాతోరణ దర్శనం చేస్తే సర్వపాపాలు తొలుగుతాయి. జ్వాలాతోరణ భస్మం ధరిస్తే భూత ప్రేత పిశాచ బాధలన్ని తొలగిపోతాయి. కార్తీక జ్వాలా దర్శనం వలన మానవులకు, పశుపక్ష్యాదులకు, క్రిమికీటకాలకు సైతం పునర్జనమ్మ ఉండదని ప్రతీత. కార్తీక పౌర్ణమి నాడు శివాలయాల ముందు రెండు కర్రలు నిలుపుగా పాతి.. ఒక కర్రను వాటికి అడ్డంగా పెడతారు. అడ్డంగా పెట్టిన కరర్రు కొత్త గడ్డిని తీసుకొచ్చి చుడతారు. దీనికి యమద్వారం అని పేరు కూడా ఉంది. ఈ నిర్మాణంపై నెయ్యి పోసి మంట పెడతారు. ఆ మంట కింద నుంచి పరమేశ్వరుడిని పల్లకిలో అటూ ఇటూ మూడు సార్లు ఊరేగిస్తారు. శ్రీనాథుడు ద్రాక్షరామంలో జరిగే జ్వాలాతోరణ మహోత్సవాన్ని భీమేశ్వర పురాణంలో వర్ణించారు. మన పూర్వీకులు ఈ ఆచారాన్ని ప్రవేశపెట్టడం వెనుక ఓ కారణం ఉంది. యమలోకంలోకి వెళ్లిన వారికి మొదట దర్శనమిచ్చేది అగ్నితోరణం. యమలోకానికి వెళ్లిన ప్రతి వ్యక్తి ఈ తోరణం గుండానే లోపలికి వెళ్లాలి. వాస్తవానికి ఇది పాపులకు వేసే ప్రథమ శిక్ష. ఈ శిక్షను తప్పించుకోవాలంటే.. ఈశ్వరుడిని ప్రార్థించాలి. అందుకే కార్తీక పౌర్ణమి రోజున ఎవరైతే యమద్వారం నుంచి మూడు సార్లు అటూ ఇటూ వెళ్లి వస్తారో వారికి ఈశ్వరుడి అనుగ్రహం లభిస్తుంది. అతనికి యమద్వారాన్ని చూడాల్సిన అవసరం ఉండదు. అందుకే అందరూ తప్పనిసరిగా ఈ జ్వాలాతోరణ మహోత్సవంలో పాల్గొనాలి. జ్వాలాతోరణం కింద ఈశ్వరుడి పల్లకి పక్కనే నడుస్తూ శివా నేను ఇప్పటి దాకా చేసిన పాపాలన్నీ ఈ మంటల్లో కాలిపోవాలి. వచ్చే ఏడాది వరకు ఎలాంటి తప్పు చేయకుండా సన్మార్గంలోని బాటలోనే నడుస్తానని ప్రతిజ్ఞ చేయాలి. జ్వాలాతోరణం కాలిపోగా మిగిలిన గడ్డిని తీసుకొచ్చి ఇంటి చూరులోనే గడ్డివాములోనే ధాన్యాగారంలోనే పెడతారు. అది ఉన్న చోట సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. భూతప్రేత ఉగ్ర భూతాలు ఇంటిలోకి రావని విశ్వాసం. ఎస్సై జీవీ చౌదరి భద్రతా కార్యక్రమాలు పర్యవేక్షించారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**త్రిపురాంతకం, నవంబర్ 15 ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలో స్వయంభు గా వెలసిన శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి, పార్వతీదేవీ అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో భక్తులు ఓం నమశ్శివాయ అంటూ శివనామస్మరణలతో జపిస్తూ ఆలయంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో మహిళా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం స్వామివార్లకు అభిషేకాలు నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. భక్తులు రద్దీ పెరగడంతో రాకపోకలకు కొంతమేరా త్రిపురాంతకం కెనాల్ బ్రిడ్జి మీద కొంతమేరా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడగా స్థానిక పోలీస్ వారి చొరవతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం జరిగింది.

## ఘనంగా కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు





**రాచర్ల, నవంబర్ 15 ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలం లోని శివాలయాలలో శుక్రవారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అక్కపల్లె గ్రామ సమీపంలోగల శ్రీ కనక సురభేశ్వర కోన, రామాపురం సమీపంలో గల శ్రీ సిద్ధిభైరవేశ్వర సామి ఆలయం, సత్యవోలు గ్రామంలోగల శ్రీ రామలింగేశ్వరాలయంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల అర్చకులు హాజరైన భక్తులకుస్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సత్యవోలులోని శ్రీ రామలింగేశ్వర దేవస్థానంలో కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయంలో వేకువజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తుల సౌకర్యార్థం ఆలయంలో దాత చేకొద్దిరమణ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారం తో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హాజరైన భక్తులు, గ్రామ ప్రజలువారిని ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ సిద్ధిభైరవేశ్వర స్వామి ఆలయంలో ధర్మకర్త రంగారెడ్డి, ఉపధర్మకర్త వెంకటనారాయణ రెడ్డి,గ్రామ పెద్దలు శంకర్ రెడ్డిలు హాజరైన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన టీడీపి నాయకులు

**గిద్దలూరు టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించుకునేందుకు హాజరైన భక్తులకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అభిమానులు నగర పంచాయితీ 13వ వార్డు, 7వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ పాతాళ నాగేశ్వర స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో 13వ వార్డు, 7వ వార్డు టిడిపి నాయకులు వేములపాటి చంటి, బిల్లా రమేష్, వేములపాటి బాలచెన్నయ్య, సురేష్, ముద్దర్ల శ్రీను,పుల్లయ్య తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి పర్వదినం

**కురిచేడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నాడు కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉదయమే కార్తీక స్నానాలు ఆచరించి బావుల వద్దకు వెళ్లి గంగపూజను నిర్వహించారు. గ్రామాల్లో గల ఆలయాల వద్దకు వెళ్లి దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు. మండల కేంద్రమైన శ్రీ జ్ఞానప్రశూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మండలంలోని పలు దేవాలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి.

# పుస్తక పఠనంతో విజ్ఞానం

## – విశ్రాంత ఎంఈఓ పీవీ వెంకట రాఘవరావు

**మద్దిపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని విశ్రాంత ఎంఈఓ పీవీ రాఘవరావు అన్నారు. శుక్రవారం గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా పీవీ రాఘవరావు మాట్లాడుతూ పుస్తక పటనం ద్వారా ఉన్నత స్థితికి ఎదగవచ్చని తెలిపారు. పుస్తకం చదవడం ద్వారా మానవ విలువలు పెరుగుతాయన్నారు. ప్రతి విద్యార్థి విజ్ఞానాన్ని పెంచుకుంటే ఉన్నత స్థితికి ఎదగవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధ పాలకురాలు వసుంధరదేవి, విశ్రాంత హెచ్ఎం నేలటూరి సత్యనారాయణ, దేవరశెట్టి యలమంద, బడితల వెంకటేశ్వరరావు, నల్లూరి నరసింహారావు,గంగిశెట్టి నరసింహారావు, కాకుమాను సుబ్బారావు, లక్ష్మీనారాయణ, ఈమని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తి అరెస్టు

## – 40 క్వార్టర్ మద్యం బాటిల్లు స్వాధీనం

**య ర్రగొండపాలెం,నవంబర్15,ప్రభాతవార్త**



య ర్రగొండపాలెం మండంలోని గురిజేపల్లె గ్రామంలో అనుమతి లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తి వద్ద 40క్వార్టర్ బాటిల్లు స్వాదినం చేసు కొని అతనిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్సై చౌడయ్య శుక్రవారం తెలిపారు.మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మే వారు ఉంటే తమకు తెలియజేయాలని ఆయన తెలిపారు.

# నాగార్జున స్కూల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం

**మద్దిపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



మద్దిపాడులోని నాగార్జున హైస్కూల్ నందు మోడ్రన్ ఐ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్, ఒంగోలు వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్యశిబిరంలో కంటి వైద్య నిపుణులచే విద్యార్థినీ, విద్యార్థులందరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల విషయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు సూచించడంతో పాటు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఏవీ సుబ్బారావు, హెడ్ మాస్టర్ శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగాన్ని జేబు సంస్థగా మార్చిన జగన్

## – వైకాపా నిర్లక్ష్యంతో ప్రజలపై విద్యుత్ భారం
## – టీడీపీ హయాంలో నిరంతరం నాణ్యమైన విద్యుత్
## – సోలార్ పవర్ హైడల్ వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ
## – గ్రీన్ పవర్‌తో మోడీ కలలను నిజం చేద్దాం
## – విద్యుత్ బిల్‌పై ప్రసంగించిన ఎమ్మెల్యే ఏలూరి

**మార్టూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**

విద్యుత్ సంస్థలను వైకాపా ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి జేబు సంస్థగా మార్చుకొని విద్యుత్ వ్యవస్థలోని నిధులను ఇతర అవసరాలకు వాడుకున్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో విద్యుత్ బిల్లుపై ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగించారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ సవరణ బిల్లును ప్రవేశపెట్టారని ఆయనకు ఎన్డీఏ ప్రభుత్వ పక్షాన శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభానికి గురైందని పేర్కొన్నారు. 2014 తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో దాదాపు 20 మిలియన్ లోటు విద్యుత్ ఉందని, కరెంటు కోతలతో రాష్ట్రం సతమతమవుతున్న తరుణంలో చంద్రబాబునాయుడు సమర్ధవంతంగా 2014-19 మధ్య బ్రహ్మాండంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని 24 గంటలు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించాలని గుర్తు చేశారు. అలాగే కరెంటు బిల్లులు భవిష్యత్తులో పెంచమని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా విద్యుత్ రంగంలో సమూలమైన మార్పును తెలుగుదేశం ప్రభుత్వం నాంది పలికిందని వివరించారు. 2019-24 మధ్య కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. అనాలోచిత నిర్ణయాలు అవినీతి ఆలోచనలతో తక్కువ ధరకు కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను, పీపీఏలు రద్దు చేయడం వల్ల కొన్ని వేల కోట్ల రూపాయలు ఆర్థిక భారం విద్యుత్ వినియోగదారులపై వైసీపీ ప్రభుత్వం మోపిందన్నారు. మంచి స్థానంలో ఉన్న వ్యక్తి అసమర్ధ నిర్ణయం వల్ల విద్యుత్ రంగం నష్టపోయిందని తెలిపారు. 8 సార్లు పైగా కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. పీపీఏలు రద్దు ద్వారా విద్యుత్ రంగంలో పెట్టుబడి దారులు భారతదేశం నుంచి పారిపోయే స్థితికి జగన్ సర్కారు తీసుకు వచ్చిందని విమర్శించారు. దీంతో రాష్ట్రం చాలా చులకన అయిందన్నారు. దాని వల్ల కొత్త పెట్టుబడులు రాకపోవడం వల్ల పెరిగి అవసరాల రీత్యా ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఎక్కడా కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఒక ప్రణాళిక లేకపోవడంవల్ల అభివృద్ధి సాధించలేదన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఉత్పత్తి కేంద్రాలను అనుకున్న సమయానికి పూర్తి చేయకపోవడం వాటికి కావాల్సిన కోల్ సరఫరాపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల విద్యుత్ సంస్థలో ఉన్న ఖజానాను ఇతర అవసరాలకు వాడుకున్నారని ఆరోపించారు. ఒక జేబు సంస్థ లాగా నడిపారని పద్ధతిగా ఒక సంస్థ లాగా నడపలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేయాల్సిన బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం, చంద్రబాబుపై ఉందన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 2037 నాటికి పూర్తిగా గ్రీన్ పవర్‌కి షిఫ్ట్ కావాలని, మనం ఇక్కడ తయారు చేసే పరికరాలు కూడా రగీన్ ద్వారా తయారు చేసిన పరికరాలు ఉండాలన్నారు. అప్పుడే వాటికి కూడా మార్కెట్ ఉంటుందన్నారు. 2070 నాటికి భారతదేశం మొత్తం గ్రీన్ పవర్ కావాలని మోడీ చెప్పిన మాటనే నెరవేర్చాలన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ మొత్తం కూడా గ్రీన్ పవర్ కావాలని, కొత్తగా వచ్చిన టెక్నాలజీ రివర్స్ పంపుడ్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, సోలార్ ఎనర్జీ, హైడల్ ఎనర్జీ ఇవన్నీ పెద్ద ఎత్తున భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని పాలసీ ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుంటూ భవిష్యత్తులో మెరుగైన దిశగా వెళ్లేందుకు సవరణ బిల్లు తీసుకున్నందుక మద్దతిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఘనంగా బీర్సా ముండా 149వ జన్మదిన వేడుకలు

**యర్రగొండపాలెం,నవంబర్15,ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణంలోని తిరుమలగిరి చెంచుకాలనీలో శుక్రవారం బీర్సా ముండా జన్మదిన వేడుకలు నిర్వాహించారు.ఈ కార్యక్రమానికి ఈవోఆర్‌డి డి.రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిదిగా య ర్రగొండపాలెం సర్పంచ్ అరుణ బాయి హజరైనారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ భారతీయ ఆటవీ జాతుల స్వాతంత్ర సమరయోధుదు,జానపద నాయకుడు బీరా ్స ముండా 149వ జయంతి వేడుకలు చెంచుగిరిజన కాలనీలో ఏర్పాటు చేయడం చాల సంతోషకరణియం అన్నారు.ఈ కార్యక్రమంలో చెంచు గిరిజనులు నాయకులు పాల్గొన్నారు.

# వేములపాడులో ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**సంతనూతలపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం ఎం. వేములపాడు గ్రామ పంచాయతీ పరిధిలో వేములపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేటి వరకు 860 దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్వయంగా చేపట్టారు. వేముపలాడు గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 950 టీడీపీ సభ్యత్వాలు నమోద య్యాయి. సంతనూతలపాడు నియోజక వర్గంలో అత్యధికంగా వేములపాడు గ్రామంలో దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ సూచనలు మేరకు సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు నాయకత్వంలో వేములపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు పర్యవేక్షణలో వేములపాడు గ్రామ పంచాయతీ పరిధిలో దేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయళ్ళ రంగనాయకులు, మారెళ్ళ రామారావు, వడ్డంపూడి వెంకటరావు, ఎం.వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటరావు, కమలాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చిరిగిన చొక్కా అయినా తొడుక్కో.. కొత్త పుస్తకం కొనుక్కో

## – విశ్రాంత ఉపసంచాలకులు అన్నపురెడ్డి

**మార్కాపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**



చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక కొత్త పుస్తకం కొనుక్కో అంటూ విద్యార్థులకు సూచించారు విశ్రాంత ఉపసంచాలకులు అన్నపురెడ్డివీరారెడ్డి.57వజాతీయ గ్రంధాలయ వారోత్స వాలు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథపాలకులు గాయం వెంకటశివారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంచే పుస్తక 10 మందిలో గౌరవాన్ని కల్పిస్తుందని అన్నారు. గత కొన్ని సంవత్సరాల కిందట వరకు గ్రంధాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉండేదని ప్రస్తుత ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వకపోవడంతో గ్రంధాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోయాయన్నారు. సాంకేతికతలేని ఆ రోజులలో గ్రంధాలయాలలో విజ్ఞానాన్ని పెంపొందించుకుని పోటీ పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందిన వారు అనేక మంది ఉన్నారని వారిలో తాను ఒకరినని గ్రంధాలయ విశిష్టతను వీరారెడ్డి వివరించారు. ఉపాధ్యాయుడు ఓవి రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంధాలయం దేవాలయం లాంటిదని అన్నారు. గ్రంధాలయానికి రావడం అలవర్చుకుంటే సరస్వతి కటాక్షం పొందుతారని అన్నారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా సీనియర్ విద్యార్థినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాలు యువత పాత్ర అనే అంశంపై జూనియర్ విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.అరుణకుమారి, ఆర్.సాంబశివరాజు, ఎండీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ కషాయికరణ విధానాలను ప్రతిఘటించండి

## – పీడీఎస్‌యు జాతీయ నాయకులు గనిరాజు

**మార్కాపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**




మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యారంగ కషాయికరణ కార్పొరేటీకరణ విధానాలను ప్రతిఘటించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జాతీయ నాయకులు యు.గనిరాజు పిలుపునిచ్చారు. పీడీఎస్‌యు మార్కాపురం డివిజన్ జనరల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన గనిరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న 950 యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న వేలాది ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయకుండా యూనివర్సిటీ విద్యను సంక్షోభంలో నెట్టిందని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో విద్యా రంగంలో అశాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదడులోనికి చొప్పిస్తుందని చారిత్రక పాఠ్యాంశాలను తొలగిస్తుందని అన్నారు. పీడీఎస్‌యు ఆవిర్భవించి 50 సంవత్సరాలు నిండాయని శాస్త్రీయ విద్యాసాధన కోసం తమ సమాజ స్థాపన కోసం విద్యార్థులు పోరాడాలని అన్నారు. కొఠారి కమీషన్ సూచించిన విధంగా కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో 30 జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రత్యేక హోదా విభజన హామీల సాధన కోసం విద్యార్థులు ఉద్యమించాలని అన్నారు. ఈ సభలో పర్యావరణ వేత్త మోటివేషనల్ స్పీకర్ ఎం.సంజీవరావు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయతా భావాలను పెంపొందించుకుని చదువుతో పాటు సమాజం కోసం ఉద్యమించాలన్నారు. ప్రజల జీవితాలను నాశనం చేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండీ రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచిన విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చేతుల ఎత్తేసిందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న తల్లికి వందనం నిధులను, 3800 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, బడ్జెట్లో 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయించానలి డిమాండ్ చేశారు. మార్కాపురంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మార్కాపురాన్ని వెంటనే జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర నాయకులు కే.నాగరాజు, షాహిద్, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ కార్యకర్త శిలార్ సాహెబ్ మృతి

**యర్రగొండపాలెం,నవంబర్15,ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణ టీడీపీ సీనియర్ కార్యకర్త శిలార్ సాహెబ్(లారి)మృతి చెందిన సమాచారం తెలుసుకున్న య ర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు శుక్రవారం ఉదయం శిలార్ భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతి తెలియజేశారు.నివాళులర్పించివారు తెలుగుదేశంపార్టీ నాయకులు చేకూరి సుబ్బారావు,కామేపల్లె వెంకటేశ్వర్లు,షేక్ మస్తాన్‌వలి,చేదూరి కిషోర్,జనసేన కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# త్రిపురాంతకం సాగర్ కెనాల్ బ్రిడ్జి వద్ద నిలిచిపోయిన ట్రాఫిక్

## – ఇబ్బందులకు గురైన భక్తులు

**యర్రగొండపాలెం,నవంబర్15,ప్రభాతవార్త**



య ర్రగొండపాలెం నియోజకవర్గంలోని త్రిపురాంతంలో ఉన్న బాలత్రిపురసుందరి దేవి ఆలయానికి శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల వివిధ ప్రాంతల నుండి రావడంతో త్రిపురాంతకం సాగర్ కెనాల్ బ్రిడ్జి వద్ద భారీగా వాహనాలు రావడంతో బ్రిడ్జి వద్ద భక్తులు ఇబ్బందులకుగురికావడం జరిగింది.పండుగలవేల రద్దీ పెరగడంతో భక్తులకు ఇటువంటి తిప్పలు తప్పడంలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నత అధికారులు ఈ కెనాల్ పై ప్రత్యేక దృష్టి పెట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# ఏపీ ఫైబర్ చైర్మన్ జీవీ రెడ్డికి ఎమ్మెల్యే ఏలూరి అభినందన

**మద్దిపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



విజయవాడలో ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్‌గా జీవీరెడ్డి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జీవీరెడ్డికి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఫైబర్ నెట్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ఏలూరి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరితో పాటు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులు ఉన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

**హనుమంతునిపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**




విశ్వసనీయ సమాచారం మేరకు మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై దాడులు నిర్వహించి 10మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎస్కే మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్టు షాపులు నిర్వహించిన అక్రమంగా మద్యం తరలించిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మురుగుకాలువ దుర్గంధంతో రోగాలు ప్రబలుతున్నాయి

## – దోమల కాటుతో విష జ్వరాలతో అల్లాడుతున్న మా ప్రాణాలు కాపాడండి బాబు
## – మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ ఎదుట మొరపెట్టుకున్న కుమ్మరి కాలనీ వాసులు

**పెద్దదోర్నాల, నవంబర్ 15, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల పట్టణంలోని మురుగు నీటి పారకం తీగలేరు వాగుకు మలిపారు. మురుగునీరు వెళ్లేందుకు సైడ్ కాలువపై మూతలు లేకపోవడంతో మురుగునీటి దోమలు పెరిగి దోమ కాటుకు గురి అవడంతో పాటు దుర్వాసనతో అల్లాడుతున్నామని, విష జ్వరాలతో పిల్లా పాపలు బాధపడుతున్నారని కాలువపై మూతలు వేయించి మా ప్రాణాలు కాపాడండి బాబు అంటూ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో కార్యక్రమం ముగించుకుని దోర్నాలకు వస్తున్న మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ మార్గమధ్యంలో ఆపి కుమ్మరి కాలనీ వాసులు మొరపెట్టుకున్నారు. అంత మాత్రమే కా తాగునీటి సమస్యతో కూడా అల్లాడుతున్నామని దేవుడి మాన్యం భూమిలో బోర్ వేయించి తాగునీటి సమస్య తీర్చాలని సబ్ కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ప్రజల సమస్యలు సావదానంగా విన్న సబ్ కలెక్టర్‌స్పందించి గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావును పిలిపించి మాట్లాడి గ్రామ పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ సంయుక్త నిధుల ద్వారా బోరు వేయించాలని, తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి పునరుద్ధరించాలని సూచించారు.

# అయ్యప్పస్వామి పడి భజన

**దొనకొండ,నవంబర్ 15,ప్రభాతవార్త**



దొనకొండ అడ్డ రోడ్డులో వేంచేసియున్న విజయ అభయాంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల భక్తబృందం వారిచే 5 అరటి మండపాలతో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని జరిపించుటకు నిశ్చయించారు. వినుకొండ బాలు అర్కెస్ట్రా వారిచే అయ్యప్ప స్వామి భజన గాన కచేరి నిర్వహించబడును.అయ్యప్ప స్వామికి అభిషేకములతో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి భజన కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. కనుక పరిసర ప్రాంతంలోని అయ్యప్ప స్వాములు మరియు శివస్వాములు మాల ధరించిన స్వాములందరూ శనివారం సాయంత్రం 6 గంటలకు 16 వ తేదీ విజయ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణం నందు జరుగును .కావున ప్రతి ఒక్కరూ హాజరై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ,తీర్థప్రసాదాలు ,బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. స్వామి వారి ఆశీస్సులు అందరు అందుకోవాలని కోరుచున్నాము.

# మాగుంట రాఘవరెడ్డి కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

**దొనకొండ,నవంబర్ 15,ప్రభాతవార్త**



మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవరెడ్డి శుక్రవారం త్రిపురాంతక త్రిపురసుందరి అమ్మవారిని దర్శించుకొని దొనకొండ మండలం చందవరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చందవరం బౌద్ధ స్థూపాలు బుద్ధుని శిలలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మ ండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడునాగులపాటి శివకోటేశ్ వరరావు,సుబ్బారావు,పిల్లి ఓబుల్‌రెడ్డి,గుప్తా, వెంకటేశ్వరరెడ్డి ,అంకిరెడ్డి ,పోలయ్య,మురికిపూడి బాబు,బ్రహ్మారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

చందవరం గ్రామంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మహాబలేశ్వరస్వామి గుడికి విచ్చేసిన టీడీపి యువనాయకులు మాగుంటరాఘవరెడ్డి దొనకొండ మండలపార్టీ అధ్యక్షులునాగులపాటి శివకోటేశ్వరరావు ,దర్శి కౌన్సిలర్ వీసీరెడ్డి,దొనకొండ మండల మాజీ టీడీపి అధ్యక్షులు పిల్లి ఓబుల్‌రెడ్డి ,యగ్గేనుయాళ్ల రెడ్డి,జడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్ పోలయ్య,బత్తుల వెంకట్,టి.గుప్త ,ఎస్.కోటి ,ఎస్.బ్రహ్మారెడ్డి, మెట్ల పెద్ద సుబ్బయ్య,తేలిక పెద్దరామన్న,గోగు అద్దయ్య,తదితర నాయకులు ,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు సాల్వాలు మరియు పూల మాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

# బంగారు బాల్యం అవగాహన సదస్సు

**నాగులుప్పలపాడు,నవంబర్ 15,ప్రభాతవార్త**



చదలవాడ గ్రామంలో బంగారు బాల్యం అవగాహన సదస్సు ను సచివాలయంలో సూపర్‌వైజర్ ప్రమీల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి పిడి మాధురి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లడుతూ విద్యార్థులు బాల్యదశ కౌమర దశ ఎంతో కీలకమైనదని విద్యార్థులుబాల్యం నుండి అలవాటుకు వారి ఎదుగుదకు ఉపయోగపడతాయని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.అనంతరం తల్లిదండ్రులు గర్భవతులు,చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. పౌష్టికాహారం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు ఇద్దామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో నాగులుప్పలపాడుసూపర్‌వైజర్ నాగరాజు, ఉప్పుగుండూరు సెక్టార్ పరిధిలోని ఆయాలు ,కార్యకర్తలు,మహిళా పోలీసులు,వీఆర్వోలు,సెక్రటరీ పాల్గొన్నారు.

# భైరవకోనలో ఇన్‌ఛార్జి దద్దాల, పలువురు పార్టీ నాయకులు పూజలు

**సీఎస్‌పురం, నవంబర్ 15, ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, పాలుగుళ్ళ మల్లిఖార్జున రెడ్డి, నారాయణస్వామి, ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించి త్రిముఖ దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ శ్యామ్‌సుందర్‌రాజు వారిని స్వామివారి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, ఎం.కస్తూరిరెడ్డి, ముదుమాల నారాయణరెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతి రెడ్డి, గడ్డం రంగారెడ్డి, వడా లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్‌లు సిద్దు రమణారెడ్డి, వెంకటరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, అద్దంకి రమణయ్య, పలువురు పాల్గొన్నారు.

# ఆదివారం మండలంలో మెగా వైద్యశిబిరం

**వెలిగండ్ల, నవంబర్ 15, ప్రభాతవార్త**

ఈనెల 17న ఆదివారం ఏవీఎస్ కార్డియాక్ సెంటర్, ట్రిపుల్ కెన్ చెన్నై వారి సౌజన్యంతో జార్జ్ మెమోరియల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జార్జ్ మెమోరియల్ ట్రస్టు చైర్ పర్సన్ తాతపూడి దేవ సహాయం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్నా వైద్య శిబిరంలో గుండె, ఊపరితిత్తులు, నరముల బలహీనత, మెడడుకు సంబంధించిన వ్యాధులు, చర్మ వ్యాధులు, పలు దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన నిపుణులైన డాక్టర్లు పాల్గొంటారని అన్నారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని వారు కోరారు.

# శివాలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు


**కొనకనమిట్ల, నవంబర్ 15, ప్రభాతవార్త**

మండలంలోని ఎదురాళ్ళపాడు సంగమేశ్వర, పెద్దారికట్ల, రాజనాగేశ్వర, కొనకనమిట్ల రామలింగేశ్వర ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయాలకు చేరుకుని మహిళలు దీపాలు వెలిగించి కార్తీక పూజలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి.

# విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలి

## – ఎంపీడీఓ సురేష్‌బాబు

**సంతనూతలపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



విద్యార్థినీ, విద్యార్థులు ఆట పాటలతో కూడిన విద్య తదితర అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్ బాబు కోరారు .బంగారు బాలోత్స వంలో భాగంగా శుక్రవారం నాడు సంతనూతలపాడులో షైనింగ్ స్టార్ ఎలైట్ స్కూల్లో జరిగిన కార్యక్రమానికి ఎంపీడీఓ సురేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరై అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ అనిత అధ్యక్షత వహించారు. విద్యార్థులు భాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు. విద్యాహక్కు చట్టం, బాలికల సంరక్షణ, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, తగు పౌష్టికాహారం తదితర వాటిపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.నాగలక్ష్మీ, పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, రెవెన్యూ కార్యాలయం ప్రతినిధి ఎంవీ రమణ, సంతనూతలపాడు పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్‌కుమార్,పలువురు ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ కార్యకర్తలు తమతమ ప్రసంగాల్లో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన

**సంతనూతలపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త**



57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా సంతనూతలపాడులోని శాఖా గ్రంధాలయంలో శుక్రవారం నాడు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంధపాలకులు కే.సత్యనారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తులసి, పుదీనా, కొత్తిమీర, కరివేపాకు, అశ్వగంధ, వేప, బిళ్ళగన్నేరు, సరస్వతి ఆకు తదితర వంటివి మొక్కలు దగ్గు, జలుబు, ఉదర సంబంధిత వ్యాధులకు ఏ విధంగా ఉపయోగించాలో వాటిపై సంతనూతలపాడు ఆయుర్వేద వైద్యశాల వైద్యులు డాక్టర్ ఏ.కరుణాకర్‌రావు తన ప్రసంగంలో వివరించారు. పుస్తక పఠనం ఆవశ్యకత వివిధ ఔషధ మొక్కలు ప్రయోజనాలపై ఐఈఈఆర్‌డీ ఆర్గనైజేషన్ చైర్మన్ బి.కిరణ్ చంద్ తన ప్రసంగంలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ప్రతినిధి బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు గ్రంధాలయాలు, వాటి అభ్యున్నతిపై గ్రంధపాలకులు సత్యనారాయణ వివరించారు.

## పిల్లల హక్కులను గుర్తిద్దాం.. పిల్లలకు హక్కులు అందేలా చేద్దాం

### - తహశీల్దార్ రమణారావు, అసిస్టెంట్ జీసీడీఓ పి.లావణ్య

**పామూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**



బాలల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు 2వ రోజు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రిన్సిపాల్ కే.సుజన అధ్యక్షతన శుక్రవారం స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ రమణారావు మాట్లాడుతూ విద్యా హక్కు, బాలలకు జీవించే హక్కు, దోపిడి హింస నుంచి రక్షణ పొందే హక్కు, స్వేచ్ఛగా మాట్లాడే హక్కు, వైకల్యం ఇతర విపత్కర పరిస్థితుల్లో ప్రత్యేక రక్షణ హక్కు, పిల్లల హక్కులు అనేవి అన్ని దేశాలు అంగీకరించి ఐక్యరాజ్యసమితి వడంబడికల్లో నిర్ణయించుకుని రాజ్యాంగ బద్ధంగా నిర్ణయించుకున్న హక్కులు అని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు గురించి వివరించారు. చట్టాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజరు గోళ్ల పద్మజ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు చక్రాల రామసుబ్బులు, వాణి, అమల, పార్వతి, రమిజ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులు పరిమితికి మించి సాగు చేయకూడదు

**పామూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలో పొగాకు సాగు చేస్తున్న రైతులు ప్రభుత్వ అనుమతి ప్రకారమే తగు విస్తీర్ణంలో సాగు చేయాలని, అంతకుమించి సాగు చేసి నష్టపోవద్దని వ్యవసాయాధికారిణి కే.రాధ సూచించారు. మండలంలోని దూబగుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. కంది, పెసర, జొన్న, మినుము పట్ల ఆకర్షితుల అవ్వాలని కోరారు. అంతర్జాతీయ మార్కెట్లో పొగాకుకు రానున్న రోజుల్లో అధిక శాతం రేట్లు తగ్గే అవకాశం ఉందన్నారు.

## చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

**పామూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**



అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా లాయల్ ఆర్గనైజేషన్, రూరల్ డవలప్‌మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజేషన్ నూనె ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై కిషోర్‌బాబు, సీఎస్‌పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గోళ్ళ నారాయణరెడ్డి, పామూరు టీడీపీ యువ నాయకులు మెంటా నరసింహారావుల సమక్షంలో హ్యాపీ చిల్డ్రన్స్‌డే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై కిషోర్‌బాబు, టీడీపీ నాయకులు నారాయణరెడ్డి మాట్లాడుతూ బాలలను ఎదగనిద్దాం, వారి చదువును ప్రోత్సహిద్దాం అనే నినాదంతో సమాజంలో ముందుకు సాగాలన్నారు. ప్రతి పేద, మధ్య తరగతి వారికి ప్రభుత్వం ప్రోత్సహించి పాఠశాలల్లో ఉచిత విద్యనందించడమే కాక వారికి అమ్మకు వందనం కార్యక్రమం ద్వారా ప్రతి సంవత్సరం రూ.15వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్ల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు వేసుకోవాలన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నా ప్రభుత్వాన్ని సమర్ధించాలన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు పట్ల ఆకర్షితులవుతున్న ప్రజలు

### - మండల తెలుగు యువత అధ్యక్షులు మన్నం రమణయ్య

**పామూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఆదేశాల ప్రకారం కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సభ్యత్వ నమోదు క్యాక్రమానికి ప్రజలు విరివిగా ఆకర్షిలవుతూ స్వచ్ఛందంగా తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారని మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య తెలిపారు. మండలంలోని కంభాలదిన్నె గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు సూచనల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం గత పది రోజుల నుంచి విస్తృతంగా చేపట్టారు. రాష్ట్రంలోనే కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మూడో స్థానంలో ఉండటం ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో నిర్వహిస్తున్న ముఖాముఖి కార్యక్రమాలే నిదర్శనం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రతి పేదవానికి మేలు జరుగుతుందన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు స్వీకరిస్తే ప్రమాద భీమా రూ.5లక్షలు కుటుంబ యజమానికి అందజేస్తామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా లబ్ది పొందుతారని మన్నం రమణయ్య తెలిపారు.

## రిపేర్ సంస్థ ఆధ్వర్యంలో చిల్డన్స్ డే కార్యక్రమం

**చీరాల, నవంబర్ 15, ప్రభాతవార్త**




నియోజకవర్గంలోని జాండ్రపేట ప్రసాద్ నగర్ నందు శుక్రవారం రిపేర్ సంస్థ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేటపాలెం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్ పి.నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా విచ్చేసి చిల్డ్రన్స్‌డే ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అలానే ప్రిపేర్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించి వారిని అభినందించారు. అనంతరం పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.రవిచంద్ర, జి.ఆశ, మంజుల, రమణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అరుణశ్రీ చావలి, చివుకుల శ్రీలక్ష్మీ సంస్మర సభ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి ఆధ్వర్యంలో ఇటీవలే పరమపదించిన డాక్టర్ అరుణశ్రీ చావలి, చివుకుల శ్రీలక్ష్మీ సంస్మరణ సభ హౌసింగ్ బోర్డు లోని సమితి కార్యాలయంలో జరిగింది. డాక్టర్‌గా అధ్యాపకురాలిగా గాయనిగా అభ్యుదయ పథంలో ఎదిగి ఉన్నతమైన ఆశలతో ఎందరో విద్యార్ధులకు అభిమాన ఉపాధ్యాయునిగా పేరుగాంచిన సామాజిక కార్యకర్తల డాక్టర్ అరుణశ్రీ అకాల మరణం ఎంతో మందికి తీవ్రమైన దిగ్భ్రాంతిని గురి చేసిందని అలాగే ఎంతో కాలంగా శక్తి సదన్ మహిళా ఆశ్రమంలో రిహాబిలిటేషన్ ఆఫీసర్‌గా పని చేస్తూ కొన్ని వేల మంది అభాగ్యులైన స్త్రీలకు ఆదర్శప్రాయురాలుగా నిలిచిన స్నేహశీలి సౌమ్యురాలు, అతి చిన్న వయసులోని తన కుమారుడిని జడ్జిగా, కూతురిని సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిగా తన స్వశక్తిపై తీర్చిదిద్దిన సామాజిక కార్యకర్త చివుకుల శ్రీ లక్ష్మీ మరణం వ్యవస్థకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణఅధ్యక్షత వహించగా డాక్టర్ అరుణశ్రీ తండ్రి చావలి శాంతికుమార్, నాగభైరవ సాహితీ పీఠం అధ్యక్షులు నాగ భైరవ ఆదినారాయణరావు, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, సమితి కోశాధికారి బీరం అరుణ, డాక్టర్ నూనె అంకమ్మరావు, పూర్వ మహిళా కమీషన్ నెంబర్ తమ్మిశెట్టి రమాదేవి, నరసం జిల్లా ఉపాధ్యక్షులురాలు మారేపల్లి సూర్య కుమారి, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ కౌన్సిలర్ శనగపల్లి హరిశంకర్, కే.శాంతిలత, సీహెచ్ కనకదుర్గ, గుంటుపల్లి శ్రీదేవి, నాగేంద్రమ్మ, మౌలానుభాను, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన

**టంగుటూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**



57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా టంగుటూరు గ్రంధాలయంలో రెండో రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంధపాలకుడు గుమ్మడి వర్ధన్‌రాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆయుర్వేద డాక్టర్ వి.ప్రియాంక, ఆర్.కల్పన, శాతవాహణ హైస్కూల్ కరస్పాండెంట్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. అనంతరం విద్యార్ధులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

## పల్లెపండుగ పనులను పరిశీలించిన జిల్లా వాటర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ పీడీ విజయలక్ష్మీ

**వేటపాలెం, నవంబర్ 15, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాంగణంలో ఉన్న స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో శుక్రవారం చిన్నగంజాం వేటపాలెం, చీరాల ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో పనిలో ఎలాంటి నిర్లప్తత వహించిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పల్లె పండుగకార్యక్రమం పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓడరేవు రామాపురం తీర ప్రాంతాల్లో ప్లాంటేషన్ వర్కులను పరిశీలించినట్లు చెప్పారు. తీర ప్రాంతంలో సముద్రానికి రోడ్డు మధ్యలో ప్లాంటేషన్ నిర్వహించడానికి ఉన్న అవకాశాలను గురించి పరిశీలించామన్నారు. జిల్లావ్యాప్తంగా 4000 ల పనులు ప్రారంబించినట్లు తెలిపారు. స్థానిక సమస్యల ఏమైనా ఉంటే పరిష్కరించుకుని పనులు ప్రారంభం కాని చోట కూడా తక్షణమే పనులుప్రారంభించేందుకు చొరువ చూపాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులను సమన్వయం చేసుకోవాలన్నారు. అనంతరం పందిళ్లపల్లి సీసీ రోడ్డు నిర్మాణానికి జరుగుతున్న పనిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా దేశాయిపేట సచివాలయం నందు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనుల ప్రతిపాదనల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణానికి రెవెన్యూ మంత్రికి వినతి

### - మంత్రి అనగాని సానుకూల స్పందన: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, నవంబర్ 15, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలో సబ్ రిజిష్టర్ కార్యాలయం శిధిలావస్థకు చేరిందని నూతన భవనాలు నిర్మించాలని మన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ, రెవెన్యూ సబ్ రిజిస్ట్రర్ల శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్‌ని కలిసి సమస్యను వివరించం జరిగింది. త్వరలో సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఐదు నెలల కూటమి ప్రభుత్వం తీసుకున్న అనేక చారిత్రాత్మక నిర్ణయాలపై కొంత సేపు చర్చించారు. ముఖ్యంగా ల్యాండ్ టైటిల్ యాక్ట్ వద్దు రైతుల్లో ప్రజల్లో మంచి సానుకూలత వ్యక్తం అవుతున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, అదే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్ర లోకేష్ కృషితో మీరు ఈ బిల్లు ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేకూర్చడం ఎంతో మంచి పరిణామం అని ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు తెచ్చి పెడుతుందని డాక్టర్ లక్ష్మీ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో చర్చించగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీదేనని ఐదు నెలల కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని కోరారు.

## బైక్ దొంగలు అరెస్టు

**దర్శి, నవంబర్ 15, ప్రభాతవార్త**



ఇటీవల కాలంలో దర్శి చుట్టుపక్కల ఏరియాలలో మోటారు సైకిళ్ళ దొంగతనం జరుగుతున్న క్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఎలాగైనా చేధించాలని ఆదేశాలు ఇవ్వడంతో దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో దర్శి సీఐ రామారావు ఆధ్వర్యంలో రాయబడిన సమాచారంతో దర్శి ఎస్సై మురళి వారి సిబ్బందితో కలిసి పోతవరం గ్రామ శివారులో ఈ దినం వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానస్పందంగా 2 బైకులపై వెళ్తున్న నలుగురు వ్యక్తులను ఆపి వారిని విచారించగా వారి వద్ద ఉన్న 2 బైకులు దర్శి పోలీసు స్టేషన్ ఏరియాలో దొంగిలించబడిన వాహనాలుగా గుర్తించి వారిని పూర్తి స్థాయిలో విచారించగా ఆ నలుగురు గతంలో చేసిన బైకు దొంగతనాలు అన్నింటిని ఒప్పుకున్నారు. వారు దర్శి పోలీసు స్టేషన్ ఏరియాలో ఏడు బైక్‌లు, ప్రకాశం జిల్లా కనిగిరి, పొదిలి, ఏరియాలలో గుంటూరు, పల్నాడు బాపట్ల జిల్లాలో కూడా 10 బైకులను దొంగతనాలు చేసినట్లు ఒప్పుకొని వాటన్నింటిని దేవవరం గ్రామస్తుడు గోపి అనే బైక్ మెకానిక్‌కు అమ్మినట్లు చెప్పగా వెంటనే దర్శి ఎస్సై మురళి ఆ నలుగురిని అదుపులోకి తీసుకుని సదరు బైక్ మెకానిక్ గోపి వద్ద నుండి 15 బైకులను స్వాధీనం చేసుకొని మొత్తం 5 మందిని ఈ దినం మధ్యాహ్నం అరెస్టు చేసి 17 బైకులను స్వాధీనం చేసుకోవడమైంది.

## కార్తీక పౌర్ణమి పూజల్లో పాల్గొన్న యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి

**దర్శి, నవంబర్ 15, ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, దర్శి కౌన్సిలర్ వీసీ రెడ్డి.ఈ సందర్భంగా త్రిపురాంతకంలోని శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి, బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, గుడి ఈవో చెన్నకేశవరెడ్డి, ఎస్‌వి సుబ్బారెడ్డి, వీసీరెడ్డి, నాయకులు, అబిమానులు.

## గ్రంధాలయంలో రెండో రోజు పుస్తక ప్రదర్శన

**దర్శి, నవంబర్ 15, ప్రభాతవార్త**



శాఖా గ్రంధాలయం దర్శిలో 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా రెండో రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఎంఈఓ రఘురామయ్య, ఎంఈఓ-2 రమాదేవి, వి.వెంకటరావు జైల్ సూపరింటెండెంట్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు అట్లూరి రామారావు హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రంధాలయాలు దేవాలయాతో సమానమని, విద్యార్ధులందరూ సమయం దొరకినప్పుడల్లా గ్రంధాలయాలకు వెళ్లి పుస్తకాలను చదివి జ్ఞానాన్ని సంపాదించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకురాలు విజయ కుమారి, నాగార్జనరెడ్డి, బీడీసీఎల్ సుధాకర్ పాల్గొన్నారు.

## గోకులం షెడ్డును తనిఖీ చేసిన అధికారులు

**టంగుటూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**



టంగుటూరు గ్రామ పంచాయతీ నందు నల్లూరి వెంకటేశ్వర్లు అనే రైతు ఉపాధి హామీ నిధులతో కట్టిన గోకులం షెడ్డును పంచాయతీ రాజ్ కమీషనర్ వీఆర్ కృష్ణతేజ విజయట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరక్టర్ జోసఫ్ కుమార్, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరక్టర్ పి.వెంకటస్వామి, మండల నాయకులు జయంతిబాబు, వెంకటేశ్వర్లు, విజయకుమార్, మండల పరిషత్ అధ్యక్షులు పటాపంజుల కోటేశ్వరమ్మ, సర్పంచ్ మమత, ఉప సర్పంచ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరించాలని సీపీఎం ధర్నా

**ముండ్లమూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**




ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం దగ్గర సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిచడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ అధిక ధరలను తగ్గించాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గం చూపాలని, దళితులు గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు సమస్యను పరిష్కరించాలని, విద్యుత్ ఛార్జిలు తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బోడపాటి హనుమంతరావు, పంట ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, గంగినేని సత్యం, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, రవి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖులు

**కనిగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం చాకిరాల, పునుగోడు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ ఉపాధ్యక్షుడు రాచపూటి వెంకటేశ్వర్లు, కనిగిరి శ్రీ విజయ మార్తాండేశ్వర దేవస్థానం చైర్మన్ గొంట్ల మల్లిఖార్జునరావు, బాబాయ్ హోటల్ అధినేత అంబటి శ్రీనివాసులురెడ్డి, వాగిచర్ల వెంకటేశ్వర్లు, కోట కొండలు, రాచర్ల వెంకట నరేష్ కుమార్, మామిడి రమేష్, పైడిమర్రి బాజీరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి:జడ్పీటిసి

**కనిగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త**




గ్రామ పంచాయతీలలో 2025-26 సంవత్సరానికి గాను గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకోవాలని జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం తెలిపారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2025-26వ ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ కొరకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది. ఎంపీడీఓ హనుమంతరావు, ఈవోపీఆర్డీ రామ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రణాళిక అనేది గ్రామ అభివృద్ధి కొరకు ఎంతో దోహదపడుతుందని ముందస్తుగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సహాయ సహకారాలతో మంచి ప్రణాళికలు రూపొందించుకోవాలని అలాగే నిబంధనల ప్రకారం మనకు వచ్చే ఆదాయ వనరులకు అనుగుణంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని వారు తెలిపారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఆయా గ్రామాల్లోని ఎంపీటీసీలు, వార్డు మెంబర్లతో కలిసి సమిష్టిగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని గ్రామాలలో పర్యటించి అక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలో ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయి, వాటనన్నింటిని పరిశీలించి పక్కాగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని వారు తెలిపారు.

## దళిత ప్రజలకు బడ్జెట్లో తీవ్ర అన్యాయం

**కనిగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని దళిత ప్రజలకు బడ్జెట్‌ల్లో తీవ్ర అన్యాయం జరిగిందని దళిత మక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 శాతం ప్రకారం దళిత వర్గాలకు రావాల్సిన 48 వేల కోట్లు రావాల్సి ఉండగా కేవలం 18 వేల 497 కోట్లు చూయించి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ఎస్టీ సామాజిక వర్గానికి 21 వేల కోట్లు రావాల్సి ఉండగా కేవలం రూ.7557 కోట్లు మాత్రమే కేటాయించారని ఇది దళిత గిరిజన వర్గాలకు ఏ మాత్రం సహేతుకమైన నిర్ణయం కాదని, ఈ బడ్జెట్లో దళిత ప్రజలకు గిరిజన ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పీజీ విద్యార్థులకు రద్దు చేసిన స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని, అదే విధంగా సాంఘిక సంక్షేమ శాఖలో ఉన్న హాస్టళ్లకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## షిర్డీ సాయిబాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**కనిగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త**

కనిగిరి శ్రీషిర్డీ సాయిబాబా దేవస్థానంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భవాని శంకర స్వామికి ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు. భక్తులు నాగేంద్ర స్వామి వద్ద కార్తీక దీపం వెలిగించారు. పూజ్య గురుదేవులు శ్రీ అమ్మల సాంబశివరావు శిష్యులు సాయి పురోహిత కే.నాగభూషణం ఆధ్వర్యంలో శ్రీషిర్డీ సాయి సేవాశ్రమం, మండాదివారిపల్లె ఆధ్వర్యంలో కాకడ హారతి అనంతరం బాబాకు సుప్రభాతం, అభిషేకం, సామూహిక ఉచిత సాయి సత్య వ్రతములు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. తదుపరి పురవీధుల్లో బాబా గ్రామోత్సవం జరిగింది. సాయంత్రం జ్యోతిర్లింగార్చన కార్యక్రమం, జ్వాలాతోరణం కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మీ దంపతులు, కుందురు తిరుపతిరెడ్డి, శారద దంపతులు నిర్వహించారు. ఆలయ పూజారులు శ్రీ మణికంఠ స్వామి, ప్రిన్స్ స్వామి, నారాయణ స్వాములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. పై కార్యక్రమాల ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఈర్ల గురవయ్య, ఏసీ చెంచులు, మండల వెంకటేశ్వర్లు, శ్రీ సాయి మహిళా సేవా బృందం సభ్యులు నిర్వహించారు.

## నాగదేవత హోమంలో పాల్గొన్న దారపనేని

**కనిగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త**



మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు సతీసమేతంగా కాకొల్లు వారిపల్లెలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా నాగార్పమ్మ దేవస్థానంలో నాగదేవత హోమం కార్యక్రమం వేద పండితులు వితపు కుమారస్వామి సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. నాగదేవత హోమం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నాగదేవతను దర్శించుకొని కొకొల్లు నాగేశ్వరరావు సోదరుడు కొండప నాయుడులకు పట్టు వస్త్రాలు బహుకరించారు. నాగదేవత హోమం కార్యక్రమాన్ని ఎంతోదిగ్వి జయంగా నిర్వహించిన వేద పండితులు వితపు కుమారస్వామిని దారపనేని చంద్రశేఖర్, కాకొల్లు నాగేశ్వరరావులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి జయరామిరెడ్డి, చంద్ర ఉమామహేశ్వరరావు, వడ్లమూడి నాగేంద్ర, కేవీఆర్, కాకర్ల కుటుంబ సభ్యులు, గొడుగులూరి వారి కుటుంబ సభ్యులు, మన్నంవారి కుటుంబ సభ్యులు, దుగ్గినేని వారి కుటుంబ సభ్యులు, రాయవరపు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

**చీరాల, నవంబర్ 15, ప్రభాతవార్త**



గత రెండు రోజుల్లో కురిసిన వర్షాలకు పంట నష్టం అంచనా వేసేందుకు గాను స్థానిక మండల వ్యవసాయాధికారి, ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు కలిసి వాడరేవు, బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం, గవినివారి పాలెం గ్రామాల్లో క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. వర్షపాతం సరాసరి 87.8 ఎం ఎంగా నమోదు అయింది. వరి పంటలో సస్యరక్షణ చర్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రమేష్, హదసా, శ్రావ్య, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య దంపతులు

**చీరాల, నవంబర్ 15, ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బోళాశంకరుడైన ఆ పరమ శివుడు ప్రజలందరికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఓడరేవు నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ధర్మపత్ని బాలకొండమ్మ అనంతరం వాడరేవు రామాపురం పొట్టిసుబ్బయ్య పాలెంలో పర్యటించి సముద్ర స్నానాలక విచ్చేయుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలందరికి కార్తీకపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## పసుపుగల్లు చేపల చెరువు వేలం పాట రూ.22.30లక్షలు

### - పాట దక్కించుకున్న కంచుమాటి శ్రీను

**ముండ్లమూరు, నవంబర్ 15, ప్రభాతవార్త**




ముండ్లమూరు మండలంలోని పసుపుగల్లు పంచాయతీ పరిధిలోని చింతలపూడి చాపల చెరువుకు శుక్రవారం పసుపుగల్లు సచివాలయంలో కార్యదర్శి మౌలాలి వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటను డీఎల్పీఓ, ఎంపీడీఓ, ఈవోఆర్డీ నిర్వహించాలి. అయితే గ్రామ క్యాదర్శి వేలంపాట నిర్వహించడంతో గ్రామస్తులు, అధికారులు లేకుండా పాట నిర్వహిస్తున్నారని అడిగారు. గతంలో ఈ చేపల చెరువు రూ.45.50 లక్షలకు పోయింది. చింతలపూడి గ్రామ సర్వే నెంబరు 236 లోని 78.84 ఎకరాల చేపల చెరువు వేలంపాట నిర్వహించగా 8 మంది ఒక్కొక్కరు రూ.5లక్షలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. వేములబండ గ్రామానికి చెందిన కంచుమాటి శ్రీనివాసరావు రూ.22.30లక్షలు వేలం పాడి చేపల చెరువు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరగాని బాలసుందరరావు, ఎంపీటీసీ దాసరి పెద్ద అంజయ్య, మాజీ సర్పంచ్ ఇందూరి బుచ్చిరెడ్డి, టీడీపీ నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, నవ్వులూరి అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

16-11Pg5.qxd:16-11Pg5.qxd 01/01/01 7:28 AM Page 1



# 80 గంటలు పని చేస్తేనే 'డోజ్'లో జాబ్



## అటువంటి వారికే అవకాశమన్న ట్రంప్ అధికారులు
## దరఖాస్తులను స్వయంగా పరిశీలించనున్న ఎలాన్‌మస్క్, రామస్వామి

**వాషింగ్టన్, నవంబరు 15:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలకు కీలక బాధ్యతలు అప్పగించారు. వీరిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డిఒజిఇ) సంయుక్త సారథులుగా నియమించిన విషయం తెలిసిందే. కాగా ఈ శాఖ సోషల్ మీడియా ఎక్స్‌లో పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. మస్క్, వివేక్ కోసం వారానికి 80 గంటలు పనిచేసేవారు, హై ఐక్యూతో పనిచేసేవారు ఈ శాఖకు కావాలని సంబంధిత వర్గాలు అభ్యర్థించాయి. డోజ్ కోసం పని చేయాలనుకునేవారు ఈ శాఖకు కావాలని సంబంధిత వర్గాలు అభ్యర్థించాయి. డోజ్ కోసం పని చేయాలనుకునేవారు ఎక్స్‌లోని తమ అధికారిక ఖాతాకు దరఖాస్తులు పంపించాలని కోరాయి. అయితే ఎక్స్ ప్రీమియం అకౌంట్ సబ్‌స్క్రిప్షన్ ఉన్న వారు మాత్రమే ఈ పోస్టులకు అర్హులని, ఎంపిక చేసిన 1 శాతం దరఖాస్తులను ఎలాన్ మస్క్, వివేక్ పరిశీలిస్తారని వెల్లడించారు. అంతేకాకుండా పార్ట్‌టైమ్ ఐడియాలు ఇచ్చేవారు తమకు అవసరం లేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో పని చేయాలనుకునేవారు తమ రెజ్యూమోలను ఎక్స్‌లో డైరెక్ట్ మెసేజ్ ద్వారా పంపాలని కోరారు. కాగా ఈ వారం ప్రారంభంలో రూపొందించిన ఈ ఖాతా ఇప్పటికే 1.2 మిలియన్ల మంది ఫాలోవర్లను సంపాదించుకుంది.

ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందని.. ప్రభుత్వ వ్యవస్థల్లో సమూల మార్పులే లక్ష్యంగా 'డోజ్' ప్రాజెక్టు రూపొందించామని అధికారులు పేర్కొన్నారు. ఈ శాఖను సమర్థంగా ముందుకు తీసుకువెళ్లి ప్రభుత్వ వ్యవస్థల్లో మస్క్, వివేక్ మార్పులు తెస్తారని తాను ఆశిస్తున్నట్లుగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. యేటా ప్రభుత్వం ఖర్చు పెడుతున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికడతామన్నారు. ఫెడరల్ సంస్థలను పునర్నిర్మించి మస్క్, వివేక్ తన పాలనకు మార్గం సిద్ధం చేస్తారని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. 'సేవ్ అమెరికా' ఉద్యమానికి ఈ మార్పులు తప్పనిసరి అని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులకు కత్తెర వేయాలని వారిరువుని ఆదేశించారు. గతంలో ఓ కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తున్నదని దుయ్యబట్టారు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తే దాదాపు రూ.168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని అన్నారు. దీని కోసం ట్రంప్ ప్రభుత్వం సమర్థత విభాగం కృషి చేస్తుందని మస్క్ పేర్కొన్నారు.



## గిరిజన నేత బిర్సాముండాకు నివాళులర్పించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, నవంబరు 15:** గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సా ముండా జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనకు ఘన నివాళి అర్పించారు. పార్లమెంటు కాంప్లెక్స్‌లోని శక్తిప్రేరణస్థల్ వద్ద ఉన్న బిర్సా ముండా విగ్రహం వద్ద రాష్ట్రపతి ముర్ము నివాళులు అర్పించారు. ఈరోజును దేశవ్యాప్తంగా జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా జరుపుకుంటున్నారు. రాష్ట్రపతితోపాటు ఉపాధ్యక్షుడు జగదీప్‌ధంకర్; లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్‌లు కూడా ఈ నివాళిఅర్పించిన వారిలో ఉన్నారు. రాష్ట్రపతి అక్కడినుంచి వెళ్లినవెంటనే ఉపాధ్యక్షుడు ధంకర్; స్పీకర్ ఓం బిర్లాలు గిరిజనవాయిద్యాలతో కొంతసేపు వారితో కలిసి వాయిద్యాలను మోగించారు. 2021 నుంచి బిర్సా ముండగా జయంతిని దేశవ్యాప్తంగా జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా నిర్వహిస్తున్నారు. దేశ అభ్యున్నతికోసం త్యాగాలు చేసిన గిరిజన హీరోల సంస్మరణార్థం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. మాతృభూమి పరిరక్షణకు బిర్సా ముండా ప్రాణత్యాగంచేసారని అన్నారు. అదేవిధంగా గవర్నర్ సంతోష్‌కుమార్ గాంగ్వార్ గిరిజన నేతకు పూలమాలలతో నివాళులర్పించారు. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ మాట్లాడుతూ ఈరోజు జార్ఖండ్‌ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అని గిరిజన దిగ్గజ నేత సాహసోపేతమైన పోరాటంతోనే రాష్ట్రం వచ్చిందని, ఇదేరోజు జార్ఖండ్ రాష్ట్రం ఆవిర్భవించడం కూడా జరిగిందని అందుకే ఈరోజు జార్ఖండ్ ప్రజలకు ఎంతోముఖ్యమైన రోజు అని బిర్సా ముండాకు ఆయన ప్రత్యేక నివాళులు అర్పించారు.



## హోంమంత్రి అమిత్‌షా హెలికాప్టర్ తనిఖీచేసిన ఎన్నికల అధికారులు

**ముంబయి, నవంబరు 15:** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బ్యాగేజిని కూడా ఎన్నికల అధికారులు తనిఖీలుచేసారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారానికి వెళుతుండగా ఆయన కాన్వాయ్‌ను నిలిపివేసి లగేజ్ తనిఖీచేసారు. అత్యంత ఉన్నతస్థాయి నాయకులయినా సరే ఎన్నికల సంఘం పరిశీలిస్తుందని సిఇసి స్పష్టంచేసినట్లుగానే ఎన్నికల అధికారులు తమ తనిఖీలు ముమ్మరంచేసారు. తన సోషల్‌మీడియా వెబ్‌సైట్ ఎక్స్‌లో అమిత్‌షా పోలింగ్ అధికారులు తన బ్యాగేజిని తనిఖీచేస్తున్న ఫోటోలను పోస్టుచేసారు. హింగోలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొనేందుకు వస్తున్న సందర్భంగా ఈ తనిఖీలు జరిగాయి. అంతేకాకుండా షా తనపోస్టులో ఎన్నికల ప్రచారం సందర్భంగా హింగోలి అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతంలో నా హెలికాప్టర్‌ను ఎన్నికల సంఘం అధికారులు తనిఖీలుచేసారని బిజెపి నిరంతరం నిష్పాక్షిక ఎన్నికలనే విశ్వసిస్తుందని, ఆరోగ్యకరమైన ఎన్నికల వ్యవస్థ ఉండాలని ఎన్నికల సంఘం రూపొందించిననిబంధనలు ఖచ్చితంగా అమలుకావాలని ఆయన తన పోస్టులో వివరించారు. కేంద్రప్రజాప్రతినిధులు అయినా సరే మనమంతా ఎన్నికల విధులను నిష్పాక్షికంగా నిర్వర్తించేందుకు వీలుగా వారందరికీ సహకరించాల్సిందేనని అదే పటిష్టమైన ప్రజా స్వామ్య వ్యవస్థకు నిదర్శనంగా నిలుస్తుందని అమిత్‌షా తన పోస్టులో వివరించారు.

# టీకాలను వద్దనే కెన్నడీ జూనియర్‌కు ఆరోగ్యశాఖ

## డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

**వాషింగ్టన్, నవంబరు 15:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. తన కార్యవర్గ కూర్పుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన రిపబ్లికన్ నేత.. కీలక పదవుల నియామకానికి భారీ కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే తన విజయంలో ప్రముఖ పాత్ర పోషించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్, ఇండో అమెరికన్ వివేక్ రామ స్వామికి కీలక బాధ్యతలు అప్పగించిన విషయం విదితమే. తాజాగా అమెరికా తదుపరి ఆరోగ్యమంత్రిగా మాజీ డెమోక్రటిక్ నేత రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్‌ను నామినేట్ చేశారు. ఈ మేరకు తాజాగా తన నిర్ణయాన్ని ప్రకటించారు. 'ఆరోగ్యం, మానవ సేవల మంత్రిత్వ శాఖ అధిపతిగా రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ పేరు ప్రకటించడం ఆనందంగా ఉంది. శాస్త్రీయ పరిశోధనల్లో ప్రమాణాలను పెంచి, ఆరోగ్య విభాగాల్లో



ఆయన పారదర్శకత తీసుకొస్తారని విశ్వసిస్తున్నా. దీర్ఘకాల వ్యాధుల వ్యాప్తిని అరికట్టి అమెరికాను మళ్లీ ఆరోగ్యకర దేశంగా మార్చేస్తారని నమ్మకంగా ఉన్నా' అని ట్రంప్ తన 'ట్రూత్' పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ నామినేషన్‌ను యుఎస్ సెనేట్ ఆమోదించాల్సి ఉంటుంది. అమెరికాలోని ప్రముఖ రాజకీయ కుటుంబ వారసుడిగా, లాయర్‌గా జూనియర్ కెన్నడీ సుపరిచితం. మాజీ అటార్నీ జనరల్ రాబర్ట్ ఎఫ్ కెన్నడీ కుమారుడే ఈ జూనియర్ కెన్నడీ. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీకి దగ్గరి బంధువు.

గతంలో వ్యాక్సిన్లకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి గత యేడాది జరిగిన డెమోక్రటిక్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో జో బైడెన్‌కు పోటీగా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం బరిలోకి దిగారు. ఆ తర్వాత స్వతంత్ర అభ్యర్థిగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు. అనంతరం డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతు ప్రకటిస్తూ పోటీ నుంచి వైదొలిగారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరలో రిపబ్లికన్ నేతతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొని ఆయన విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈక్రమంలోనే కాబోయే అధ్యక్షుడు ట్రంప్ తన కార్యవర్గంలో చోటు కల్పించారు.



## గుజరాత్ తీరంలో 700 కిలోల మెథ్ స్వాధీనం
### బహిరంగ మార్కెట్‌లో రూ.1700 కోట్ల విలువ
### ఎనిమిది మంది ఇరాన్ దేశస్తుల అరెస్టు

**అహ్మదాబాద్, నవంబరు 15:** గుజరాత్ తీరంలో ఒక రిజిస్టరుకాని నౌకనుంచి నార్కోటిక్స్ అధికారులు జరిపిన ఆకస్మిక దాడుల్లో సుమారు 1700 కోట్ల విలువైన మెథంఫెటమైన్ మత్తు మందును స్వాధీనంచేసుకున్నారు. భారత ప్రాదేశిక జలాల్లోకి వచ్చిన ఈ రిజిస్టరుకాని నౌక నుంచి 700 కిలోల మెథంఫెటమైన్‌ను పట్టుకున్నట్లు నార్కోటిక్స్ అధికారులు తెలిపారు. గుజరాత్‌పోలీసులు, భారత నౌకాదళం, నార్కోటిక్స్ సంయుక్త ఆపరేషన్‌లో ఇంత భారీ మొత్తం పట్టుబడటం ఇదే మొదటిసారి. మెథ్‌తోపాటు ఎనిమిది మంది విదేశీయులు కూడా పట్టుబడ్డారు. వారివద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు కూడా లేకపోవడంతో వారిని అరెస్టుచేసారు. వారంతా ఇరాన్ దేశస్తులని నేవీ అధికారులు తెలిపారు. నార్కోటిక్స్ విభాగం డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఆపరేషన్స్ గ్యానేశ్వర్‌సింగ్ మాట్లాడుతూ స్పష్టమైన సమాచారం తమకు అందిందని, అన్‌రిజిస్టర్డు నౌకలో భారీ మొత్తం డ్రగ్స్ వెళుతున్నట్లు తేలిందని, ఎలాంటి రిజిస్ట్రేషన్‌లేకుండా భారత జలాల్లోకి ప్రవేశిస్తున్నట్లు కూడా గుర్తించి వెంటనే మాటువేసి పట్టుకున్నట్లు తెలిపారు. సాగర్‌మంథన్ కోడ్‌నేమ్‌తో నిఘా వేగుల సమాచారంతో భారత జలాల్లోకి వస్తున్నట్లు గుర్తించామని, మారిటైమ్ పెట్రోలింగ్ నౌకలను వెంటనే అప్రమత్తంచేసి ఆప్రాంతానికి వెళ్లి నౌకను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలోనే సాగర్‌మంథన్ ఆపరేషన్‌ను ప్రారంభించారు. ఎన్సీబీ అధ్వర్యంలో ఎన్సీబీ కేంద్ర కార్యాలయం అధికారులు, నౌకాదళం నిఘా విభాగం, ఇండియన్ కోస్ట్‌గార్డ్, గుజరాత్ ఎటిఎస్‌లు సంయుక్తంగా సముద్ర జలాల్లో యాంటి ఆపరేషన్లు చేపట్టిన సంగతి తెలిసిందే. మత్తు ఉత్పత్తుల అక్రమ రవాణాతోపాటు సముద్రమార్గంలో దేశభద్రతకు ముప్పు పొంచి ఉండే ప్రమాద ఘంటికలు ఎదురవుతుండటంతో ఈ సాగర్ మంథన్ ప్రారంభించారు. ఇండియన్ కోస్ట్‌గార్డ్ సహకారంతో ఇప్పటివరకూ ఎన్సీబీ 3400 కిలోల నార్కోటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఇప్పటివరకూ భారత్‌లో 11 ఇరాన్‌దేశవస్తులు, 14 మంది పాకిస్థానీయులను అధికారులు అరెస్టు చేసారు. మొత్తం అందరూ ఇపుడు జైలులో ఉన్నారు. వీరిపై విచారణ జరగాల్సి ఉంది. దేశంనుంచి నిషేధిత డ్రగ్స్‌ను నిర్మూలించేందుకుగాను కేంద్రం ఇటీవలే ఎన్సీబీకి 111 పోస్టులు అదనంగా మబంజూరు చేసింది. వాటిలో ఐదుగురు ఎస్పీ స్థాయి అధికారులుంటారు. ప్రస్తుతం ఉన్న 425 పోస్టులకు అదనంగా ఈ 111 పోస్టులు కొత్తగా మంజూరు చేసింది.

# సాంకేతిక లోపంతో మోడీ విమానం నిలిపివేత

## క్లియరెన్స్ రాక రాహుల్‌గాంధీ హెలికాప్టర్‌కూ బ్రేక్



**న్యూఢిల్లీ, నవంబరు 15:** ప్రధాని నరేంద్రమోడీ ప్రయాణిస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ సాంకేతిక లోపం ఎదుర్కొనడంతో కొంతసేపు పర్యటనకు అంతరాయం కలిగింది. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో శుక్రవారం మధ్యాహ్నం మోడీ ప్రయాణిస్తున్న విమానం సాంకేతికసమస్యలు ఎదుర్కొంది. అందువల్ల వెంటనే ఎయిర్‌పోర్టులోనే నిలిపివేసి లోపాన్ని సరిచేసేంతవరకూ మరో విమానాన్ని దేవ్‌ఘర్‌కు పంపించారు. దేశరాజధానికి తిరిగి వచ్చేందుకు వీలుగా వెంటనే ఎయిర్‌ఫోర్స్ అధికారులు మరో విమానం పంపించారు. ప్రధాని జార్ఖండ్‌లో రెండుర్యాలీల్లో పాల్గొన్నారు. గిరిజన మహానేత బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌ను అక్కడ జరుపుకుంటారు. రెండో విడత పోలింగ్‌కూడా సమీపిస్తుండటంతో మోడీ ఈ రెండుర్యాలీల్లోను పాల్గొన్నారు. దేవ్‌ఘర్‌కు 80 కిలోమీటర్ల దూరంలోనే జార్ఖండ్‌లోని గోడ్డాలో కూడా రాహుల్‌గాంధీ హెలికాప్టర్ 45 నిమిషాలపాటు నిలిచిపోయింది. ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో అక్కడే నిలిచిపోయింది. కేవలం కావాలని కుట్రపూరి తంగానే మా నాయకుడి ప్రచారాన్ని నిలిపివేసారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. పిఎం మోడీ సభ జరిగిన తర్వాతనే ఇవ్వాలన్న కుట్ర తోనే క్లియరెన్స్ ఇవ్వలేదన్నారు. 45 నిమిషాల తర్వాత హెలికాప్టర్‌ను అనుమతించారు. ప్రధాని మోడీ కూడా తన ర్యాలీల్లో కాంగ్రెస్ పార్టీనే లక్ష్యంగాచేసుకుని విమర్శల దాడిచేసారు. యువరాజు అంటూ రాహుల్‌ను సంభోదిస్తూ రిజర్వేషన్ల రద్దుకు కుట్రలుచేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ ఒబిసి కులాల రిజర్వేషన్లను తొలగించి వారిని మరింతగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారన్నారు. అలాంటి కుట్రలన్నింటినీ తిప్పికొడతామని చెప్పారు. జార్ఖండ్ ముక్తిమోర్చా రాష్ట్రంలో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని, వారిని శాశ్వత నివాసులుగా హోదా ఇస్తూరాజకీయ లబ్ది పొందుతున్నదన్నారు. ఇదే ఆరోపణలు మరికొందరు బిజెపి నేతలు కూడా చేసారు. హోం మంత్రి అమిత్‌షా సైతం ఇదే ఆరోపణ చేసారు. రాహుల్‌గాంధీ మాత్రం గోడ్డా జిల్లాలో జరిగిన ర్యాలీల్లో దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని అప్పుడే అధికార బిజెపిలో వణుకు ప్రారంభం అవుతుందన్నారు. కులగణన ఖచ్చితంగా జరిగి తీరాలని, 50శాతం రిజర్వేషన్ల పరిమితులు ఎత్తివేయాలని, ఆయన అన్నారు. అయితే ప్రధాని మాత్రం ఆయన ఏం చేయాలనుకుంటే అది చేసేస్తారని ఎద్దేవా చేసారు.

## 'ఆత్మాహుతి' ఆయుధాలను భారీగా ఉత్పత్తి చేయండి
### ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ఆదేశం

**ప్యాంగ్‌యాంగ్, నవంబరు 15:** భారీ మొత్తంలో ఆత్మాహుతి డ్రోన్లను తయారుచేయాలని ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రష్యా సేనలతో కలిసి ఉక్రెయిన్ సరిహద్దుల్లోకి ప్యాంగ్‌యాంగ్ సేనలు చేరిన సమయంలో ఆయన ఆదేశాలు మరింత ఆందోళనకరంగా మారాయి. కిమ్ గురువారం ఓ ఆత్మాహుతి డ్రోన్ పరీక్షలో నేరుగా పాల్గొన్నారు. భూఉపరితలంపై, సముద్రంలోని లక్ష్యాలను ఆ డ్రోన్ ఛేదించింది. ఆ మర్నాడే సూసైడ్ డ్రోన్లను భారీ మొత్తంలో ఉత్పత్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది. 'వీలైనంత వేగంగా డ్రోన్ల ఉత్పత్తిని మొదలు పెట్టాలని ఆయన నొక్కి చెప్పారు' అని కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ కథనంలో పేర్కొంది. అత్యంత తేలిగ్గా వినియోగించే శక్తిమంతమైన ఆయుధంగా దీనిని కిమ్ అభివర్ణించారని తెలిపింది. ఈ యేడాది ఆగస్టులో ఉత్తరకొరియా తొలిసారి ఆత్మాహుతి డ్రోన్లను ప్రదర్శించింది. రష్యా దోస్తీతో సంపాదించిన టెక్నాలజీతో వాటిని ఉత్తరకొరియా నిర్మించినట్లు నాడు పలువురు నిపుణులు పేర్కొన్నారు. 2022లో కూడా కిమ్ సేనలు చిన్నచిన్న డ్రోన్ల దండును



దక్షిణ కొరియా సరిహద్దులకు తరలించాయి. నాడు వాటిని కూల్చలేక సియోల్ సేనలు అవస్థలు పడ్డాయి. ఆ తర్వాత ఆ దేశం డ్రోన్ ఆపరేషన్స్ కమాండ్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది.

**ఇజ్రాయెల్ నుంచి దొంగిలించిన టెక్నాలజీనా..?**

ఉత్తరకొరియా ఈ యేడాది ఆగస్టులో పరీక్షించిన డ్రోన్లు ఇజ్రాయెల్‌కు చెందిన హారోప్, హీరో-30, రష్యాలోని లాన్సెట్-3లను పోలి ఉన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్‌లో ఇరాన్ హ్యాకింగ్‌కు పాల్పడి ఈ సాంకేతికతను దొంగిలించి మాస్కో చేతికి అప్పజెప్పి ఉండొచ్చని.. కిమ్ సేనలు ఈ టెక్నాలజీ రష్యా నుంచి సంపాదించి ఉండొచ్చని భావిస్తున్నారు.

# వచ్చే ఐదేళ్లలో భారత్ ఆర్థికవృద్ధి 7.7%

## క్రిసిల్ రేటింగ్స్ అంచనా

**న్యూఢిల్లీ, నవంబరు 15:** భారత ఆర్థికవ్యవస్థ రానున్న ఐదేళ్లకాలంలో 6.7శాతం వృద్ధిని నమోదుచేస్తుందని ఆర్థిక వ్యవస్థల రేటింగ్ సంస్థ క్రిసిల్ వెల్లడించింది. 2025 నుంచి 2031 మధ్యకాలంలో ఏడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను టచ్‌చేస్తుందని సంస్థ వెల్లడించింది. కరోనా ముందున్న దశాబ్దం నాటి ఆర్థిక వ్యవస్థల వృద్ధిని తాకుతుందని, అంటే 6.6శాతంగా నమోదవుతుందని వెల్లడించింది. భారత జిడిపి కూడా 6.8శాతంగా ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో నమోదు కావచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ వడ్డీరేట్లు, కఠినమైన రుణ పరపతి నిబంధనలు కారణంగా అర్బన్ డిమాండ్‌పై కొంత ప్రభావం చూపిస్తుందనిక్రిసిల్ అంచనా వేసింది. రిటైల్‌ద్రవ్యోల్బణం కూడా 4.5శాతంగా ఉంటుంది. అంతకుముందు ఏడాది నమోదయిన 5.4శాతంనుంచి కొంతమేర తగ్గి 4.5శాతంగా రావచ్చని అంటే ఆర్బీఐ అంచనాలకు అటూ ఇటూగా నమోదవుతుందని క్రిసిల్ వెల్లడించింది. అయితే వాతావరణ పరిస్థితులు, భౌగోళిక అనిశ్చిత వాతావరణం ఆర్థికవృద్ధి, ద్రవ్యోల్బణ అంచనాలకు కీలకం అవుతాయని కూడా క్రిసిల్ వెల్లడించింది. ఖరీఫ్ నాట్లు ఈసారి ఆయకట్టు భారీగాపెరిగింది. అకాల వర్షాలు కూడా ఇందుకు దోహదం చేసాయి. ఇక రానున్న కాలంలో ప్రతికూల వాతావరణ పరిస్థితి ఆహారద్రవ్యోల్బణానికికొంత సమస్యను తెస్తుందని, అంతేకాకుండా వ్యవసాయ రాబడులకు కొంతమేర విఘాతం కలుగవచ్చని కూడా క్రిసిల్ ఆర్థికవేత్తలు వెల్లడించారు. ఇక భౌగోళిక ఉద్రిక్తతలు మరికొంత పెరిగాయంటే సరఫరా వ్యవస్థలపై ప్రభావం పడుతుందని, వాణిజ్యం దెబ్బతింటుందని, చమురుధరలు పెరుగుతాయని, ద్రవ్యోల్బణం మరింతపెరిగే ప్రమాదం లేకపోలేదని వెల్లడించింది. దీనివల్ల ఉత్పత్తి వ్యయాలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదు. భారత కరెంటు





ఖాతాలోటు కూడా ఇప్పటివరకూ రక్షణాత్మక స్థితిలోనే ఉంది. సేవల ఎగుమతులు, ఆరోగ్యకరమైన జమల రాక పెరుగుతుండటంతో జిడిపిలో ఒకటిశాతం పెరిగే అవకాశం ఉం టుందని అంచనావేసింది. 2024-25 సంవత్సరంలో గత ఏడాది నమోదయిన 0.7శాతంకంటే పెరిగి ఒకటిశాతానికి చేరు తుందని వెల్లడించింది. ఇక వాణిజ్యమంత్రిత్వ శాఖ ఎగుమతుల డేటాను విడుదలచేసింది. వాణిజ్య ఎగుమతులు 17.25శాతంపెరిగి 39.20 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అదే గత ఏడాది అక్టోబరునెలలో 33.43 బిలియన్ డాలర్లతోపోలిస్తే కొంతమేర పెరిగాయి. ఎగుమతుల్లో రెండంకెల వృద్ధి ఇంజినీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, సేంద్రీయ,రసాయనాలు టెక్స్‌టైల్స్ వంటి వాటిలో వృద్ధినమోదయింది. దీనితో భారత్‌లోని ఉత్పత్తిరంగానికి మరింతగా వెన్నుదన్ను లభించినట్లయింది. ఇక భారత్ అక్టోబరు నెల మొత్తం ఎగుమతులను పరిశీలిస్తే 73.21 బిలియన్‌డాలర్లుగా ఉంది. 19.08శాతంగా వృద్ధి ఉంది. మొత్తం దిగుమతులు అంటే వాణిజ్య దిగుమతులు, సేవలరంగం దిగుమతులు చూస్తే అక్టోబరులో 83.33 బిలియన్ డాలర్లుగా ఉంటాయి.అదే గతఏడాదిఅక్టోబరుతో పోలిస్తే 7.77 శాతంవృద్ధి నమోదు చేసినట్లు క్రిసిల్ అంచనా వేసింది.

## ఆదివాసి బిడ్డను రాష్ట్రపతిని చేయడం ఎన్డీయే అదృష్టం

### పాట్నాలో ప్రధాని నరేంద్ర మోడీ

**పాట్నా, నవంబరు 15:** దేశ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా ఓ ఆదివాసి మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఆదివాసి బిడ్డ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిపదవిలో కూర్చోబెట్టడం ఎన్డీయే అదృష్టంగా భావించిందన్నారు. మొదట్లో ఆపదవికి ఆమెపేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజార్టీతో గెలిపించాలని బీహార్ సీఎం నితీశ్‌కుమార్ దేశం మొత్తం పిలుపు నిచ్చారని ప్రధాని గుర్తు చేసారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపది ముర్ముదేనని కొనియాడారు. ఆదివాసీల కష్టాలు తీర్చేందుకు ఈపథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని ప్రధాని అన్నారు. బీహార్‌లోనిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# శ్రీలంకలో అధికార కూటమికే అత్యధిక స్థానాలు

**కొలంబో, నవంబరు 15:** శ్రీలంక పార్లమెంటుకు నిర్వహించిన ఎన్నికల్లో అధికార నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ మెజార్టీ సాధించింది. శ్రీలంక ఎన్నికల కమిషన్‌ప్రకారం ఎన్పీపీ సారథ్యంలోని కూటమి 107 సీట్లను గెలిచింది. సుమారు 62 శాతం అంటే 6.8 మిలియన్ ఓట్లు కూటమి వచ్చాయని శ్రీలంక ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దీనితో మూడింట రెండొంతుల మెజార్టీకి కూటమి చేరువైంది. రాజధాని కొలంబో శివార్లలో ఎన్‌పిపి మద్దతు దారులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్నారు. విపక్ష నేత సజిత్‌నరపేమదాస నేతృత్వంలోని సమగి జన బలవేగయ పార్టీ 28 సీట్లు గెలిచింది. పోల్ అయిన ఓట్లలో ఆపార్టీకి సుమారుగా 18శాతం ఓట్లు పోల్ అయ్యాయి. ఇక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే మద్దతున్న న్యూడెమొక్రటిక్‌ఫ్రంట్‌కేవలం మూడు సీట్లు మాత్రమే గెలిచింది. శ్రీలంక పార్లమెంటులో మొత్తం 225 స్థానాలున్నాయి. దామాషా ప్రాతినిధ్య విధానంప్రకారం 196 మంది సభ్యులను ఓటర్లు నేరుగా పార్లమెంటుకు ఎన్నుకుంటారు. ఇక మిగిలిన 29 స్థానాలను దామాషా ఓటు ప్రకారం భర్తీ చేస్తారు. పార్టీలకు వచ్చిన ఓటుశాతం ప్రకారం సీట్లు కేటాయిస్తారు. శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే దశాబ్దాలుగా పార్లమెంటులో ఆధిపత్యం చెలాయిస్తున్న కుటుంబ పార్టీలను విపక్షాలకే పరిమి తం చేసారు. తాజా ఎన్నికల ఓటింగ్‌సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది శ్రీలంకకు ముఖ్యమైన మలుపు అన్నారు. బలమైన ప్రభుత్వం ఏర్పాటుకు ఈ తీర్పు దోహదపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు. ప్రజలు మాకు అనుకూలంగానే తీర్పు ఇచ్చారన్నారు.

## రాకెట్ లాంచర్ 'పినాకా' ప్రయోగం సక్సెస్

**న్యూఢిల్లీ, నవంబరు 15:** పినాకా రాకెట్ లాంచర్‌ను శుక్రవారం డిఆర్డీఓ విజయవంతంగా పరీక్షలు నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవస్థకు డిమాండ్ ఉన్న క్రమంలో అడ్వాన్స్‌డ్ గైడెడ్ వెపన్‌సిస్టమ్‌ను రక్షణరంగ పరిశోధన అభివృద్ధిసంస్థ డిఆర్‌డిఒ రూపొందించింది. పినాకా ఆయుధ వ్యవస్థకు చెందిన రేంజి, ఖచ్చితత్వాన్ని స్థిరత్వాన్ని ఫైరింగ్‌రేట్‌ను పరీక్షించారు. ప్రొవిజినల్ స్టాఫ్ క్వాలిటేటివ్ అవసరాలను పరిగణనలోనికి తీసుకుని పినాకా క్షిపణి వ్యవస్థను సిద్ధంచేసారు. పినాకా లాంచర్ల ద్వారా 12 రాకెట్లు ఫైర్‌చేసారు. మేకిన్ ఇండియా ఉత్పత్తికి రక్షణశాఖ ఊతం ఇస్తున్న సందర్భంగా ఇతర దేశాలు ఆ వ్యవస్థపై ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నాయి. పినాకా మల్టీ బారెల్ రాకెట్ లాంచర్‌పై ఫ్రాన్స్ ఆసక్తితో ఉంది. అమెరికాకు చెందిన హిమార్స్ సిస్టమ్‌తో సమానంగా పినాకా వెపన్‌సిస్టమ్ పనిచేస్తుందని చెపుతున్నారు. రక్షణ ఉత్పత్తుల్లో ఇపుడు పినాకా ఎగుమతుల రికార్డు నమోదుచేస్తుందనిడిఆర్‌డిఒ అధికారులు చెపుతున్నారు. ఆర్మేనియా తొలుత వీటికోసం ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీని బలోపేతం చేసుకునేందుకు



ఫ్రాన్స్ కూడా ఆ వెపన్ సిస్టమ్‌పై ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మరికొన్ని వారాల్లో ఆసిస్టమ్‌ను టెస్ట్ చేయనున్నట్లు ఫ్రాన్స్ తెలిపింది. శివుడి విల్లును పినాకం అని పిలుస్తారు. వీటిలో ఆరేసి రాకెట్లను అమరుస్తారు. ఆ తర్వాత కేవలం 44 సెకన్లలోనే ఆ 12 రాకెట్లను ఫైర్ చేస్తారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో 6382 ఫిర్యాదులు
### రూ.537 కోట్ల నగదు, వివిధ వస్తువులు స్వాధీనం

**ముంబయి, నవంబరు 15:** మహారాష్ట్ర ఎన్నికల్లో నిబంధనలు అతిక్రమించారంటూ రాజకీయ పార్టీలనుంచి అభ్యర్థులనుంచి మొత్తం 6382 ఫిర్యాదులు అందినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. గడచిన నెలరోజుల్లోనే భారీ ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని, అన్నింటిని పరిషనకరించామని, అలాగేఏజెన్సీలు ఇప్పటివరూ నగదు, వివిధ వస్తురకూపేణా మొత్తం 536 కోట్లు విలువైన వాటిని స్వాధీనంచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సివిజిల్ యాప్‌లో ఈ ఫిర్యాదులన్నీ వచ్చాయి. అక్టోబరు 15నుంచి నవంబరు 14వ తేదీవరకూ వచ్చిన ఫిర్యాదుల్లో ఎక్కువగా ఎన్నికల నియమావళి ఉల్లంఘించినట్లు చేసిన ఫిర్యాదులే ఎక్కువ ఉన్నట్లు రాష్ట్ర సిఇఒ తెలిపారు. మొత్తం 6381 ఫిర్యాదులను పరిషనకరించినట్లు వెల్లడి అయింది. ఒకసారి



ఫిర్యాదు చేయగానే సంబంధించిన టీమ్ దర్యాప్తుచేసి తక్షణ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇక నియమా వళి అమలులోకి వచ్చినప్పటి నుంచి 536.45 కోట్లు విలువైన వస్తు, నగదును స్వాధీనం చేసుకుంది. వీటిలో నగదు తోపాటు మద్యం, డ్రగ్స్, విలువైన ఆభరణాలు కూడా ఉన్నాయని సిఇఒ తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి నిబంధరనలు ఉల్లంఘించినా కేంద్ర ఎన్నికల సంఘం కఠినమైన చర్యలు చేపట్టే విధంగా నియమాలను రూపొందించింది. అభ్యర్థుల ప్రచారంనుంచి నేతల ర్యాలీల వరకూ అన్నింటినీ కూడా ఎన్నికల నియమావళి పరిధిలోనే చేర్చింది.

16-11pg6exHMNWJQE.qxd:16-11pg6exHMNWJQE.qxd 01/01/01 9:29 AM Page 1



# అధికార దాహం తీర్చుకోవడం కోసం సూపర్ సిక్స్ హామీల తుఫాన్

## - సిఎం చంద్రబాబుకు ముద్రగడ లేఖ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడిగ్రండేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:** మోసాల ముఖ్యమంత్రి అబద్ధాల చక్రవర్తి చంద్రబాబు నాయుడు అంటూ జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి ముద్రగడ పద్మనాభరెడ్డి స్వగృహంలో సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖను విడుదల చేశారు. ఆ లేఖలో అధికార దాహం తీర్చుకోవడం కోసం సూపర్ సిక్స్ హామీల తుఫాను సృష్టించి అధికారంలోనికి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులు ఎత్తివేయడం మీలాంటి సీనియర్ రాజకీయ వేత్తకు తగునా అని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ దొంగ సూపర్ సిక్స్ హామీలు గురించి తలుచుకుంటే భయమేస్తుందని సొల్లు కబుర్లు చెప్పడంలో మీకు మీరే సాటి వీటిని అమలు చేయాలంటే కోట్లాది రూపాయల నిధులు కావాలన్న సంగతి మీకు తెలియదా తెలిసే అబద్ధాలు చెప్పి ఎందుకు ఓట్లు వేయించుకున్నారు అంటూ ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. మీరిచ్చిన అబద్ధాల హామీలు అమలు అయితే పేద ప్రజల యొక్క జీవితాలు బాగుంటాయని అందరూ అనుకున్నారే వారికి ఆ ఆనందం లేకుండా అవే గుర్తుకు రాకుండా ప్రజల దృష్టి మార్చడానికి మీరు ప్రక్క చూపులు తిరుపతి ప్రసాదంపైన, రెడ్ బుక్ పైన, అరాచకం పైన తప్పుడు పోస్టింగుల పైన ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసి హామీలు గుర్తుకు రాకుండా చేయడం మీకు వెన్నతో పెట్టిన విద్య బాబు ఎప్పుడైనా తమ రాజకీయ జీవితంలో నిజం మాట్లాడారా అని లేఖలో ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అవ్వకుండా కాపాడటం, ప్రత్యేక హోదా అమలుకు కృషి చేయడం గాని, అమాయకులను జైలులో పెట్టి కొట్టించడం మంచిదే కాదు అంటూ ముద్రగడ చంద్రబాబుకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

**కార్తీక పౌర్ణమి మహా పర్వదినం సందర్భంగా పోటెత్తిన రత్నగిరి**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంకు శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.

# ఇంద్రకీలాద్రిలో కోటి దీపోత్సవాలు



దీపకాంతులతో కైలాసంలా శోభిస్తున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 15, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాసం పౌర్ణమి పర్వదినాన కోటిదీపోత్సవం వేడుకలు అంబరాన్నంటాయి. సమస్తజగత్తులోని దేవీ, దేవతలకు ఆహ్వానం పలుకుతున్నట్లు కోటి దీపకాంతుల శోభతో దుర్గమ్మ ఆలయం వెలుగొందింది. కోటి దీపోత్సవంలో ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ పాల్గొని ఇఓ కెఎస్ రామారావు, పాలక మండలితో కలిసి దీప ప్రజ్వలన చేశారు. అలాగే పండితుల వేదమంత్రాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లకు పూజాదికాలు శుక్రవారం నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊం జల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం కార్యక్రమం ద్విగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహించారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ప్రత్యేక బిల్వార్చన నిర్వహించారు. ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ఇఓ కెఎస్ రామారావు ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు వేకువ ఝామునే అసంఖ్యాకంగా తరలివచ్చి పవిత్ర కృష్ణమ్మ నదీ జలాల్లో స్నానాలచరించి దుర్గమ్మను దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తజనానికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇవో అధికారులకు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు. దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా అన్నాభిషేకం నిర్వహిస్తామన్నారు.

# ప్రైవేటు సంస్థలకు దీటుగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు

## - శాసనసభలో రాష్ట్ర విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబర్ 15,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఇంటర్మీడియట్ విద్యలో పలు సంస్కరణలు తెస్తున్నాం.గతంలో విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్ కూడా ఇవ్వలేదు.నేను మంత్రి అయ్యాక తొలిసారి టెక్ట్స్ బుక్స్ ఇచ్చామని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు.శాసనసభలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ గత ప్రభుత్వ హాయాంలో ఇంటర్మిడియట్ కు హైస్కూల్ ప్లస్ కాలేజీలు తెచ్చారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 15వేల అడ్మిషన్లు పెరిగాయి.నారాయణ సంస్థలతో పోటీపడేలా ప్రభుత్వ కళాశాలల ను తీర్చిదిద్దాలని కృషిచేస్తున్నాం.ఇందుకోసం మంత్రి నారాయణన ఇన్‌పుట్స్ అడిగాం,నిన్న ఒక వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్యఅతిధిగా వచ్చి సలహాలు,సూచలను ఇచ్చారు.రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్ళకు ర్యాంకింగ్ మెకానిజం తెచ్చి ఇన్‌ప్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తాం,ఫలితాలపై ఎప్పటికప్పుడు సమీక్షించి తల్లిదండ్రులకు తెలియజేయాలని నిర్ణయించాం. డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటిఎం నిర్వహిస్తాం,గౌరవ శాసనస భ్యులంతా పాల్గొనాలని కోరుతున్నాం.ప్రతి సభ్యుడు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఫీడ్‌బ్యాక్ రిపోర్టు ఇవ్వాలని కోరుతున్నా...ఏం చేస్తే బాగుంటుందో మీరిచ్చే సలహాల మేరకు చర్యలు తీసుకుంటాం.తగరపువలస డిగ్రీ కాలేజి కెజిబివి స్కూల్‌లో రన్ అవుతుంది.త్వరలో ప్రత్యామ్నాయం చూపిస్తాం,అప్పటివరకు అక్కడే కొనసాగిస్తాం.సింహాచలం స్కూల్ భవనాల నిర్మాణాన్ని ఆరునెలల్లో పూర్తిచేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 169గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి, 49నియోజకవర్గాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేవు,91నియోజక వర్గాల్లో ఒకటి,27చోట్ల రెండు,8చోట్ల 3డిగ్రీ కాలేజీలు ఉన్నాయి.భీమిలి నియోజకవర్గంలో రెండు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి.భీమిలిలో అడ్మిషన్ల రేటు 73శాతం ఉండగా,తగరపు వలసలో 36శాతం మాత్రమే ఉంది.ఏపి వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషను 50శాతం దాటడం లేదు.ఐటిఐకి మాత్రం డిమాండ్ ఉంది.ఫ్యాకల్టీ భవనాలు మీడియం కరెక్టుగా లేకపోవడమే అడ్మిషన్లు తగ్గుదలకు కారణం,డిగ్రీ కాలేజీలను ఇండస్ట్రీ సెంట్రిక్‌గా ఎలా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# భక్తులకు మరింత నాణ్యతగా అన్నప్రసాదాలు

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు మరింత నాణ్యతతో అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఇందుకు అన్నప్రసాదం భవనంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సేవాభావంతో సేవలందిస్తుండటంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలలో అన్నప్రసాదం స్వీకరిస్తున్నారని చెప్పారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నిరంతరాయంగా భక్తులకు ఆకలి తెలియకుండా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా తయారుచేయడంలో సిబ్బంది కీలకంగా పనిచేస్తున్నారని అభినందించారు. దాతలు కూడా భక్తుల్లో భగవంతుని చూసుకుంటూ సేవలందిస్తున్నారని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబఅన్నప్రసాదం భవనంలో ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అన్నప్రసాదాలు తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం సిబ్బందిని చౌదరి సన్మానించారు.

# ప్రాణదానట్రస్ట్‌కు రూ.50లక్షలు విరాళం



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు ఓ దాత శుక్రవారం ఉదయం 50లక్షలు రూపాయలు విరాళంగా అందించారు. ఉదయం టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి దాత బెంగుళూరుకు చెందిన బిఎంకె నగేశ్ ఈ 50లక్షల రూపాయలు చెక్కును టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డితో కలసి అందజేశారు.

# గ్రంథాలయ వ్యవస్థలో మార్పులు తెచ్చే దిశగా ప్రస్థానం

## - గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు



జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో మంజు యనమదల రచించిన జీవన మంజూష వ్యాససంపుటిని ఆవిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

**విజయవాడ, నవంబర్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రంథాలయ వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే దిశగా తన ప్రస్థానం మొదలుపెడతానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవమల్లెతీగ మాసపత్రికకామ్రేడ్ జిఆర్కె పోలవరపు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో బందరురోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సాయంత్రం 5 గంటలకు మంజు యనమదల రచించిన జీవన మంజూష వ్యాససంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిధిగా వచ్చిన ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగ్రంథాలయ వ్యవస్థను మూడు నెలల్లో గాడిలో పెడతానని... ప్రభుత్వ పెద్దలు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన విశ్రాంత ఐఏఎస్ ఆఫీసర్, కృష్ణాజిల్లా పూర్వ కలెక్టర్, రచయిత ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ సమాజాన్ని చదివిన రచయితల రచనలు ఎప్పటికీ సజీవంగా వుంటాయన్నారు. మంజు యనమదల రాసిన ఈ పుస్తకంలోని వ్యాసాలన్నీ ఆ కోవకు చెందినవేనన్నారు. అతిధులుగా హాజరైన సుప్రసిద్ధ రచయిత డా. యం. ప్రభాకర్ మాట్లాడుతూ మనిషిలో ఉన్నటువంటి మంచితనం వెలికి తీయాలంటే ఇలాంటి మంచి పుస్తకాలు ఇంకా రావాలన్నారు. మరో అతిథి గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సీతమ్మవారు 14 ఏళ్ళు వనవాసం చేస్తే మంజూష గారు 14 పుస్తకాలతో ఖికవన్నఖి వాసం చేసిన రచయిత అన్నారు. సుప్రసిద్ధ నవలా రచయిత సాగర్ శ్రీరామకవచం పుస్తకాన్ని సమీక్షిస్తూ మంజు రాసిన చిన్న చిన్న వ్యాసాలు చలం మ్యూజింగ్స్ ను గుర్తుకు తెస్తున్నాయన్నారు. పుస్తక రచయిత్రి మంజు మాట్లాడుతూ తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కు నూతన ఛైర్మన్ గా ఎంపికైన గోనుగుంట్ల కోటేశ్వరరావును నిర్వాహకులు, గ్రంథాలయాధికారిణి కె. రమాదేవి, కార్యదర్శి రవికుమార్, గ్రంథాలయ సిబ్బంది ఆత్మయంగా సత్కరించారు. మల్లెతీగ కలిమిశ్రీ అతిథుల్ని వేదిక మీదకు ఆహ్వానించగా కుర్రా సురేష్ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. రాజధానిలో పలు సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ నిర్ణయం తీసుకోనుంది. మంత్రులు పయ్యావుల కేశవ్, నారాయణ, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్, టీజీ భరత్ సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు గతంలో రాజధాని ప్రాంతంలో భూ కేటాయింపులు చేసిన సంస్థల ప్రస్తుత పరిస్థితిపై పరిశీలన చేయనున్నారు. కొత్తగా వచ్చే సంస్థలకు చేయాల్సిన కేటాయింపులు, ప్రపంచ స్థాయి సంస్థలను అమరావతికి తీసుకురావడంపై కమిటీ చర్చించనుంది. గతంలో 120 పైగా సంస్థలకు చంద్రబాబు ప్రభుత్వం భూ కేటాయింపులు చేసింది. ప్రస్తుతం రాజధానిలో మళ్లీ భవనాలు నిర్మాణాన్ని పునః ప్రారంభిస్తామని 115 కు పైగా సంస్థలు ప్రభుత్వాన్ని సంప్రదించాయి. రాజధాని నిర్మాణ అంచనా వ్యయం రూ. 50 వేల కోట్లు కాగా ప్రపంచ బ్యాంకు, ఏడీబీల నుంచి రూ.15 వేల కోట్లు రుణాల రూపంలో మంజూరయ్యాయి. హడ్కో రూ. 12 వేల కోట్ల రుణానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర సంస్థల నుంచి రుణాలు, బాండ్ల ద్వారా మరో రూ. 23 వేల కోట్లు సమీకరించనున్నారు.

# ప్రాథమిక రాతపరీక్ష ప్రశ్నాపత్రం, తుది ఆన్సర్ కీ రికార్డులివ్వండి : హైకోర్టు ఆదేశం

**విజయవాడ.నవంబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోస్టుల భర్తీకి సంబంధించి హైకోర్టులో మరో పిటీషన్ దాఖలైంది. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించిన ప్రాథమిక రాతపరీక్ష ప్రశ్నపత్రం, దీని తుది ఆన్సర్ కీకి సంబంధించిన రికార్డులను తమ ముందు ఉంచాలని పోలీసు నియామక బోర్డును రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. తుదపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. న్యాయమూర్తులు జస్టిస్ జి నరేందర్, జస్టిస్ టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం (గురువారం) నవంబరు 14న ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది మొత్తం 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబరు 28న నోటిఫికేషన్ విడుదలవగా.. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 4,58,219 మంది హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవరి 5న ఫలితాలు కూడా వెలువడ్డాయి. వీరిలో తదుపరి దశకు 95,209 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు పోలీసు నియామక బోర్డు వెల్లడించింది. ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులంతా ఫిజికల్ టెస్టుల కోసం సన్నద్ధమవుతున్నారు. అయితే ఇప్పటి వరకూ ఈవెంట్స్ షెడ్యూల్ వెలువడలేదు. తాజాగా ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలను చేపట్టాలని కూటమి సర్కార్ అధికారులను ఆదేశించింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక రాతపరీక్ష ప్రశ్నపత్రంలో 7 ప్రశ్నలకు సరైన సమాధానాలను బోర్డు నిర్ణయించలేదని, దీంతో తాము దేహదారుఢ్య పరీక్షకు అనర్హుల య్యామంటూ అభ్యర్థులు సింగిల్ జడ్జి వద్ద పిటిషన్ దాఖలు చేశారు.

# కైలాసనాధుని చెంత కార్తిక దీపాల శోభ



**శ్రీకాళహస్తి నవంబర్ 15 ప్రభాతవార్త** దక్షిణకైలాసం కార్తీక దీపపు శోభతో అలరించింది. ఆధ్యాత్మిక క్షేత్రం హరహర నామస్మరణలతో మార్మోగింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శివాలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ఈ కార్తీకపౌర్ణమి అత్యంత విశిష్టమైందని పండితులు పేర్కొనడంతో శివాలయాలకు భక్తజనం పోటెత్తారు. వాయులింగేశ్వరుని దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి భక్తజనం తరలివచ్చారు. అటు విఐపిలు, ఇటు భక్తజనాలతో శ్రీకాళహస్తీశ్వరాలయం కళకళలాడింది. స్థానిక భక్తజనం ప్రధాన ఆలయానికి కన్నా ఉప ఆలయాలే మిన్న అన్నట్లు సమీపంలోని శివాలయాలకు తరలివెళ్ళడంతో దక్షిణకైలాస పర్వతశ్రేణుల్లోని శివాలయాలు భక్తజన సందడిగా మారాయి. శ్రీకాళహస్తి క్షేత్రానికి శిరస్సు భాగంగా పేర్కొనే వేయిలింగాల కోన భక్తజనంతో కళకళలాడింది. స్థానిక భక్తజనం అత్యధిక సంఖ్యలో సహస్రలింగేశ్వరుని ఆలయానికి తరలివెళ్ళారు. ఇక్కడ ప్రకృతి సౌందర్యంతో సహజసిద్ధంగా వున్న కోనలో భక్తజనం హరహరా.. శంభోశంకరా.. అంటూ పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం సహస్రలింగేశ్వరుని సన్నిధిలో మహిళా భక్తులు కఠోర ఉపవాసదీక్షలతో కార్తీక దీపాలు వెలిగించి విశిష్టపూజలను నిర్వహించుకున్నారు. సహస్రలింగేశ్వరుని వద్ద భక్తులు విశిష్ట పూజలు జరుపుకొని మొక్కులు చెల్లించారు. సహస్ర లింగేశ్వరునికి శుక్రవారం సాయంత్రం విశిష్ట అభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వందలాదిగా భక్తజనం తరలిరావడంతో వేయిలింగాల కోన భక్తజన సందడితో కార్తీక శోభతో వెలిగింది. కాగా పట్టణంలోని శ్రీచక్రేశ్వరస్వామి ఆలయం, శ్రీసంపతీశ్వరాలయం పట్టణ సమీపంలోని అర్ధనారీశ్వరాలయం, వేడాంలో వెలసిన శ్రీదక్షిణాకాళికామాత ఆలయం, ఈ కొండల్లో వెలసిన భరద్వాజేశ్వరాలయం, భైరవకోన, మూకేశ్వరాలయం, హరహర కోన తదితర ముక్కంటీశుని సన్నిదిలో వెలసియున్న తీర్థాల్లో భక్తజనం కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. విశిష్ట మైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆయా తీర్థాల్లో పుణ్య స్నానాలు ఆచరించి శాస్త్రీయ, సాంప్రదాయపద్దతుల్లో దీపాలు వెలిగించి తీర్థాల్లో హరహర శంభోశంకరా అంటూ వదిలిపెట్టారు. అలాగే శుక్రవారం సాయంత్రం వందలాదిగా మహిళా భక్తులు తరలి వెళ్ళి అంజూరుమండపం వద్దనున్న రామాపురం రిజర్వాయర్‌లో కార్తీకదీపాలను శాస్త్రోక్తంగా వదిలిపెట్టారు. స్థానిక కన్యకాపరమేశ్వరాలయం ఆధ్వర్యంలో గిరిప్రదిక్షణకు వెళ్ళిన మహిళలు అంజూరు మండపం వద్ద కార్తీకదీపాలకు పూజలు నిర్వహించి తమ ముత్తైదుతనాన్ని కాపాడాలంటూ మహదేవునికి విశేష పూజలు జరిపి పవిత్ర గంగాజలాల్లో సాంప్రదాయ పద్దతుల్లో గీతాలను ఆలపిస్తూ కార్తీకదీపాలను వదిలిపెట్టారు. కాగా పట్టణానికి చెందిన అనేక మంది మహిళలు శుక్రవారం సాయంత్రం స్వర్ణముఖి నదిలో శాస్త్రోక్తంగా కార్తీకదీపాలను వదిలిపెట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు స్వర్ణముఖి నదిలోకి వరదప్రవాహం రావడంతో స్థానిక మహిళలు స్వర్ణముఖి నది పవిత్రజలాల్లో

పుణ్యస్నానాలు ఆచరించి కార్తీకదీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కైలాసనాధుని చెంత కార్తీకదీప శోభతో కొత్త వెలుగులు విరజిమ్మాయి.

# వైద్య కళాశాల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన గత ప్రభుత్వం : మంత్రి సత్తికుమార్ యాదవ్

**సచివాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త :** వైద్య కళాశాల్లో సకాలంలో నిర్మించలేక పేద విద్యార్థులకు గత ప్రభుత్వం వైద్య విద్యను దూరం చేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండల్‌లో తెలిపారు.శుక్రవారం శాసనమండలి ఛైర్మన్ రాజు అధ్యక్షతన జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా టిడిపి సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా బదులిచ్చారు.కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి 17వైద్య కళాశాలలో మంజూరు చేస్తే కేవలం ఐదు కళాశాల మాత్రమే కొనసాగుతున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం 18నెలల కాలంలో మంగళగిరి దగ్గర ఎయిమ్స్ కళాశాలను నిర్మించి కొనసాగిస్తున్న సంగతులు గుర్తుచేశారు.ఐదు సంవత్సరాల కాలంలో కొన్ని కాలేజీలకు 0శాతం నిధులు వెచ్చించలేకపోవడం గత పాలకు నిదర్శనమన్నారు.గత ప్రభుత్వం ఆర్థికంగా రాష్ట్రాన్ని దెబ్బతీయడమే కాక విద్యఆరోగ్య పరిస్థితులు కూడా నాశనం చేసిందని తెలిపారు.దీంతో వైకాపా మండల సభ్యులు ఛైర్మన్ అదుపు చేసేప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రశ్నిస్తే గత ప్రభుత్వంపై విమర్శలుచేయడం సభా సాంప్రదాయం కాదని సూచించారు.ఏపి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మెడికల్ కాలేజీలక అనుమతులు తెచ్చిన ఘనత వైసీపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కే ఆ ఘనత దక్కుతుందని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సభ్యులు తెలిపారు.సభ ప్రారంభమైన రోజునుంచి మాజీ ముఖ్యమంత్రి పై విమర్శలు చేయడమే పనిగా అధికార పార్టీ మంత్రులు,ఎమ్మెల్సీలు ప్రయత్నం చేస్తున్నారన్నారు.

# నూతన పరిశ్రమ 'నిడెక్ ఇండియా' ఉత్పత్తుల ప్రారంభం

## శ్రీసిటీలో మరింత బలోపేతమైన ఏసిల తయారీ పర్యావరణ వ్యవస్థ

**సత్యవేడు, నవంబరు 15 ప్రభాతవార్త:** ఎలక్ట్రిక్ మోటార్లు తయారు చేసే జపాన్‌కు చెందిన ప్రముఖ నిడెక్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ నిడెక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ శుక్రవారం శ్రీసిటీలో తన నూతన పరిశ్రమలో ఉత్పత్తిని ప్రారంభించింది. భారతదేశ ఎయిర్ కండీషనర్(ఏసీ) తయారీ రంగంలో ఇదో ప్రధాన మైలురాయి కాగా, పరిశ్రమ ఆవరణలో లాంఛనంగా నిర్వహించిన కార్యక్రమంలో చెన్నైలోని జపాన్ కాన్సులేట్ జనరల్ టకాహషి మునియోతో, నిడెక్ ఛైర్మన్ హిరోషి కోబె, నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్రసన్నారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీసిటి డొమెస్టిక్ టారిఫ్ జోన్‌లో ఏర్పాటైన ఈ ప్లాంటులో 2025 జనవరి నుంచి పూర్తి స్థాయిలో ఉత్పత్తులు ప్రారంభం కానుంది. సుమారు రూ.50 కోట్లు పెట్టుబడితో 6 మిలియన్ మోటార్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్లాంటులో 200 మందికి ఉద్యోగాలు దక్కాయి. డైకిన్, వోల్టాస్, అంబర్, హావెల్స్‌తో సహా ప్రధాన ఏసీ పరిశ్రమలకు కంపెనీ ఉత్పత్తులను సరఫరా చేయనుందంటూ నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా తెలిపారు. తమ కొత్త ప్లాంటు కోసం శ్రీసిటీని ఎంచుకున్నందుకు నిడెక్ ఇండియాను టకాహషి మునియోతో అభినందించారు. భారతదేశపు ప్రధాన వ్యాపార కేంద్రాల్లో ఒకటిగా, ముఖ్యంగా జపాన్ పెట్టుబడులకు అనువైన సురక్షిత ప్రాంతంగా ఆయన శ్రీసిటీని ప్రశంసించారు. నిడెక్ పరిశ్రమ రాక ఇక్కడ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేసిందన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రస్తుతం ఎయిర్ కండిషనింగ్ తయారీ కేంద్రంగా మారడంతో పాటు వివిధ తయారీ రంగాలకు చెందిన 220 ప్రముఖ సంస్థలకు నిలయంగా నిలిచిందన్నారు. ఆవిష్కరణకు ప్రోత్సాహం రూపంలో ఇక్కడ కంపెనీలు మరింత ప్రయోజనం పొందుతాయని తెలిపారు.

## రాష్ట్ర చరిత్రలో 17వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టిన ఘనత వైకాపాదే

--ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్

**సచివాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త :** జగన్ ప్రభుత్వం 17కొత్త మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టింది.ఆ ఘనత వైసీపి కేనని ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ తెలిపారు.శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాహాయంలోనే 5మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయి.ఈ ఏడాదిలో మరో 5కాలేజీలు ప్రారంభం కావాల్సి ఉండగా ప్రభుత్వం మారింది.ప్రస్తుత ప్రభుత్వం కొత్త మెడికల్ కాలేజీల విషయంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.సభలో దీనిపై ప్రశ్నిస్తే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మా సభ్యులను తూలనాడారు.మెడికల్ కాలేజీల విషయంలో పిపిపి విధానం అమలు చేయాలని చూస్తున్నారు.

# ఇపిఎస్ 95పింఛనర్ల విషయంలో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నది

## - వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఈపీఎస్ 95పింఛనర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. 2022 నవంబర్‌లో నిశీ 95 పింఛనర్ల ప్రయోజనాలపై వారికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని తెలిపారు. కానీ నాటి నుంచి అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వేలాది కుటుంబాలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, మనసుఖ్ మాండవీయలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారికి శుక్రవారం ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి లేఖ రాశారు. పింఛన్‌దార్లకు పడుతున్న ఇబ్బందులకు కేంద్ర మంత్రుల దృష్టికి ఈ లేఖ ద్వారా ఆమె తీసుకు వెళ్లారు.

# నాటుబాంబు దాడి కేసులో నిందితుడు అరెస్ట్

**సూళ్లూరుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలోని తడ పోలీసుస్టేషన్ పరిసరాల్లోని స్మార్ట్‌సిటీ హోటల్ వెనుక ఓ ఇంట్లో దాక్కొని ఉన్న ముఠాను పట్టుకోవడానికి వచ్చిన తమిళనాడు పోలీసులపై నాటుబాంబు విసిరి తప్పించుకుని పోయిన వర్గీస్ జోసఫ్ అనే నిందితుడిని శుక్రవారం తడ పోలీసులు పట్టుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలతో నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో స్థానిక సిఐ మురళీకృష్ణ, తడ ఎస్ఐ కొండప్పనాయుడు, సిబ్బంది సహకారంతో నిందితుడు వర్గీస్ జోసఫ్ తడ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం తెలుసుకొని తడ రైల్వేస్టేషన్ సమీపంలో పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ చెన్నైకి సమీపంలోని మాదవరం ప్రాంతానికి చెందిన జోసఫ్ చెన్నైలోని పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడిన సముద్రతీరం

**నిజాంపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమిని పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నిజాంపట్నం, దిండి పంచాయితీ పరిశావారిపాలెం వద్ద ఉన్న సముద్రంలో శుక్రవారం భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కార్తీక మాసంలో సముద్రస్నానమాచరిస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని ప్రజల విశ్వాసం. మండల కేంద్రమైన నిజాంపట్నం శివారు గోకర్ణమఠంలో వేంచేసియున్న శ్రీ గోకర్ణేశ్వరస్వామి, కూచినపూడి, అడవులదీవి, కొత్తపాలెంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయాన్నే భక్తులు శివాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాలనుంచేకాకుండా వివిధ మండలాలనుంచి వేలాది మంది భక్తులు ఉదయాన్నే సముద్రం వద్దకు వచ్చి సూర్యోదయాన్ని చూసి సముద్రంలో పుణ్యస్నానాలు చేశారు. కొందరు భక్తులు సముద్రం వద్దన పసుపుతో వినాయకుని చేసి ప్రత్యేక పూజాదికార్యక్రమాలను నిర్వహించారు. కొందరు ఉపవాసదీక్షలు చేశారు. నేరుగా సముద్రం వద్దకు వెళ్ళేందుకు రహదారి ఉండటంతో ప్రజలు అత్యధికంగా సముద్రస్నానాలకు వచ్చారు. గతంలో కన్నా రహదారిని విస్తరించేలా మరమ్మతులు చేసేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. సుమారు 25 వేల మంది సముద్రంలో పుణ్యస్నానాలు చేశారు. దిండి సముద్రం వద్దన ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామికి, నిజాంపట్నం సముద్రతీరంలో ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మొక్కుబడులను తీర్చుకున్నారు. మండలంలోని వివిధ శైవ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొందరు భక్తులు ఉపవాసదీక్షలు చేశారు. సముద్రస్నానానికి వచ్చిన భక్తులకు అల్పాహారం ఉచితంగా పంపిణీ చేశారు. తహశీల్దార్ షాకీర్‌పాషా, ఎంపిడిఓ నాగలక్ష్మీ, విఆర్‌ఓలు , పంచాయితీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, సముద్రం ఒడ్డున మకాంవేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అడవులదీవి, నిజాంపట్నం, పోలీస్‌లు బందోబస్తు నిర్వహించారు. నిజాంపట్నం, కూచినపూడి వైద్యశాఖ సిబ్బంది వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ :** మండలంలోని నిజాంపట్నం, దిండి సముద్రతీరాలో మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ శుక్రవారం పర్యటించారు. సముద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. తెదెపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార కేంద్రాన్ని ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్, బోటుఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, తేజ తదితరులున్నారు.

**భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు :** కార్తీక పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేలాది మంది భక్తులు శుక్రవారం ఉదయాన్నే స్వామివారిని దర్శించుకున్నారు.





నిజాంపట్నం, నగరం, రేపల్లె పట్టణ, రూరల్ మండలాలలోని శైవక్షేత్రాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

### -మంగళగిరిలో కోటి దీపోత్సవంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన మంత్రి
### -కాలి నడకన వెళ్లి గండాల నరసింహస్వామి దర్శించుకున్న మంత్రి

**గుంటూరు నబంబరు 15,ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి వేడుకల్లో విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సందడి చేశారు.కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మంగళగిరిలోని దిగువన ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్తర గాలి గోపురం వద్ద ఓంశ్రీ మణిద్వీపం చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన కోటిదీపోత్సవంలో పాల్గొని అఖండ కోటి దీపం వెలిగించారు.ముందుగా కోటీదీపోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి పండితులు ఘనస్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మంత్రి లోకేష్ పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి చేరుకుని అక్కడి నుండి మెట్లమార్గంలో కాలినడకన వెళ్లి కొండ శిఖరాగ్రాన కొలువై ఉన్న గండాలయ నరసింహస్వామిని దర్శించుకున్నారు.మొక్కులు తీర్చుకుని గండ దీపాన్ని వెలిగించారు.ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు.గండాలయస్వామి కొండకు మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని పెద్దఎత్తున బాణసంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంను ప్రారంభించిన కలెక్టర్

**గుంటూరు కలెక్టరేట్,నవంబర్ 15,ప్రభాతవార్త :** బాలలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలు,పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు.శుక్రవారం స్థానిక పాతబస్టాండ్ వద్దనున్న ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో(ఆర్‌బిఎస్‌కె) భాగంగా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో 5ఏళ్ళ లోపే మెదడు, శరీరం ఎదుగుదల ఉంటుందని,బాల్య దశలోనే ఆనారోగ్య సమస్యలను గుర్తించడం ద్వారా వైద్య చికిత్స అందించి పూర్తిగా సమస్యలను పరిష్కరించ వచ్చన్నారు. విద్యార్థులకు రక్తహీనత,దృష్టిలోపాలతో పాటు చదువుపై శ్రద్ధతగ్గుతున్నాయన్నారు.విద్యార్థుల్లో ప్రాథమిక దశలోనే ఆరోగ్యసమస్యలను గుర్తించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి శనివారం,పాఠశాలల్లో ప్రతి గురువారం ఆరోగ్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో దాదాపు 25వేల మంది చిన్నారులకు,ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 1,00,000మంది బాలబాలికలకు వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న విద్యార్థులకు ఆరోగ్య పుస్తకాలను కలెక్టర్ అందించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ విజయలక్ష్మీ,డీఈఓ రేణుకా,ఐసిడిఎస్ పిడి ఉమాదేవి,డిఐఓ డాక్టర్ శ్రావణబాబు,ఆర్‌బిఎస్‌కె పీఓ డాక్టర్ జయరామకృష్ణ,డిప్యూటీ డీఈవో వెంకటేశ్వరరావు,ఎంఈవోలు ఖుద్దూస్,నాగేంద్రమ్మ,జ్యోతి కిరణ్,ఉర్దూ ఏఎస్ కే ఎండి ఖాసీం,పాఠశాల హెచ్‌ఎం వసుంధర,వైద్యారోగ్య శాఖ,ఐసిడిఎస్ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## కోటప్పకొండ దేవస్థానంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు శుక్రవారం ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో చంద్రశేఖరరావు, అర్చకులు ఎమ్మెల్యే అరవిందబాబుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కోటప్పకొండ ఆలయ కమిటీ ఛైర్మన్ రామకృష్ణ కొండలరావుబహదూర్, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, పలువురు పట్టణ ప్రముఖులు, ఆత్మకూరు సుబ్బారావు తదితరులు వారి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ కార్తీకమాసం శుక్రవారం, పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏడాది జ్వాలా తోరణం నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. ఎంతో మహిమ కలిగినటువంటి త్రికోటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో జ్వాలా తోరణం వంటి ప్రత్యేక కార్యక్రమాల్లో వందలాది మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్వీకరించారు.



## సంతోష్‌స్వామి అయ్యప్ప భజన బృందం ఆధ్వర్యంలో ఆడియో ఆవిష్కరణ

**గుంటూరు,నవంబరు 15,ప్రభాతవార్త :** సంతోష్ స్వామి అయ్యప్ప భజన బృందం ఆధ్వర్యంలో ఆల్బోమ్ మరియు ఆడియోను ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమం సంపత్‌నగర్ నందు



అయ్యప్పస్వామివారి ఆలయంనందు శుక్రవారం జరిగింది.ఈ ఆడియో ఆవిష్కరణకు సంతోష్ గురుస్వామి ముఖ్య అతిధిగా హాజరై ఆడియోను ఆవిష్కరించారు.

## కన్న స్కూల్లో బాలల దినోత్సవం

గుంటూరు విద్య,నవంబర్ 15,ప్రభాతవార్త : స్థానిక రైలుపేటలోని కన్న విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కన్న విద్యాసంస్థల అధినేత కన్న మాస్టారు మాట్లాడుతూ బాలలందరూ చాచా అని ఎంతో ప్రేమతో పిలుచుకునే భారత మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కి బాలలు అంటే ఎంతో ఇష్టమన్నారు.అందుకే ప్రతి ఏడాది నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని చిన్నారులకు తెలిపారు.దేశం కోసం ఎంతో సేవ చేసి ఎన్నో త్యాగాలు చేసిన నెహ్రూ బావాలు ప్రతి ఒక్కరికి మార్గనిర్దేశం అని పేర్కొనాన్నరు.సరైన విద్యతోమాత్రమే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చు అన్న నెహ్రూ వాక్కులకు కట్టుబడి బాలలందరూ క్రమశిక్షణతో ఉత్తమవిద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## అవార్డు గ్రహీతలను సన్మానించిన బిసి ఉద్యోగ సంఘం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఆచార్య త్రిమూర్తిరావు,ఆచార్య పూర్ణచంద్రరావును బిసి ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్‌సాంబశివరావు,ఐ.సాయిరామ్ మాట్లాడుతూ ఆచార్య త్రిమూర్తిరావు పూర్ణచంద్రరావులు తఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకోవడం యవత్ బిసి జాతికి దక్కిన గౌరవమన్నారు.ఆచార్య త్రిమూర్తిరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కుల,మత ప్రాంత జాతి విభేదాలులేకుండా ప్రతిభ ప్రాతిపదికన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రకటించడం హర్షనీయమన్నారు.కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు రెహమాన్,ఫూలే అధ్యాయన కేంద్రం ప్రోగ్రామర్ కోటి యాదవ్,బిసి ఉపాధ్యాక్షులు సూర్యకామేశ్వరీ,మాజీ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు,పద్మ,శ్రీనివాసరావు,జగదీష్,సాగర్ విష్ణు,ప్రసాద్,ఢిల్లీశ్వరరావు,విద్యార్థి నాయకులు నితీష్,గణేష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్దం చేయాలి

**కొల్లిపర,నవంబరు 15 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్దం చేయాలని జేడీఏపిఎస్ఐఆర్‌డీ కేశవరెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులతో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు,ఎంపిపి భీమవరపు పద్మావతి అద్యక్షతన జరిగిన సమావేశంలో కేశవరెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధులు..అధికారులు కలసి కట్టుగా పనిచేయాలన్నారు.అనంతరం పంచాయతీరాజ్,గ్రామీణాభి వృద్ధి శాఖ అధికారులు పలు అంశాలపై సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ,పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి,ఈవోపిఆర్‌డి భార్గవ్,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి,వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కార్తీక పౌర్ణమి గురుపూజోత్సవం

**మంగళగిరి,నవంబర్ 15,ప్రభాతవార్త :** స్థానిక ముద్రబోయిన శ్రీనివాసరావు గురువు,జ్ఞాన సాయినగర్‌లో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ానంద ముద్రబోయిన రామ్మోహన్ రావు గురువులు హాజరై గురుబోధ సందేశం అందించారు.అనంతరం నిరా వ్యహకులు నిర్గుణానంద దుంపల సోములు,భాగ్యలక్ష్మీ దంపతులు, వేంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రామ్మోహనరావు గురువులను ఘనంగా సత్కరించారు.అనంతరం అన్న



పురస్కరించుకొని నిరు ్గణానంద దుంపల సోములు గురువు ఆధ్వర్యంలో శుక్రవారం శివరామ దీక్షితుల గురు పరంపర గురువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వరపూజ,కలశపూజ,గురు పూజలు జరిపారు.ముఖ్యఅతిధులుగా పూర్ణానంద ముద్ర బోయిన వెంకటేశ్వరరావు గురువు, నిర్మలానంద ప్రసాద వితరణ జరిగింది.కార్యక్రమంలో స్థానిక సగర ప్రముఖులు పందేటి సాంబశివరావు, జూట్రు ఏడుకొండలు,నంగళం ప్రసాద్,ముద్ర బోయిన సుబ్బారావు,రెడ్డి సుబ్బారావు,దుంపల నరసింహారావు,తాడిశెట్టి వెంకయ్య,భక్త బృందం ప్రతినిధులు పంచల శివన్నారాయణ,పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన

తాడేపల్లి,నవంబర్ 15,ప్రభాతవార్త : 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు తాడేపల్లి శాఖ గ్రంధాలయంలో ముందుగా పుస్తకప్రదర్శన జరిగింది.జూనియర్ విభాగంలో చిత్రలేఖనపోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ టీచర్స్ అయిన కె.వైష్ణవి,సీత నా ్యయనిర్ణేతలుగా వ్యవహరించారని గ్రంధాలయాధికారి షేక్ నాగూర్ భాష తెలిపారు.



## మిషన్ లెర్నింగ్ ఆపరేషన్స్ పై అవగాహన సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త : వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సెమినార్ హాల్లో మిషన్



లెర్నింగ్ ఆపరేషన్ అనే అంశంపై ఏపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనుబంధంగా పనిచేస్తున్న పీపుల్ టెక్ కంపెనీ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో ప్రభుత్వ ప్రతినిధిగా పాల్గొన్న కొడాలి భవాని శంకర్,ఆర్.హేమంత్‌లు విద్యారు ్థలను ఉద్దేశించి మాట్లాడారు.వర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.ఆ కేంద్రంలో జరిగే కార్యక్రమలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు.తద్వారా ఉద్యోగాలు అందిపుచ్చుకునే విధంగా ఎదగాలని కోరారు.మానవ వనరుల అభివృద్ధి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు ఐటి ఉద్యోగాలు విద్యార్థులు అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. మిషన్ లెర్నింగ్ ద్వారా రానున్న కాలంలో అనేక ఉపాధి అవకాశాలు ఉంటాయని సూచించారు. విద్యార్థులు కోర్సుకు తగినట్లుగా నైపుణ్యాలను మెరుగుపరచుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రతినిధులను ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు,రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల సిద్దయ్య,అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ గోపికృష్ణ, చంద్రమౌళి,కామర్స్ విభాగాధిపతి ఆచార్య శివరామ్‌ప్రసాద్‌లు అభినందించారు.ఈ సదస్సులో కంప్యూటర్ సైన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలాజీ, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆఫీసర్ డాక్టర్ ఎండి తౌసిఫ్ అహ్మద్,ఏపి ఎస్ఎస్‌డి సి సిబ్బంది,ఎండి రఫీ,కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు యువత కృషి చేయాలి

**పెదకూరపాడు, నవంబర్ 15 ప్రభాతవార్త :** డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు యువత కృషి చేయాలని పెదకూరపాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉద్దిబోయిన శ్రీనివాసులు అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూ యువ కేంద్ర గుంటూరు సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడులోని శ్రీకాకతీయ డిగ్రీ కళాశాలలో డ్రగ్ ప్రివెన్షన్ పై కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. యువత దైనందిన జీవితంలో మంచి అలవాట్లు పాటించి డ్రగ్స్ లాంటి మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**గుంటూరు విద్య,నవంబర్ 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ పెన్షన్‌దారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.కేశవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చ కమ్యూటేషన్ కాలపరిమితిని తిరిగి చెల్లించే పరిధిని తగ్గించాలని పంజాబ్ రాష్ట్రంలో 15నుంచి 10సంవత్సరాలు తగ్గించారని,హార్యానాలో 12సంవత్సరాలు తగ్గించారని,గుజరాత్‌లో 13సంవత్సరాల కాలపరిధిని తగ్గించడం జరిగిందని గుర్తు చేశారు.ఏపి ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ దారులకు కూడా కమ్యూటేషన్ కాలపరిధిని 15నుంచి 10సంవత్సరాలకు తగ్గించాలని జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశ్రాంత ఉద్యోగుల పట్ల తక్షణమే స్పందించి విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన మెడికల్ రియింబర్స్‌మెంట్ బిల్లులు,గ్రాట్యూటీ బిల్స్ వెంటనే చెల్లించాలని,పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు కూడా చెల్లించే విధంగా కృషిచేయాలని కోరారు

## రేపు బ్రాహ్మణ పరిషత్ కార్తీక వనసమారాధన

**తెనాలి, నవంబరు 15 (ప్రభాతవార్త) :** 17వ తేది ఆదివారం సంఘీయుల కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పరిషత్ అధ్యక్షులు కోట పార్ధసారధి పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పార్ధసారధి మాట్లాడుతూ సంఘీయ కుటుంబాలతో, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల మేళవింపుగా వనసమారాధన కార్యక్రమాన్ని నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంస్థ ప్రధాన కార్యదర్శి చింతపల్లి సాయికిరణ్ మాట్లాడుతూ సంఘీయ వనసమారాధనలో, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయనున్నట్లు తెలిపారు. సంఘీయులందరూ సకాలంలో హాజరై ఆధ్యాత్మిక సేవలో, సామాజిక సేవలో పాల్గొనాలని కోరారు. మీడియా సమావేశంలో పరిషత్ కోశాధికారి రామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు కాజా శ్రీనివాస్, పులిపాక లక్ష్మణకుమార్, సహాయ కార్యదర్శి మన్నవ మురళీమోహన్, జూపూడి ప్రవీణ్, సిహెచ్ మౌనిక, సరళ, మాచిరాజు, రామకృష్ణమూర్తి, జొన్నలగడ్డ సూర్య భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి జీవితానికి వారే దర్శకులు హీరోలు : తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ

**తెనాలి, నవంబరు 15 (ప్రభాతవార్త) :** జీవితాన్ని తీర్చిదిద్దుకునే క్రమంలో ఎవరి జీవితానికి వారే దర్శకులు హీరోలని చిన్నారులు ఎదిగే క్రమంలో క్రమశిక్షణ సమయ పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ విద్యార్థినీ, విద్యార్థుల నుద్దేశించి అన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ వివేకానంద సెంట్రల్ స్కూల్ నందు నిర్వహిస్తున్న వివేక కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా వెలగా వెంకటప్పయ్య స్మారక గ్రంధాలయ వారోత్సవాలని పురస్కరించుకుని శుక్రవారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం జరిగిన కల్చరల్ ఫెస్ట్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా తహశీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ జీవితాన్ని తీర్చిదిద్దుకునే సినిమాలో ఎవరికి వారే హీరోలు, దర్శకులని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎదిగే కొద్దీ ఒదిగే లక్షణాన్ని అలవర్చుకుంటూ జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు పుస్తక పఠనం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చున్నారు. కొల్లిపర ఏ.ఆర్.ఆర్.జె.కళాశాల కోశాధికారి, శ్రీ కళానిలయం, సెక్రటరీ బొమ్మరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవ వేడుకలను వివేక విద్యా సంస్థలు ఎంతో ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించేందుకు విద్యార్థులు ఏకాగ్రతను పెంచుకోవాలన్నారు. వివేక విద్యా సంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణరావు కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో వివేక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాధాకృష్ణమాచార్యులు, షహనాజ్ బేగం, ప్రేమకుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రామరాజు, పలువురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అర్బన్ బ్యాంక్ ఛైర్మన్‌గా మంగమూరి హరిప్రసాద్ ప్రమాణస్వీకారం

**తెనాలి, నవంబరు 15 (ప్రభాతవార్త) :** శతాధిక వత్సరాలుగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి పథంలో కొనసాగుతున్న నెం.22 ది.తెనాలి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం స్థానిక కొత్తపేటలోని బ్యాంక్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ ఛైర్మన్‌గా మంగమూరి హరిప్రసాద్ డైరెక్టర్లు దొప్పలపూడి సాంమ్‌సోన్, కొణిదెన నాగేంద్రరావుల చేత, ఇప్పటి వరకు బ్యాంక్ ఇన్‌చార్జిగా వ్యవహరించిన కె.వి.రామారావు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం బ్యాంక్ నూతన ఛైర్మన్ మంగమూరి హరిప్రసాద్‌ను డైరెక్టర్లను పలువురు అభినందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు ఛైర్మన్ మంగమూరి హరిప్రసాద్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన అర్బన్ బ్యాంకు అభివృద్ధికి మరింతగా కృషి చేసి మంచిపేరు తీసుకువస్తారన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందిస్తుందని పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తెనాలి డివిజనల్ సహకార అధికారి డిప్యూటీ రిజిస్టర్ కె.వి.రామారావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా బ్యాంకుకి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న తాను బ్యాంక్ అభివృద్ధికి తన వంతు తోడ్పడడం జరిగిందని అన్నారు. నూతన పాలకవర్గం మరిన్ని నూతన ఆలోచనలతో బ్యాంకు అభ్యర్ధికి, మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఇన్‌చార్జి సెక్రటరీ కె.వి.వి.అమర్నాధ్, నాయకులు రంగం భాగ్యరాజ్, పెండ్యాల వెంకటరావు, జొన్నాదుల మహేష్, చుక్కపల్లి పెద్దబాబు, హెచ్‌సివి అధినేత కరణం వెంకటేశ్వరరావు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, షేక్ జిలాని ఖాన్, షేక్ ఫజల్ ఖాన్, సుంకర హరికృష్ణ, పాలడుగు సురేంద్ర, కౌన్సిలర్ దేసు యుగంధర్, పలువురు టిడిపి, జనసేన నాయకులు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఎమ్ఎస్ఎమ్ఇ సభ్యత్వం వ్యాపారులకు అనివార్యం

### -పరిశ్రమల శాఖ అడిషనల్ డైరెక్టర్ సుదర్శన్

**తెనాలి, నవంబరు 15 (ప్రభాతవార్త) :** ఎంఎస్ఎమ్ఇల భాగస్వామ్యంతోనే భారతదేశ జిడిపి వృద్ధిరేటు పెరుగుతుందని, వ్యాపారులు చిన్న పెద్ద అనే వ్యత్యాసం లేకుండా ప్రతి వ్యాపారి ఎంఎస్ఎంఇలో సభ్యులు కావడం ద్వారా వారి సమస్యలను అధిగమించే కార్యాచరణకు ప్రభుత్వ పరంగా అవకాశం మెరుగుపడుతుందని జిల్లా పరిశ్రమల శాఖ అడిషనల్ డైరెక్టర్ సుదర్శన్ పేర్కొన్నారు. స్థానిక షరాజ్ బజారులోని రిటైల్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాల్లో శుక్రవారం ఎమ్మెస్ ఏమ్ఇలో సభ్యులు కావడం ద్వారా వ్యాపారులకు వనగూరే ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు తిరువీధుల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న, పరిశ్రమల శాఖ అడిషనల్ డైరెక్టర్ సుదర్శన్, జనరల్ మేనేజర్ విజయలక్ష్మీలు, ఎమ్ఎస్ఎమ్ఇ పూర్వపరాలు వివరించారు. మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియా ఎంటర్ప్రైజెస్, వెరసి ఎమ్ఎస్ఎమ్ఇ, అని ఇందులో సభ్యులుగా చేరడం ద్వారా వ్యాపార పరంగా సమస్యలకు ప్రభుత్వపరమైన పరిష్కారం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వ్యాపారుల సందేహాలను అధికారులు వివరణాత్మకంగా నివృత్తి చేశారు. ఏపిలో గుంటూరు ప్రధాన కేంద్రంగా మున్సిపల్ పరిధిలోని తెనాలి మండల పరిధిలో మేడికొండూరును ఎంపిక చేశామన్నారు. ఈనెల 23నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎ అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి కోట మాలకొండలరావ్, మడుపల్లి శ్రీనివాసరావు, ఎక్కడ రవికృష్ణ, సహయ కార్యదర్శి కోట శివప్రసాద్, కె.సాంబశివరావు, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.




## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన టెన్నిజట్టు సెలక్షన్స్

**నరసరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో జెఎన్‌టియు కె యూనివర్శిటీ జట్టు ఎంపిక పోటీలను (మెన్ అండ్ ఉమెన్) శుక్రవారం నిర్వహించారు. యూనివర్శిటీ పరిశీలకులు డాక్టర్ జి.పి.రాజు, కళాశాల సెక్రటరీ షేక్.కరీమ్, డైరెక్టర్ షరీఫ్ పోటీలను పర్యవేక్షించారు. యూనివర్శిటీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 22వతేదీ నుండి 26వతేదీ వరకు యూనివర్శిటీ ఆఫ్ కేరళలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. అదే విధంగా ఈశ్వర్ కళాశాల టెన్నీస్ పోటీలకు అవసరమైన చక్కని మైదానాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



16-11pg10exHMNWJQE.qxd:16-11pg10exHMNWJQE.qxd 01/01/01 7:33 AM Page 1



# షెడ్యూల్ లేకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ!

## ఐసిసి టోర్నీల చరిత్రలో ఇదే తొలిసారి

## 16 నుండి ట్రోఫీ పర్యటన

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) కీలక ప్రకటన చేసింది. ఎలాంటి అధికారిక టోర్నమెంట్ షెడ్యూల్ లేకుండానే పాక్ ట్రోఫీ టూర్ ప్రారంభం కానుంది. ఐసిసి టోర్నీల చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎటువంటి షెడ్యూల్ లేకుండా ట్రోఫీ పర్యటన ఈ నెల 16 నుండి 24 వరకూ కొనసాగుతుందని పిసిబి ప్రకటించింది. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీని పాక్‌లో నిర్వహించాల్సి ఉంది.

కానీ ఇంత వరకూ దీని షెడ్యూల్ వెల్లడించక పోవడంతో అంతా అయోమంలో పడింది. ట్రోఫీ షెడ్యూల్‌ను ఈ నెల 11న లాహోర్‌లో ప్రకటించాలని ముందుగా పిసిబి నిర్ణయించుకుంది. ఇక్కడే భారత్ అన్ని మ్యాచ్‌లు జరుగుతాయి. అయితే పాక్‌లో ఆడేందుకు టీమిండియా నిరాకరించడంతో ఆలస్యమైంది. ఐసిసి షెడ్యూల్‌ను ఖరారు చేసినా ప్రకటించ లేకపోయింది. సాధా రణంగా టోర్నమెంట్ షెడ్యూల్ కనీసం 100 రోజుల ముందుగానే ప్రకటించనుంది. దీని తర్వాత మాత్రమే ట్రోఫీ పర్యటన ప్రారంభమవుతుంది. కానీ ఈ సారి అందుకు భిన్నంగా కన్పిస్తోంది.



ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు 19 ఫిబ్రవరి నుండి 9 మార్చి వరకూ జరగనున్నాయి. అయితే పాకిస్థాన్ వెళ్లేందుకు టీమిండియా నిరాకరించడం, హైబ్రిడ్ మోడల్‌కు పాక్ సిద్ధపడకపోవడంతో ట్రోఫీ నిర్వహణ గందరగోళంగా తయరైంది. ఈ పరిస్థితుల్లో పిసిబి అందరినీ ఆశ్చర్యపరుస్తూ అధికారిక షెడ్యూల్ లేకుండానే ట్రోఫీ టూర్‌ను ప్రారంభిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ట్రోఫీని దుబాయ్ నుండి ఇస్లామాబాద్‌కు పంపింది. ఇప్పుడు ఈ ట్రోఫీ పర్యటన ఈ నెల 16న ఇస్లామాబాద్‌లో ప్రారంభమై స్కర్డు, మూరి, హుంజా, ముజఫరాబాద్ వంటి ప్రదేశాలు మీదుగా సాగనుంది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ముసాయిదా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 19న ప్రారంభమై, చివరి మ్యాచ్ మార్చి 9న లాహోర్‌లో జరగనుంది.

ఈ షెడ్యూల్‌లో తాము ఆడే మ్యాచ్‌లన్నింటినీ లాహోర్‌లో ఉంచడంతో టీమిండియా అందుకు ఇష్టపడలేదు?దీంతో ఇప్పుడు ఎటువంటి అధికారిక షెడ్యూల్ లేకుండా ట్రోఫీ పర్యటనకు పాక్ సిద్ధం కావడం టోర్నీ నిర్వహణ విజయవంతం కావడంపై అనుమానాలు చోటుచేసుకుంటున్నాయి.



# టి20 సిరీస్ ఇంగ్లండ్ సొంతం

## 3-0 తేడాతో వెస్టిండీస్‌కు ఘోర పరాభవం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ చేతిలో వెస్టిండీస్‌కు ఘోర పరాభవం ఎదురైంది. సెయింట్ లూసియా వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టి20లో 3 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-0 తేడాతో ఇంగ్లండ్ సొంతం చేసుకుంది. 2019 తర్వాత కరేబియన్ గడ్డపై టి20 సిరీస్‌ను ఇంగ్లండ్ సొంతం చేసుకోవడం ఇదే తొలిసారి. ఇక వర్షం కారణంగా 50 నిముషాల ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తొలుత విండీస్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించాడు. ఈ క్రమంలో మొదట బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. విండీస్ బ్యాటర్లలో కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 54 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, షెఫర్డ్ 30 పరుగులతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో సాకిబ్ మహమూద్ 3 వికెట్లు, జెమ్మీ ఓవర్టన్ 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 146 పరుగుల లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయ చేధించింది. ఇంగ్లండ్ ఆల్ రౌండర్ సామ్ కుర్రాన్ 26 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సరుతో 41 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. లివింగ్ స్టోన్ 39 పరుగులు, విల్ జాక్స్ 32 పరుగులతో సత్తా చాటారు. విండీస్ స్పిన్నర్ 4 వికెట్లతో చెలరేగిఏనప్పటికీ తన జట్టుకు విజయాన్ని మాత్రం అందించలేకపోయాడు. ఇక నామమాత్రపు నాలుగో టీ20 ఇరు జట్ల మధ్య ఈ నెల 16వ తేదీన సెయింట్ లూసియా వేదికగా జరగనుంది.

# ఒకరి చేతిలోనే ఐదు సార్లు ఓడిన సింధు



**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ షట్లర్ పివి సింధుకు వివిధ సందర్భాల్లో జరిగిన టోర్నమెంట్లలో ఒకే వ్యక్తి చేతిలో ఐదు సార్లు పరాభవం జరిగింది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత పాల్గొన్న మూడో టోర్నమెంట్‌లోనూ భారత్ స్టార్ షట్లర్ సింధుకు నిరాశే ఎదురైంది. జపాన్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింట్ టోర్నీలో ప్రపంచ 20వ ర్యాంకర్ సింధు ప్రిక్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. ప్రపంచ 23వ ర్యాంకర్, చైనా సంతతికి చెందిన కెనడా ప్లేయర్ మిచెల్లి లీతో జరిగిన మహిళల సింగిల్స్ ప్రికార్వర్టర్ ఫైనల్లో సింధు 21-17, 16-21, 17-21తో పోరాడి పోటమి పాలైంది. అయితే మిచెల్లి లీ చేతిలో సింధుకిది ఐదో పరాజయం కావడం గమనార్హం. 75 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నా, ఆ తర్వాతి రెండు గేముల్లో కీలక దశలో తడబడి మూల్యం చెల్లించుకుంది. 2014 గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో మిక్స్‌డ్ టీమ్ మ్యాచ్, సింగిల్స్ సెమీ ఫైనల్స్‌లో రెండు సార్లు సింధును ఓడించిన మిచెల్లి ఆ తర్వాత 2023లో థాయ్‌లాండ్ ఓపెన్‌లో మూడోసారి సింధుపై నెగ్గింది. ఈ ఏడాది ఆర్కిటిక్ ఓపెన్‌లో నాలుగోసారి సింధును ఓడించిన మిచెల్లి నెల తిరిగే లోపు జపాన్ ఓపెన్‌లో మారోసారి గెలుపు రుచి చూడటంతో సింధు ఓటమి చెందింది.

## ఆసియా కప్ అండర్-19

# షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ:** ఇప్పటికే బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ షెడ్యూల్ ఖరారుకాగా, అదే సమయంలో ఆసియా కప్ అండర్-19 టోర్నమెంట్ కూడా జరగనుంది.. ఇది వరకే మహిళల టోర్నీ తేదీలను వెల్లడించిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ శుక్రవారం పురుషుల అండర్-19 ఆసియా కప్ షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఈ నెల 29 నుండి అండర్-19 ఆసియా కప్ టోర్నమెంట్ మొదలవ్వనుందని ఆసియా క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. డిసెంబరు 8వ తేదీన దుబాయ్ లోని షార్జా మైదానంలో ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఈ సారి ఆసియా దేశాలకు చెందిన 8 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. ఇందులో పోటీ పడుతున్న జట్లను ఒక్కోదాంట్లో 4 చొప్పున 2 గ్రూపులుగా విభజించారు.. రౌండ్ రాబిన్ పద్దతిలో లీగ్ దశ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ప్రతీ గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. రెండు సెమీ ఫైనల్స్‌లో గెలిచిన జట్లు డిసెంబరు 8న జరిగే టైటిల్ పోరులో తలపడనున్నాయి. గ్రూప్ ఏలో ఆతిధ్య అరబ్ ఎమిరేట్స్‌తో పాటు, భారత్, పాకిస్థాన్, జపాన్ జట్లు ఉన్నాయి. గ్రూప్ బీలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్, నేపాల్ జట్లు టైటిల్ వేటకు సిద్దమవుతున్నాయి. తొలి మ్యాచ్ శ్రీలంక-నేపాల్‌మధ్యజరుగనుంది. 30న భారత్, పాక్‌లమధ్య హైఓల్టేజీ మ్యాచ్ జరగనుంది.

# సెమీస్‌లో భారత్ మహిళా హాకీ జట్టు



**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ మహిళల హాకీ టీమ్ సెమీ ఫైనల్స్‌కు చేరింది. ఆద్యాంతం ఆధిపత్యం చలాయిస్తూ భారత్ హాకీ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా మూడో విజయం నమోదు చేసింది. థాయ్‌లాండ్ జట్టుతో జరిగిన మూడో రౌండ్ లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 13-0 గోల్స్ తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. భారత్ తరపున దీపిక అత్యధికంగా 3వ, 19వ, 43వ, 45వ, 46వ నిముషంలో 5 గోల్స్ చేయగా, ప్రీతి దూబే 9వ, 40వ నిముషంలోను, లాల్‌రెమ్‌సియామి 12వ, 56వ నిముషంలోను, మనీషా చౌహాన్ 55వ, 58వ నిముషంలో రెండు గోల్స్ చొప్పున సాధించారు. బ్యూటీ డుంగ్‌డుంగ్ 30వ నిముషంలో, నవ్‌నీత్ 53వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. ఈ గెలుపుతో భారత్ జట్టు అధికారికంగా సెమీ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఆరు జట్ల మధ్య లీగ్ కమ్ నాకౌట్ పద్దతిలో ఈ టోర్నీ జరుగుతోంది. ఆరు జట్లు మూడేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నాయి. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో నెగ్గిన పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత చైనా, భారత్ 9 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాయి. అయితే గోల్స్ అంతరం కారణంగా చైనా చేసిన గోల్స్ 22, ఇచ్చిన గోల్స్ 1తో టాప్ ర్యాంక్‌లో, భారత్ చేసిన గోల్స్ 20, ఇచ్చిన గోల్స్ 2తో రెండో ర్యాంక్‌లో ఉన్నాయి. 3 పాయింట్లతో మలేసియా మూడో స్థానంలో, 2 పాయింట్లతో జపాన్ నాలుగో స్థానంలో, ఒక పాయింట్‌తో కొరియా ఐదవ స్థానంలో, ఒక పాయింట్‌తో థాయ్‌లాండ్ ఆరో స్థానంలో ఉన్నాయి. నిర్ణీత ఐదు మ్యాచ్‌లు పూర్తయ్యాక టాప్-4లో నిలిచిన జట్లు సెమీ ఫెనల్స్‌లోకి దూసుకెళ్తాయి. మిగలిన రెండు మ్యాచ్‌ల్లో ఎంటా ఫలితాలు వచ్చినా చైనా, భారత్‌జట్ల తొమ్మిది పాయింట్లను మిగిలిన జట్టు దాటే పరిస్థితి లేదు.

దాంతో ఈ రెండు జట్లకు సెమీస్ బెర్త్‌లు ఖరారయ్యాయి. కాగా గత పదేళ్లలో ఏడోసారి థాయ్‌లాండ్‌తో తలపడిన భారత్ జట్టుకు ఈ సారి ఎలాంటి పోటీ ఎదురు కాలేదు. గతంలో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో థాయ్‌లాండ్‌కు ఒక్క గోల్ మాత్రమే సమర్పించుకుని 39 గోల్స్ సాధించిన భారత్ జట్టు ఏడదోసారి అదే దూకుడును కొనసాగించింది. మూడో నిముషంలో దీపిక చేసిన గోల్‌తో భారత్ ఖాతా తెరిచింది. అటు నుండి టీమిండియా వెనుదిరిగి చూడ లేదు.

మ్యాచ్ మొత్తంలో భారత్ జట్టుకు 11 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. ఇందులో ఐదింటిని మాత్రమే భారత్ గోల్స్‌గా మలిచింది. లేదంటే మిజయాధిక్యం మరింతగా ఉండేది. ఇకశనివారం జరిగే నాలుగో రౌండ్ లీగ్ మ్యాచ్‌లో మలేషియాతో జపాన్, కొరియాతో థాయ్‌లాండ్, చైనాతో భారత్ తలపడనున్నాయి.

## వాణిజ్యం

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**ముంబై, నవంబరు 15:** దేశీయంగా గడచిన 5 రోజులుగా తగ్గుతున్న పసిడి ధరలు తిరిగి పెరగటం ప్రారంభించాయి. కార్తీక పౌర్ణమికి గోల్డ్ ధరలు పెరగటంతో వారాంతంలో షాపింగ్ చేయాలని భావిస్తున్న చాలా మంది భారతీయులు కొంత ఆందోళనకు గురవుతున్నారు. లేటు చేస్తే ధరలు పెరుగుతాయా లేక తగ్గుతాయా అనే అంశంపై క్లారిటీ లేకపోవటంతో చాలా మంది షాపింగ్ చేసేందుకు ఎగబడుతున్నారు. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.1000 పెరుగుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో పెరిగిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.6945, ముంబైలో రూ.6945, ఢిల్లీలో రూ.6960, కోల్‌కత్తాలో రూ.6945, బెంగళూరులో రూ.6945, కేరళలో రూ.6945, పుణెలో రూ.6945, వడోదరలో రూ.6950, అహ్మదాబాదులో రూ.6950, జైపూరులో రూ.6960, లక్నోలో రూ.6960, మధురైలో రూ.6945, సూరత్‌లో రూ.6950, మంగళూరులో రూ.6945, నాశిక్‌లో రూ.6948, మైసూరులో రూ.6945, అయోధ్యలో రూ.6960, బళ్లారిలో రూ.6945, గురుగావ్‌లో రూ.6960, నోయిడాలో రూ.6960 వద్ద విక్రయాలు కొనసాగాయి. ఇదే క్రమంలో 24క్యారెట్ల పసిడి ధర గురువారంతో పోల్చితే 100గ్రాములకు రూ.1100 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో పెరిగిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.7576, ముంబైలో రూ.7576, ఢిల్లీలో రూ.6960, కోల్‌కత్తాలోరూ.7576, బెంగళూరులో రూ.7576,కేరళలోరూ.7576, పూణేలో రూ.7576, వడోదరలో రూ.7581, మంగళూరులో రూ.7576, నాశిక్‌లో రూ.7579, మైసూరులో రూ.7576, అయోధ్యలో రూ.7591, బళ్లారిలో రూ.7576, గురుగావ్‌లో రూ.7591, నోయిడాలో రూ.7591గా కొనసాగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, అనంతపురం, విశాఖలో గ్రాము ధర రూ.6945గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7576 వద్ద ఉంది. ఇదే క్రమంలో హైదరాబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి ధర రూ.6945గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7576 వద్ద కొనసాగింది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే, ధర కేజీకి శుక్రవారం 99,000 రూపాయల వద్ద విక్రయాలు జరిగాయి.



# భారీ ప్రీమియంతో ఒనిక్స్ ఐపిఒ

**ముంబై, నవంబరు 15:** ఇన్వెస్టర్లు కొత్తగా స్టార్ట్ అయిన ఇష్యూలపై కూడా తమ ఫోకస్ కొనసాగిస్తున్నారు. దీంతో కొన్ని ఐపీవోలను కొనుగోలు చేసేందుకు భారీగా ఆకర్షితులవుతున్నారు. ఇప్పుడు ఒనిక్స్ బయోటెక్ కంపెనీ ఐపీవో ఇష్యూ ప్రారంభమైన గంటల్లోనే ఇన్వెస్టర్ల నుంచి వచ్చిన స్పందనతో పూర్తిగా సబ్ స్క్రైబ్ చేయబడింది. దేశంలోని ఐపీవో దరఖాస్తుదారులు బెట్టింగ్ వేసేందుకు



ఇది ప్రారంభమైంది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే కంపెనీ ఐపీవో 10రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. వాస్తవానికి ఎస్ఎమ్ఈ కేటగిరీలో మార్కెట్లో లిస్టింగ్ కోసం వస్తున్న కంపెనీ ఎన్ఎస్ఈలో జాబితా కానుంది. చిన్న కంపెనీ ఐపీవో అయినప్పటికీ పెట్టుబడి దారులు మాత్రం భారీగా బెట్టింగ్ వేయటంతో ఐపీవో సర్కిల్‌లో ఇది చాలా మంది దృష్టిని ఆకర్షిస్తోంది. గ్రేమార్కెట్లో ఒక్కో షేరుపై రూ.15 ప్రీమియం పలుకుతోంది. వాస్తవానికి కంపెనీ తన తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.34కోట్లను సమీకరించాలనే లక్ష్యంతో మార్కెట్లోకి వస్తోంది. ఈ క్రమంలో కంపెనీ పెట్టుబడిదారులకు పూర్తిగా 48.1లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయానికి అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో ఐపీవో తన ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.5861గా ఉంచింది. పెట్టుబడిదారుల కోసం లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా ప్రకటించటంతో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1.22 లక్షల కోట్లను పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.8.33 కోట్లను సమీకరించింది. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల కోసం 50 శాతం వాటాలకు లాక్ ఇన్ పిరియడ్ డిసెంబర్19, 2024 గా ఉంది. అలాగే 90 రోజుల లాక్ ఇన్ పిరియడ్ ఫిబ్రవరి 17న ముగియనుంది. కంపెనీ వ్యాపారం 2005లో స్థాపించబడిన కంపెనీ ఫార్మా రంగంలో వ్యాపారా న్ని కొనసాగిస్తోంది. ఇది దిగ్గజ ఫారమా కంపెనీలకు ఇంజెక్షన్ల కోసం స్టెరైల్ వాటర్ సరఫరా చేస్తోంది. భారత విదేశీ మార్కెట్‌ల కోసం డ్రై పౌడర్ ఇంజెక్షన్‌లు, డ్రై సిరప్‌ల సమగ్ర శ్రేణిని అందజేస్తూ కాంట్రాక్ట్ తయారీదారుగా పనిచేస్తుంది. హెటెరో హెల్త్‌కేర్ లిమిటెడ్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్, సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అరిస్టో ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మాక్లియోడ్స్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ సహా అనేక ఫార్మా కంపెనీలకు సేవలను అందిస్తోంది.

# రిటైలర్లకు క్విక్ కామర్స్ సవాళ్లు

**న్యూఢిల్లీ, నవంబరు 15:** క్విక్ కామర్స్ నమూనా స్థానిక రిటైలర్లకు సవాళ్లు విసురుతోందని, రాజకీయ అంశంగానూ మారొచ్చని వెటరన్ బ్యాంకర్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్ అభిప్రాయపడ్డారు. భారత్ ను ప్రపంచంలోనే వినూత్నమైన దేశంగా ఆదరించూ మరెక్కడ క్విక్ కామర్స్ నమూనా అంత సత్ఫలితాలు సాధించ లేదని, ఇక్కడ మాత్రం విజయవంతంగా కొనసాగుతున్నట్లు చెప్పారు. "ఇది సానుకూల సంకేతమే. క్షేత్రస్థాయిలో ఆవిష్కరణలకు ఫలితాలు కనిపిస్తున్నాయి" అని ఉదయ్ కోటక్ తెలియ జేసారు. అదే సమయంలో ఆపిల్, మెటా, యూనిలీవర్ వంటి బ్రాండ్లను భారత్ సృష్టించాల్సి ఉంది. అభివృద్ధి చెందిన ఏ దేశాన్ని పరిశీలించినా ఈ విధమైన ఆవిష్కరణల బలం కనిపిస్తుందంటూ భారత వ్యాపార సంస్థలు ఉత్పాదకత, సృజనాత్మకతపై దృష్టి సారించాలని సూచించింది. దేశీయ సంస్థలకు, దేశీయ మార్కెట్ నుంచే రక్షణ కల్పించడం అన్నది దీర్ఘకాల పోటీతత్వం కోణంలో ప్రమాద కరమన్నారు. దేశీయ వ్యాపారాలను కాపాడుకోవడం కంటే అవి స్వేచ్ఛగా పోటీపడేలా చూడాలన్నారు. విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారత మార్కెట్లలో 900 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారని, ట్రంప్ పాలనలో వచ్చే మార్పులతో లేదా ఏదైనా అంతర్జాతీయ పరిణామంతో ఇందులో 510శాతం మేర వెనక్కి మళ్లినా సన్నద్ధమై ఉండాలని సూచించారు.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps